Pubilshed from Ananthapuramu
PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 03 Vol.No : 03 | సంచిక : 154 Issue No :154 | మంగళవారం Tuesday | ఫిబ్రవరి 3, 2026 3 FEBRUARY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## ఎంజిఎన్ఆర్ఇజిఎ పరివర్తనాత్మక చట్టం

జైరాం రమేష్



న్యూఢిల్లీ : మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం విబిజి రామ్ జి చట్టం తీసుకురావడంపై కాంగ్రెస్ సోమవారం మరోసారి మండిపడింది. తాము తీసుకొచ్చిన గ్రామీణ ఉపాధి హామీ పథకం ఒక పరివర్తనాత్మక చట్టమని, కేంద్ర తీసుకొచ్చిన కొత్త పథకం ఒక లోపమని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ అన్నారు. పాత పథకాన్ని కొత్త పథకం బుల్డోజ్ చేసిందని ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టులో ఆరోపించారు.

2 లో..





## ప్రజాస్వామ్యమా నీ అడ్రస్ ఎక్కడే..?

- పాడు కూతలు కూసే వాడు ప్రజాప్రతినిధులేనా..
- పార్టీ ఏదయినా ఆ పోరంబోకు కూతలేమిటి..
- ఇదేనా వీరి ప్రజానీతి..
- శాసనసభ లోనూ సిగ్గుమాలిన కూతలు కూసే..
- ప్రజాక్షేత్రంలో పనికిమాలిన ధర్మానికి పాల్పడే..
- ప్రజాప్రతినిధులు అంటే అర్థం పరమార్థం తెలుసునా..
- పరువు తక్కువ కూతలు కూయడం ప్రజాస్వామ్య విఘాతం కాదా..
- ప్రజాస్వామ్య విఘాతకులకు పెద్ద పెద్ద పదవులెందుకు..
- ప్రజా కాంక్ష లేని వాడు రాజకీయ నాయకుడిగా అర్హుడా..
- సంస్కారం తెలియని కుసంస్కారాకి కుర్చీలెందుకు..
- ప్రజలకు కుచ్చు టోపి పెట్టడానిక..
- ఇదేనా మన స్వతంత్ర భారతం..
- దేనికోసం ఇంత రాద్ధాంతం..
- రాజకీయ మనుగడ కోసం దిగజారి పోవాల..
- దేనిని ఉద్ధరించడానికి ఇంత దిగజారిన రాజకీయాలు..
- ప్రజలకు ఉపయోగపడని పనికిమాలిన ధర్మమెందుకు...
- ఇలాంటి నాయకులు ఉండిన నేమి మండిన నేమి..
- ప్రజల మమకారం కోసం అహంకారపు పనులు చేయాలా..
- ఎవడు నేర్పాడు రా అయ్యా ఈ పనికిరాని రాజనీతి..
- ఇదేమి బ్రతుకులు రా అయ్యా..
- చీ..చీ..ఇంత సిగ్గుమాలిన రాజకీయాలు కావాలా ప్రజలకు...
- ఈ రాష్ట్రాన్ని రావణ కష్టం చేస్తున్నారా..
- మీ రాక్షసతత్వంతో రగిలిపోతుందిగా ఈ రాజ్యం..
- ఓ నేతల్లారా మీ నీతిమాలిన పనులు మానరా..
- మానవ సమాజాన్ని మని చేయకండి..
- ఓ ప్రజా స్వామ్యమా ఏమిటీ ఈ మనుషుల తీరు..

2 - మిగతా..



(రామమోహన్ రెడ్డి)

"అర్ధ శతాబ్దపు అజ్ఞానాన్ని స్వతంత్రమందామ స్వర్ణోత్సవాలు చేద్దామా ఆత్మ వినాశపు అరాచకాన్ని స్వరాజ్యమందామ దానికి సలాము చేద్దామా శాంతికపోతపు కొత్తుక తెంచి తెచ్చిన బహుమానం ఈ రక్తపు సింధూరం నీ పాపిటలో భక్తిగ దిద్దిన ప్రజలను చూడమ్మ ఓ పవిత్ర భారతమా కులాల కోసం గుంపులు కడుతూ మతాల కోసం మంటలు పెడుతూ ఎక్కడ లేని తెగువను చూపి తగువుకి లేస్తారె జనాలు తలలర్పిస్తారె సమూహ క్షేమం పట్టని స్వార్థపు ఇరుకు తనం లో ముడుచుకు పోతూ మొత్తం దేశం తగలడుతోందని నిజం తెలుసుకోరె తెలిసి భుజం కలిపి రారె అలాంటి జనాల తరఫున ఎవరో ఎందుకు పోరాడాలి.

## రాష్ట్రంలో హింసను ప్రేరేపించాలని చూస్తోంది..

### వైసీపీపై చంద్రబాబు ఫైర్

- అధికారం కోల్పోయామనే అసహనంతో రెచ్చగొట్టేందుకు యత్నం
- ఆ పార్టీ ట్రాప్ లో పడొద్దంటూ పార్టీ నేతలకు సూచన
- మంత్రులు, టీడీపీ సీనియర్ నేతలతో సీఎం టెలీకాన్ఫరెన్స్

ప్రజాభూమి ప్రతినిధి, మరావతి : ఆంధ్రప్రదేశ్ లో అలజడి సృష్టించాలని, హింసను ప్రేరేపించాలని వైసీపీ ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపించారు. ఇందులో భాగంగానే రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తోందని... ఆ ట్రాప్ లో పడొద్దని టీడీపీ నేతలకు ఆయన సూచించారు. ఈ మేరకు మంత్రులు, పార్టీ సీనియర్ నేతలతో ఆయన ఈ రోజు ఉదయం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అధికారం కోల్పోయామనే అసహనంతోనే వైసీపీ రెచ్చగొట్టాలని చూస్తోందని చంద్రబాబు చెప్పారు.

వివరాలు 2లో..



## నాకు ఏదైనా జరిగితే లోకేశ్ దే బాధ్యత



- జోగి రమేశ్
- నారా లోకేశ్ ఆదేశాలతోనే తన ఇంటిపై దాడి జరిగిందన్న జోగి రమేశ్
- తనను, తన తమ్ముడిని అక్రమంగా 83 రోజులు జైల్లో పెట్టారని మండిపాటు
- తనకు అండగా జగనన్న, వైసీపీ సైన్యం ఉందని వ్యాఖ్య

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ లపై మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తనను 83 రోజులు జైల్లో పెట్టినా మీ కడుపు మంట చల్లారలేదా చంద్రబాబూ? అని ఆయన ప్రశ్నించారు. నారా లోకేశ్ ఆదేశాలతోనే తన ఇంటిపై దాడి జరిగిందని అన్నారు. తనను అంతం చేయాలనే ఆలోచన లేకపోతే దాడి ఎందుకు చేస్తారని ప్రశ్నించారు. తనకు ఏమైనా జరిగితే లోకేశ్ దే బాధ్యత అని అన్నారు.

2 లో

## వికసిత భారత్ లక్ష్యానికి అనగుణంగా బ్జడెట్

- పోలవరం ప్రాజెక్టుకు రూ.3 వేల కోట్లకు పైగా నిధులు
- గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల కోసం రూ.500 కోట్లు
- బడ్జెట్‌పై ఎంపి పురందేశ్వరి వ్యాఖ్య



న్యూఢిల్లీ : వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకునేలా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బ్జడెట్ ఉందని బిజెపి ఎంపి పురందేశ్వరి అన్నారు. కర్తవ్య స్ఫూర్తిని కొనసాగించేలా బడ్జెట్ ఉందని పేర్కొన్నారు. సోమవారం ఢిల్లీ వేదికగా మీడియాతో పురందేశ్వరి మాట్లాడారు. వరుసగా తొమ్మిది సార్లు బ్జడెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. దేశ ఆర్థికాభివృద్ధి కోసం 350 సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. దేశాన్ని నాల్గో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దక్కుతుందని ఉద్ఘాటించారు.

- మిగతా 2లో..

## ఢిల్లీలో ఇప్పటికీ భూస్వామ్య వ్యవస్థ అమలులో ఉంది



- మమతా బెనర్జీ

న్యూఢిల్లీ : బెంగాల్‌లో ఓటర్లను తగ్గించేందుకు రాజకీయంగా ప్రేరేపించిన ప్రయత్నమే ఎస్ఐఆర్ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతాబెనర్జీ తీవ్రంగా ఆరోపించారు. ఎస్ఐఆర్‌లో మృతి చెందినట్లు చూపించి ఓటర్ల జాబితాలో పేర్లను తొలగించిన ఓటర్లు ఢిల్లీలో హేలి రోడ్, బాణక్యపురిలోని

- మిగతా 2లో..



## ప్రజాగ్రహంతోనే అంబటి రాంబాబుపై దాడి

- వంగవీటి రంగాతో అంబటికి పోలికా
- మంత్రి కొల్లు రవీంద్ర విమర్శలు

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ : ప్రజాగ్రహంతోనే వైసీపీ నేత అంబటి రాంబాబుపై దాడి జరిగిందని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. భ్రష్టుపట్టిన వైసీపీపై రోజు రోజుకూ ప్రజల్లో వ్యతిరేక పెరుగుతోందన్నారు. ప్రజాగ్రహాన్ని తట్టుకోలేక కుల, మతాలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. వంగవీటి మోహన రంగాతో అంబటి రాంబాబును పోల్చడం సిగ్గుచేటని మండిపడ్డారు.

2 లో

## సంపాదకీయం

# మసిపూసి మారేడుకాయ !

మసిపూసి మారేడుకాయ చేయడమంటే ఇదే. దేశంలో ప్రజల ఆకలిబాధలను, పరిస్థితులను,రోదనలను పట్టించుకోకుండా బడ్జెట్ యధావిధిగా ప్రవేశ పెట్టారు. గత 9 ఏళ్లుగా నిర్మలా సీతారామన్ బడ్జెట్ వల్ల దేశంలో మార్పులు ఏమైనా వచ్చాయా అని చర్చిస్తే..వచ్చాయనే చెప్పాలి. దేశంలో ఆర్థిక మందగమనం సాగుతోంది. ప్రజల కొనుగోలు శక్తి తగ్గింధి. నిత్యాసవర వస్తువులతో పాటు అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగాయి. ముఖ్యంగా ఔషధాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కోవిడ్ తరవాత ధరలను పరిశీలిస్తే 200 నుంచి 500 శాతం వరకు ఔషధాల ధరలు పెరిగాయి. సామాన్యునులు వైద్యం చేయించుకునే మాటెలా ఉన్నా..మందులు కొనుక్కుని వేసుకునే దిక్కులేకుండా పోయింది. మరి బడ్జెట్ ప్రగతిశీలమైతే ఇవన్నీ ప్రభావం చూపాలి. చూపడం లేదంటే బడ్జెట్‌తో ప్రజలకు ఒరిగిందేమీ లేదని గుర్తించాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మార్పురావడం లేదు. ప్రజల చేతుల్లో డబ్బులు ఆడడం లేదు. సంపాదించింది తిండికి కూడా సరిపోవడం లేదు. ఇలా నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరోసారి సామాన్యులను నిజంగానే వంచించింది. ఒకదాని తరువాత ఒకటిగా చోటుచేసుకుంటున్న అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ ఆర్థిక సర్వే చేసిన హెచ్చరికలను సైతం బేఖాతరు చేసింది. కొద్దిమంది కోటీశ్వరుల ప్రయోజనాలను రక్షించేదిగా మాత్రమే బడ్జెట్ ఉంది. వరుసగా తొమ్మిదవసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలోఘనంగా చెప్పిన 'సంస్కరణల ఎక్స్‌ప్రెస్' నిర్దాక్షిణ్యంగా సగటుజీవి పైనుండి దూసుకెళ్ళింది. ఫలితం 53,47,315 కోట్ల రూపాయల బడ్జెట్ సామాన్యులను ప్రమాదంలోకి నెట్టింది. కార్పొరేట్లకు, కోటీశ్వరులకు రాయితీలు, వరాల వర్షం కురిపించి నప్పుడు గుర్తుకురాని ఆర్థిక క్రమశిక్షణ కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కూలీలకు, మధ్య తరగతి ప్రజానీకానికి మాత్రం గుర్తు చేశారు. దేశంలోని కోటానుకోట్ల జనానికి మేలు చేసేదిలా బడ్జెట్ లేదన్నది ముమ్మాటికీ నిజం. ప్రతిపక్ష సభ్యులు మొదలు, ఆర్థిక సంస్కరణ అభిలాషులు సైతం దీనిని అంగీకరిం చారు. ఫలితంగా వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, ఆరోగ్యం, సామాజిక సంక్షేమం ఇలా ఒకటేమిటి?అన్ని రంగాల సాధారణ ప్రజానీకానికి సంబంధించిన పథకాల కేటాయింపుల్లో కోతలు పడ్డాయి. చివరికి, మహిళా సంక్షేమం, అభివృద్ధి కోసం కేటాయించే 'జెండర్ బ్జడెట్'కూ నిధులలోనూ కోత పెట్టడం మోడీ సర్కారు తీరుకు నిదర్శనం. దీంతో రానున్న రోజుల్లోనూ నిరుద్యోగం, అధికధరలు, జీవన వ్యయాలు పెరగడం, ఉపాధి కోత వంటి కష్టాలు తప్పవన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. కేంద్రబడ్జెట్‌లో సామాన్యులకు నేరుగా ప్రయోజనం కల్పించే చర్యలు పెద్దగా లేవు. గత ఏడాదిలో ఆదాయ పన్ను, జీఎస్టీల్లో భారీ కోతలతో ఉపశమనం కల్పించిన ప్రభుత్వం ఈసారి వాటి జోలికి వెళ్లలేదు. అయితే పలు విభాగాల్లో మినహాయింపు లను ఇవ్వడం ద్వారా పరోక్షంగా సాయం చేసేందుకు ప్రయత్నించినట్లు చెప్పకుంది. అయితే అది ఏమేర ప్రతిఫలిస్తుందన్నది చూడాలి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో.. మధ్య తరగతి వారు, చిన్న ఇన్వెస్టర్లకు పలు అంశాల్లో మినహాయింపులను ప్రకటించారు. వ్యవసాయం, విద్య, చిన్న పరిశ్రమలు, ఆరోగ్య రంగం, ÷నాన్షియల్ మార్కెట్లు, ఐటీ రంగం, రవాణా మౌలిక వసతులు, పర్యాటకం, క్రీడా రంగాల ద్వారా సామాన్యులకు పరోక్షంగా ప్రయోజనం కల్పించే చర్యలను మంత్రి వెల్లడించారు. పోటీతత్వం పెంచడంతోనే ఆర్థికవృద్ధిని వేగవంతం చేయగలమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఉత్పాదకతను, పోటీతత్వాన్ని పెంచడం ద్వారా నిలకడగల ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం, వారి సామర్థ్యాలను మెరుగుపరచడం, ప్రతి కుటుంబం, సమాజం, ప్రాంతం వృద్ధికి వనరులు, అవకాశాలను పొందేలా చూడటం అనే మూడు 'కర్తవ్యాలు'ను ప్రభుత్వం చేపట్టిందని మంత్రి పేర్కొన్నా.. గత 9 ఏళ్లుగా ఇవేమీ కనిపించడం లేదు. ఏటా కొత్తకొత్త ప్రకటనలతో మభ్య పెట్టడం సాధ్యం కాదని పాలకుల తెలుసుకుంటే మంచిది. ఈ కర్తవ్యాలను సక్రమంగా నెరవేర్చడానికి సంస్కరణల ఎక్స్‌ప్రెస్ వేగంగా ముందుకు సాగుతుందని వ్యాఖ్యానించారు. గత 12ఏళ్ళుగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఫలితమే ఈనాటి అనిశ్చిత పరిస్థితుల్లో కూడా నిలకడగల వృద్ధిని, ఆర్థిక సుస్థిరతను సాధించగలిగామని నిర్మలమ్మ చెప్పకున్నారు. అయితే ఈ లెక్కలు దేనిని బేరీజు వేసుకుని చెప్పారన్నది అర్థం కావడం లేదు. గ్రామాలకు వెళితే ప్రజల జీవన పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుస్తాయి. వారికి ఇంకా ఉచిత బియ్యం అందిస్తున్నామంటే, వారి అర్థిక పరిస్థితిని గమనించవచ్చు. రైతులు ధాన్యం పండిస్తున్నా గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. తిండి గింజలు కొనుక్కోలేక సామాన్యులు విలవిల్లాడుతున్నారు. అయితే కేన్సర్ పేషెంట్లకు ఊరట కలిగించేలా కీలక నిర్ణయం తీసుకున్నారు. కేన్సర్ చికిత్స కోసం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే అత్యావశ్యక ఔషధాలపై దిగుమతి సుంకాన్ని మినహాయిస్తారు. దీనిలో భాగంగా 17 రకాల ఔషధాలు ధరలు తగ్గుతాయి. అరుదైన వ్యాధుల చికిత్సకు ఉపయోగించే మరో ఏడు కీలక ఔషధాలపై కూడా దిగుమతి సుంకాలు తగ్గుతాయి. కేన్సర్ చికిత్సలో వాడే మందులు, ఇతర ఔషధాలు, ఆహార పదార్థాలు, పరికరాలపై కూడా సుంకాలు తగ్గుతాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ఆకళింపు చేసుకోకుండా ఎన్ని బడ్జెట్లు ప్రవేశ పెట్టినా భారత పురోగతి కాగితాలకే పరిమితం అవుతుంది.

### ప్రజాగ్రహంతోనే అంబటి

# రాంబాబుపై దాడి

ప్రజల కోసం నిలబడిన రంగా స్థాయి ఏమిటి..? రోడ్డుపక్కన అంబోతులా మాట్లాడే అంబటి రాంబాబు స్థాయి ఏమిటి అంటూర్ అయ్యారు. ప్రజలు ఆగ్రహంతో అంబటిపై దాడి చేస్తే దాన్ని కులానికి రుద్దే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని మంత్రి విమర్శించారు.కులానికి అంటగట్టి రాజకీయ లబ్ది పొందే వైసీపీ కుటిల ప్రయత్నాలను ప్రజలు గమనించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లపై విమర్శలు చేసే అర్హత వైసీపీ నేతలకు లేదన్నారు. అంబటి రాంబాబును ప్రతి ఒక్కరూ ఛీదరించుకుంటున్నారని తెలిపారు. తాము చాలా సంయమనంతో ఉన్నామన్నారు. సభ్య సమాజం సిగ్గుపడేలా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో అశాంతిని నిలపాలన్నదే లక్ష్యంగా

జగన్ కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఈ కుట్రలను ప్రజలందరూ గమనించాలని మంత్రి కోరారు. పేదల బియ్యం బొక్కేసిన పేర్ని నాని సిగ్గు లేకుండా మాట్లాడుతున్నాడంటూ మంత్రి కొల్లు రవీంద్ర ÷ర్ అయ్యారు. సొంత భార్య పేరు మీద వ్యాపారం చేసి ఆమెను కేసులో ఇరికించిన వ్యక్తి పేర్ని నాని అంటూ విమర్శించారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన వ్యక్తి జోగి రమేష్ అని అన్నారు. 'నా బీసీలు అంటూ జోగి రమేశ్ మాట్లాడుతుండటం హాస్యాస్పదం. గత వైసీపీ ప్రభుత్వంలో బీసీలమైన మాపై దాడులు, అరెస్ట్‌లు జరిగినప్పుడు జోగి రమేశ్ ఏమయ్యారు.. ఏం మేం బీసీలం కాదా' అని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య రాకుండా చూస్తున్నామన్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్క వైసీపీ నేతపై కేసులు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

### ప్రజాస్వామ్యమా

# నీ అడ్రస్ ఎక్కడే...?

పోరి ఏమిటి సాధించాలి ఎవ్వరికోసం ఎవరు ఎవరితో సాగించే సమరం ఈ చిచ్చుర సింధూరం జవాబు చెప్పే భాద్యత మరచిన జనాల భారతమా ఓ అనాథ భారతమా అన్యాయాన్ని సహించని శౌర్యం దౌర్జన్యాన్ని దహించే ధైర్యం కారడవులలో క్రూరమ్రుగంల దాక్కుని ఉండాల వెలుగుని తప్పుకు తిరగాల శత్రువుతో పోరడే సైన్యం శాంతి ని కాపాడే కర్తవ్యం స్వజాతి వీరులనణిచే విధిలో సవాలూ చెయ్యాల అన్నల చేతిలో చావాలాతనలో ధైర్యం అడవికి ఇచ్చి తన ధర్మం చట్టానికి ఇచ్చి ఆ కలహం చూస్తూ సంఘం శిలల నిలుచుంటే నడిచే శవంలా సిగలో తురిమిన నెత్తుటి మందారం ఈ సంధ్య సింధూరం వేకువ వైపా చీకటిలోకా ఎటు నడిపేనమ్మ గతి తోచని భారతమా తన తల రాతను తనే రాయగల అవకాశాన్నే వదులుకొని తనలో భీతిని తన అవినీతిని

తన ప్రతినిధులుగ ఎన్నుకొని ప్రజాస్వామ్యమని తలచే జాతిని ప్రశ్నించడమే మానుకొని కళ్ళు వున్న ఈ కబోది జాతిని నడిపిస్తుందట ఆవేశం ఆ హక్కేదో తనకే ఉందని శాశిస్తుందట అధికారం క్రిష్ణుడు లేని కురుక్షేత్రమున సాగే ఈ ఘోరం చితి మంటల సింధూరం చూస్తూ ఇంక నిదురిస్తావ విశాల భారతమ ఓ విషాధ భారతమా"ఆనాడు సిరివెన్నెల సీతారామశాస్త్రి ఎందుకు చెప్పాడో నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాప్రతినిధులు అన్న వారు ఆచరిస్తున్న విధానాలను బట్టి చెప్పవచ్చు.స్వాతంత్ర్యము వచ్చి ఏడు దశాబ్దాలు దాటిన తరువాత కూడా ఎన్నో సమాజహితము హానీ కలిగించే విదానాలు అవలంభిస్తున్న ఈ అజ్ఞానపు రాజకీయ నాయకులు తీరు చూస్తుంటే ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతుందిగా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల చేత ఎన్నుకోబడి ప్రజల శ్రేయస్సు కోసం పరితపించాల్సిన ప్రజాప్రతినిధులు అదే ప్రజలకు అసహ్యం పుట్టే పనులకు ఓడిగడి తుంటే ఇలాంటి పనికిమాలిన ధర్మం కలిగిన ప్రజాప్రతినిధులు ఈ ప్రజలకు అవసరమా అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ప్రజా కాంక్ష మరిచి వీరి కాంక్షకొసం కొవ్వెక్కిన కూతలు కూస్తూ కటకటాల్లోకి వెళ్లి మళ్ళీ వెకిలి చేష్టపు పనులకు ఒడిగడుతున్న వీరిని చూస్తుంటే ఓనమాలు రాని వారు కూడా హవ్వా ఇదేమిటిరా అని ఆశ్చర్యానికి గురైవుతున్నారు. రాజకీయాలు అంటే ఒక సమాజం, సమూహం లేదా దేశంలో వనరుల పంపిణీ, నిర్ణయాధికారం మరియు పాలనా వ్యవస్థను నిర్వహించే ప్రక్రియ. ఇవి ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేయడం, చట్టాలను రూపొందించడం మరియు అధికారంలోకి రావడానికి లేదా కొనసాగించడానికి చేసే పనులు. ఇది వ్యక్తులు లేదా సమూహాల మధ్య ఆధిపత్య పోరు మరియు సమాజ అభివృద్ధికి తీసుకునే చర్యలతో కూడిన క్లిష్టమైన ప్రక్రియ. ఇది ప్రజాస్వామ్యంలో ప్రజల భాగస్వామ్యంతో నడిచే ప్రక్రియ. అయితే నేడు నవ్యాంధ్రప్రదేశ్ లో రాజకీయాలు కొత్తపుంతలు తొక్కుతున్నాయి.రాజకీయాల్లో విమర్శలు ప్రతివిమర్శలు శ్రుతిమించి ఏకంగా వినూత్న నిరసనలకు దారితీస్తున్నాయి. మాజీ మంత్రి అంబటి రాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించాయి.రాజకీయాల్లో వ్యక్తిగత దూషణలు పెరిగిపోవడం వల్ల ఇటువంటి పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యమంత్రి వంటి రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం వల్ల కార్యకర్తలు భావోద్వేగాలకు లోనవుతున్నారని, అది ఇలాంటి వింత నిరసనలకు దారితీస్తోందని పేర్కొంటున్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ఉన్నప్పటికీ, అవి హుందాగా ఉండాలని పలువురు సూచిస్తున్నారు.

ముఖ్యంగా రాష్ట్ర విభజన తరువాత రాష్ట్రానికి రాజధాని లేకపోయినా,ఆంధ్రప్రదేశ్ ను అన్నపూర్ణాంధ్ర ప్రదేశ్ గా మార్చే అపర సంజీవిని లాంటి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయలేని నేటి రాజకీయ నాయకులు అధికారం లో ఉన్నవారు ప్రతిపక్ష పార్టీపై పరిధి దాటి ప్రవర్తిస్తున్న ఆనవాయితీ అతి కొద్దికాలంగా శృతి మీరి పోయిందని చెప్పక తప్పడం లేదు. ఆశాస్త్రీయంగా విభజించబడ్డ ఆంధ్రలో అనేక ప్రాంతాలలో అభివృద్ధి కి నోచుకోనివి ఉన్నాయి.నవ్యాంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అనుభజ్ఞుడైన నాయకుడు కావాలని ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నిక కాబడి అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయాలన్న టిడిపి కి2019లో భారీ ఓటమి చూడక తప్పలేదు. ఆ తరువాత పాదయాత్ర ద్వారా ప్రజాభిమానాన్ని చూరగొని అధికారం లోకి వచ్చిన వైసీపీ పార్టీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఘోర పరభవాన్ని మూటగట్టారు.ఇక విమర్శలు ప్రతివిమర్శలు అనేవి దేవాలయం లాంటి పవిత్రమైన అసెంబ్లీలో కూడా అపవిత్రం అయ్యేలా చేయగలిగారు.ఇవన్నీ కాకుండా కాకుండా విచారణ పేరుతో ఒక ప్రత్యేక రాజ్యాంగం సృష్టించి రాష్ట్రంలో ఒక భయానక వాతావరణం సృష్టించబడ్డాయి.నీవు నేర్పిన విద్యేగా నీరజాక్ష అన్న తీరుగా నాడు వైసీపీ నేడు కూటమి పార్టీలు ఒకరినొకరు తీసిపోని విదంగా ఈ రాష్ట్రం అప్రజాస్వామిక విదంగా తయారు కావడానికి ఎవరు తగ్గేదెలా అన్న విధాన తమ అధికార దర్పాన్ని ప్రదర్శిస్తూనే ఉన్నాయి.ఫలితంగా ఈ రాష్ట్రం అగ్నిగుండంగా మారిందనే పరిస్థితి నెలకొన్నదని చెప్పాల్సి వస్తోంది.ఇక రివర్స్ టెండర్లు పేరుతో వైసిపి ఆనాటి టీడీపీ ప్రభుత్వం పై అనేక ఆరోపణలు కేసులు బనాయించి ఏకంగా నారాచంద్రబాబు నాయుడుని కూడా జైలు పాలు చేయడం జరిగింది.ఇప్పుడు కూటమి ఏర్పాటు అయ్యాక ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి పొందిన టీటీడీ లడ్డు పై కల్తీ నెయ్యి వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది. అయితే వైసీపీ ప్రభుత్వం లో టీటీడీ పర్చేజ్ కమిటీలో ఉన్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి,ప్రస్తుత గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి లు కూడా ఉన్నారు.వీరి మీద ఇప్పుడు ఎలాంటి విచారణ గాని ఆరోపణలు గాని లేవు.ఏ రాజకీయ పార్టీ అధికారం లో ఉంటే ఆ పార్టీ ప్రతిపక్ష పార్టీల పై దుమ్మెత్తి పోయడం సాదారణమే.కానీ నేటి రాజకీయ పార్టీలు తమ విచక్షణ ను కోల్పోయి ప్రజాస్వామ్య వ్యవస్థ కి విఘాతం కలిగించే లా చేస్తున్నాయి.ఒక నాడు ఫ్యాక్షన్ తో ఎవరి తల తెగిపడిపోతుందో ఎవరి బాంబులు, తుపాకులు పేళతాయో పరిస్థితి ని సైతం పోలీసులు సమూలంగా తుడిచిపెట్టుకొని పోయేలా చేసాయి.కానీ నేడు పోలీసు వ్యవస్థ పూర్తిగా రాజకీయ పార్టీల కబంధ హస్తాల్లో బందించబడిందనేది నిత్య సత్యం గా నిలుస్తుంది. అందుకు నాడు నేడు ఈ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలే సజీవ సాక్ష్యాలు గా నిలుస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఇక ప్రజాస్వామ్యం అనేది ఉందా ఉంటే అది ప్రజలకు చేరువ అవుతుందా అనే సందిగ్ధత నెలకొన్నదని మెజార్టీ ప్రజలు అభిప్రాయ పడుతున్నారు

### వికసిత భారత్

# లక్ష్యానికి అనగుణంగా బ్జడెట్



పేదరికం నుంచి 25 కోట్ల మందిని బయటకు తీసుకువచ్చారని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టుకు రూ.3 వేల కోట్లకు పైగా కేంద్ర ప్రభుత్వం నిధులిచ్చిందని పురందేశ్వరి వ్యాఖ్యానించారు. 'గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల కోసం రూ.500 కోట్లకుపైగా నిధులు ఇచ్చింది. అమరావతిలో మౌలిక వసతుల కోసం నిధులు కేటాయించింది. పోలవరం, అమరావతికి కలిపి రూ.3800 కోట్ల వరకు నిధులు వచ్చాయి. 16వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు రాష్ట్రాలకు నిధులు వస్తున్నాయి. రాష్ట్ర బడ్జెట్‌లోనూ జిల్లాల ప్రస్తావన ఉండదు. కానీ కేంద్ర బ్జడెట్‌లో రాష్ట్రాల వారీగా కాకుండా మంత్రిత్వ శాఖలకు కేటాయింపులు ఉంటాయి. ఆయా రాష్ట్రాలకు చెందిన మంత్రులను దృష్టిలో ఉంచుకుని.. అక్కడి పరిస్థితుల ఆధారంగా ప్రాజెక్టులకు నిధులు కేటాయించిందని పురందేశ్వరి అన్నారు. యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించేలా బ్జడెట్ ఉంది. ప్రపంచ అవసరాలకు సరిపడేలా మన దేశంలో యువత ఉన్నారు. మహిళల సాధికారత కోసం ప్రతి జిల్లాలో మహిళలకు హాస్టల్స్ ఏర్పాటు చేస్తుంది. సంప్రదాయ విజ్ఞానం కొనసాగించేందుకు బ్జడెట్‌లో నిధులు కేటాయించారు' అని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నాయని ఎంపీ తెలిపారు. 'చేనేత వృత్తులకు ప్రోత్సాహం కల్పించేలా ఓడీఓపీ ద్వారా చేతివృత్తుల వారికి లాభం చేకూరుతుంది. రాజమండ్రి, కాకినాడతో సహా నగరాల అభివృద్ధికి బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. కొబ్బరి, కోకో, జీడి మామిడి రైతులకు ప్రోత్సాహం అందించేలా కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. కొబ్బరి, కోకో ఉత్పత్తిలో ఏపీ దేశంలో రెండో స్థానంలో ఉంది. అనంతపురంలో మోనోజైట్ నిక్షేపాలు ఉన్నాయి. శ్రీకాకుళం, నెల్లూరులో రేర్ ఎర్త్ మినరల్స్ ఉన్నాయి. డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్‌లో ఉపయోగించే మినరల్స్ ఏపీలో ఉన్నాయి. వికసిత భారత్ కావాలంటే వికసిత ఆంధ్రప్రదేశ్ కావాలి.. వికసిత రాష్ట్రాలు కావాలి.. ఆ దిశగా కేంద్ర బడ్జెట్ ఉందని ఎంపీ చెప్పారు.

### ఢిల్లీలో ఇప్పటికీ భూస్వామ్య

# వ్యవస్థ అమలులో ఉంది



రెండు బంగా భవన్‌లు (పశ్చిమ బెంగాల్ రాష్ట్ర గెస్ట్ హౌస్‌లు) చేరుకున్నారు. వీరితోపాటు బెంగాల్ సిఎం మమతా, టిఎంసి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీతోపాటు పలువురు సీనియర్ నేతలు కూడా బంగా భవన్‌కు చేరుకున్నారు. దీంతో పోలీసులు బంగా భవన్ చుట్టూ భారీగా మోహరించారు. దీంతో అక్కడ మమతాకు, పోలీసులకు మధ్య ఉద్రికత్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'ఢిల్లీ పోలీసులు ఏం చేస్తున్నారో చూడండి. మేము వారిని విమర్శించడం లేదు. ఎందుకంటే అది వారి తప్పు కాదు. మేము ఎన్నికల సంఘాన్ని కలవాలనుకున్నాము. దీనికి స్పందనగా ఢిల్లీ పోలీసులతో నిండిన బస్సు ఇక్కడికి వచ్చింది. మేము అపాయింట్‌మెంట్ తీసుకునే ఇక్కడికి వచ్చాము. ఓటర్ల జాబితాలో తమ పేర్లను తీసేయడం వల్ల 150 మంది చనిపోయారు. చాలామంది కుటుంబ సభ్యులను చనిపోయినట్లు చూపించి వారి పేర్లను ఓటరు జాబితా నుండి తొలగించి.. వారి హక్కుల్ని దొంగిలించారు. ఢిల్లీలో పేలుడు జరిగినప్పుడు ఢిల్లీ పోలీసులు ఎక్కడ ఉన్నారు? మేము వచ్చినప్పుడు ఢిల్లీ ఎందుకు భయపడుతుంది? మేము కోరుకుంటే ఇక్కడికి లక్షలాది మందిని తీసుకురాగలం. కానీ మేము ఎస్ఐఆర్‌లో చనిపోయినట్టు ప్రకటించిన 50 మందినే ఇక్కడికి తీసుకువచ్చాము. ఢిల్లీ పోలీసులు ఎవరినీ రక్షించలేరు. ఎందుకంటే ఢిల్లీలో ఇప్పటికీ భూస్వామ్య వ్యవస్థ అమలులో ఉంది' అని అన్నారు. కాగా, మమతాబెనర్జీ, అభిషేక్ బెనర్జీలతోపాటు పలవురు టిఎంసి నేతల బృందం నేడు ఎన్నికల సంఘం ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్‌ని కలవనున్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో తొలగించిన ఓటర్ల వివరాలకు సంబంధించి వారు ఎన్నికల చీఫ్ అధికారితో మాట్లాడనున్నారు.



### ఎంజిఎన్ఆర్ఇజిఎ ఓ పరివర్తనాత్మక

# చట్టం

కాగా, 'నేటికి సరిగ్గా 20 ఏళ్ల క్రితం ఈ పథకాన్ని తీసుకొచ్చాము. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం జిల్లా బద్నపల్లిలో ఈ పథకాన్ని ప్రారంభించాం. ఈ పథకం కింద మొదటి జాబ్ కార్డు బద్నపల్లిలో దళిత మహిళ చీమల పెద్దక్క పొందారు. ఈ 20 సంవత్సరాల్లో గ్రామీణ ప్రజలకు ఈ పథకం 180 కోట్ల పనిదినాలను కల్పించింది. దాదాపు 10 కోట్ల సామాజిక ఆస్తులను సృష్టించింది' అని జైరామ్ రమేష్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. అంతేగాక ఈ పథకం వలసలను తగ్గించిందని, గ్రామపంచాయతీలను బలోపేతం చేసిందని, గ్రామీణ పేదలు అధిక వేతనాలు పొందే శక్తిని ఇచ్చిందని జైరామ్ రమేశ్ తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద పనులు చేసిన వారికి నేరుగా వారి ఖాతాల్లోనే నగదు బదిలీ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఉపాధి హామీ పథకం కింద సన్నకారు రైతులకు వారి సొంతభూముల్లో బావులు తవ్వడం లాంటి సాగునీటి సదుపాయాలు సమకూరాయని రమేష్ తెలిపారు.

కొత్త విబిజి రామ్‌జి చట్టం ద్వారా పని కేంద్రీకరణ జరుగుతుంది. పనిని డిమాండ్ చేసే స్వేచ్ఛను కోల్పోతాము. మెరుగైన వేతనాల కోసం చర్చలు ఉండవు. పైగా రాష్ట్ర ప్రభుత్వాలపై ఆర్థికభారరం పెరుగుతుంది అని జైరాం రమేష్ ఆరోపించారు.

### రాష్ట్రంలో హింసను ప్రేరేపించాలని చూస్తోంది..

అందుకే ఆ పార్టీ నేతలు బూతులు మాట్లాడుతున్నారని, సంయమనం పాటించాలని చెప్పారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. వైసీపీ రెచ్చగొట్టే చర్యలకు దిగుతోందన్న చంద్రబాబు.. ఆ పార్టీ ఉచ్చులో పడి టీడీపీ శ్రేణులు సంయమనం కోల్పోకుండా చూసుకోవాల్సిన బాధ్యత సీనియర్ నేతలదేనని చెప్పారు. హింస, విధ్వంసం, అవినీతి పునాదులపై వైసీపీ పుట్టిందని, ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికీ మనకూ తేడా ఉండదని అన్నారు. ఈ సందర్భంగా తప్పుచేసిన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతామని చంద్రబాబు స్పష్టం చేశారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో అడ్డంగా దొరికిపోయిన వైసీపీని రాష్ట్ర ప్రజలు ఛీదరించుకుంటున్నారని అన్నారు. ఈ క్రమంలో తాము చేసిన పాపాల నుంచి ప్రజల దృష్టి మళ్లించాలని ఆ పార్టీ నేతలు కుట్రలు పన్నుతున్నారని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్న టీడీపీ అజెండా సహజంగానే వైసీపీ నేతలకు నచ్చదని చంద్రబాబు గుర్తుచేశారు. అందుకే అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని తెలిపారు.

### నాకు ఏదైనా జరిగితే

# లోకేశ్ దే బాధ్యత

నీ రెడ్ బుక్ తీసి మడిచిపెట్టుకో అంటూ లోకేశ్ ను ఉద్దేశించి జోగి రమేశ్ అన్నారు. తప్పుడు కేసుతో తనను, తన తమ్ముడిని అక్రమంగా 83 రోజులు జైల్లో పెట్టారని జోగి రమేశ్ మండిపడ్డారు. మమ్మల్ని వేధించి రాక్షసానందం పొందుతున్నారా? అని ప్రశ్నించారు. ఒక కుట్ర ప్రకారమే తన ఇంటిపై దాడి జరిగిందని అన్నారు. మీరు బూతులు తిడితే తప్పులేదు కానీ... మేము ప్రశ్నిస్తే తప్పా? అని నిలదీశారు.

సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి గూండాలను రప్పించారని ఆరోపించారు. ఎంపీ కేశినేని చిన్ని ఆధ్వర్యంలో గంజాయి, బ్లేడ్ బ్యాచ్ దాడికి దిగిందని అన్నారు. టీడీపీ గూండాలకు పోలీసులు రక్షణ కల్పించారని మండిపడ్డారు. పోలీసుల సమక్షంలోనే తన ఇంటిపై దాడి జరిగిందని అన్నారు. ఆ సమయంలో పోలీసుల చేతుల్లో లాఠీలు కూడా లేవని చెప్పారు.

కూటమి ప్రభుత్వంపై ప్రజల తిరుగుబాటు ప్రారంభమయిందని చెప్పారు. తనకు అండగా జగనన్న, వైసీపీ సైన్యం ఉందని అన్నారు. తాను ఎక్కడికీ పారిపోనని చెప్పారు. విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో ఉన్నానని... కేసులకు, అరెస్టులకు తాను భయపడేది లేదని అన్నారు. తన ఇల్లు తగలబెట్టి లోకేశ్ దగ్గర మంచి మార్కులు కొట్టేద్దామని కొందరు అనుకుంటున్నారని దుయ్యబట్టారు.



# కేంద్ర బడ్జెట్లో సూక్ష్మ పరిశ్రమలకు అధిక ప్రాధాన్యత

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ
భారతీయ యువశక్తి ట్రస్ట్ విజయవాడ క్లస్టర్ ఈరోజు జరిగినటువంటి భారతదేశ బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెట్టిన ఎం ఎస్ ఎం ఈ రంగానికి కేటాయించిన ఎం ఎస్ ఎం ఈ అభివృద్ధికి పదివేల కోట్లు నిధులు సమకూర్చిన తరుణంలో 2000 కోట్లు సూక్ష్మ పరిశ్రమలకు పెట్టుబడి ఎంపిక చేసి ఎస్ ఆర్ ఐ ఫౌండ్ ద్వారా సూచించడం జరిగింది. ఈ సందర్భంగా బడ్జెట్ ఎపికలో ఎస్.హెచ్.ఈ, కార్పోరేట్ మిత్రా, ఫైనాన్సిల్ రంగాల్లో యువతకి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం చాలా హర్షించ దగ్గ విషయం అని పువ్వాడ మోహన్ రావు, పి శ్రీనివాసు , గుంటుపల్లి ఉమామహేశ్వరరావు, ఎమ్మెస్ రామారావు, వి ఎస్ వంశీకృష్ణ సీనియర్ మెంటర్స్ బి వై ఎస్ టి విజయవాడ వారు వివరరించారు. హై ప్లేయర్స్ ఎంటర్ ప్రెన్యూర్స్ పాము స్వాతి, రుట్టల లలిత, బాసాని శౌరి రెడ్డి, శివకుమార్, ఈ కార్యక్రమంలో హాజరు అయ్యి ఎం ఎస్ ఎం ఈ బడ్జెట్ పై వారి యొక్క సూచనలను తెలియజేశారు. ఈ సందర్భంగా భారతీయ యువశక్తి ట్రస్ట్ కార్యాలయం విజయవాడలో పునఃప్రారంభం చేయడం యువతకి చాలా ఉపయోగమని మరియు వ్యవస్థాపకతను ప్రారంభించాలనుకునే యువత 18 సం నుండి 35 సం మధ్య వయసువారికి మరియు 40 సం మహిళలందరికి వారికి బైస్ట్ చక్కటి వేదికగా ఉపాయోగా పడుతుందని కార్యాలయ ప్రాంతీయ అధికారి డి అమర్ చంద్ మరియు ఫైనాన్స్ ఆఫీసర్ డి వి కృష్ణరావు, సిబ్బంది లావణ్య కుమారి, సుధీర్ తెలియజేసారు.



## ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుంది

### కరెంట్ మీటర్ రీడింగ్ ఉద్యోగుల ధర్నా

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి
విజయవాడ ధర్నా చౌక్ లో రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య ఆరోపణలు చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ ఉద్యోగులు, సోమవారం ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య లు పాల్గొని మాట్లాడుతూ మీటర్ రీడింగ్ ఉద్యోగులు జీవనోపాధి కోల్పోతున్న నేపథ్యంలో, ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని అభిప్రాయపడ్డారు. ఉద్యోగ భద్రత కల్పించే వరకు మీటర్ రీడింగ్ ఉద్యోగుల ఉద్యమాలకు సిపిఐ పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ చర్యల వల్ల మీటర్ రీడింగ్ ఉద్యోగులు జీవనోపాధి కోల్పోతున్నారన్నారు. 15 సంవత్సరాలుగా ప్రభుత్వానికి సేవలందించిన వారికి, ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. అనేక ప్రభుత్వ రంగాల్లో పనిచేస్తున్న కార్మిక వర్గాలను కూటమి ప్రభుత్వం రోడ్డున పడేసిందన్నారు. ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి, చేతగానితనంతో, ఉన్న ఉద్యోగాలను ఊడ కొడుతుందన్నారు. వారికి న్యాయం జరిగే వరకూ సిపిఐ పోరాటాలు చేస్తుందన్నారు. తక్షణం ప్రభుత్వం సమాలోచనచేసి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# బడ్జెట్లో వ్యవసాయ రంగానికి విశేష ప్రాధాన్యం



### –ఆంధ్రప్రదేశ్‌కు విస్తృత అవకాశాలు: బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వి. సుబ్బారావు

గుంటూరు ప్రజా భూమి ప్రతినిధి
కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన తాజా కేంద్ర బడ్జెట్‌లో దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగానికి అత్యున్నత ప్రాధాన్యం కల్పించడం అభినందనీయమని భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వి. సుబ్బారావు పేర్కొన్నారు. రైతుల ఆదాయం పెంపు, గ్రామీణ ఉపాధి సృష్టి, వ్యవసాయ ఉత్పాదకత వృద్ధి లక్ష్యంగా ఈ బడ్జెట్ రూపొందించబడినట్లు స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు కలిపి సుమారు ₹1,71,437 కోట్లు కేటాయించడం ద్వారా రైతు సంక్షేమంపై కేంద్ర ప్రభుత్వ నిబద్ధత స్పష్టంగా ప్రతిబింబిస్తోందని ఆయన అన్నారు. గ్రామీణ ఉపాధి, జీవనోపాధి భద్రతను బలోపేతం చేసే దిశగా వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (VB-GRAM-G) కింద ₹95,692 కోట్లు, అలాగే MGNREGA పథకానికి ₹30,000 కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. అధిక విలువ కలిగిన పంటల అభివృద్ధి, ఉద్యానవన పంటలు, కొబ్బరి సాగు, పశుపోషణ, డెయిరీ, మత్స్యకార రంగాలకు ప్రత్యేక ప్రోత్సాహక చర్యలు ఈ బడ్జెట్‌లో చోటు దక్కాయని పేర్కొన్నారు. అలాగే వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత, డిజిటల్ సేవలు, కృత్రిమ మేధస్సు ఆధారిత సలహాలు రైతులకు అందించేలా కొత్త కార్యక్రమాలు ప్రతిపాదించబడినట్లు తెలిపారు. ఈ బడ్జెట్‌లో ప్రకటించిన గ్రామీణ ఉపాధి, వ్యవసాయ మిషన్ పథకాల ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విశేష ప్రయోజనం చేకూరనుందని వై.వి. సుబ్బారావు తెలిపారు. రాష్ట్రంలో గ్రామీణ ఉపాధి అవకాశాలు పెరగడం, వ్యవసాయ అనుబంధ రంగాలు బలోపేతం కావడం, రైతులకు స్థిరమైన ఆదాయ మార్గాలు ఏర్పడటం సాధ్యమవుతుందన్నారు.అదనంగా, పారిశ్రామిక అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, ఖనిజాలు మరియు కీలక పరిశ్రమల అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెరిగే అవకాశముందని పేర్కొన్నారు.బడ్జెట్‌లో విద్య, వైద్య రంగానికి సుమారు ₹1.39 లక్షల కోట్లు కేటాయించడం ద్వారా పాఠశాలలు, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు. అలాగే వైద్య రంగంలో ప్రాథమిక ఆరోగ్య సేవలు, జాతీయ ఆరోగ్య పథకాలు, ఔషధ పరిశ్రమ అభివృద్ధికి గణనీయమైన నిధులు కేటాయించబడినట్లు పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా పారిశ్రామిక మరియు మౌలిక వసతుల అభివృద్ధికి ₹12.2 లక్షల కోట్ల క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ కేటాయించడం ద్వారా రహదారులు, రైల్వేలు, పోర్టులు, పారిశ్రామిక కారిడార్లు వేగంగా అభివృద్ధి చెందనున్నాయని, ఇది పరిశ్రమలకు మరియు ఉపాధి సృష్టికి దోహదపడుతుందని వై.వి. సుబ్బారావు తెలిపారు.మొత్తంగా ఈ కేంద్ర బడ్జెట్ రైతు సంక్షేమం, గ్రామీణ అభివృద్ధి, విద్య, వైద్య, పరిశ్రమల మధ్య సమతుల్యత సాధించే విధంగా రూపొందించబడిందని, వ్యవసాయ రంగాన్ని కేంద్రంగా చేసుకుని దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలనే ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని ఈ బడ్జెట్ ప్రతిబింబిస్తోందని అన్నారు.ఆంధ్రప్రదేశ్ వంటి వ్యవసాయ ప్రధాన రాష్ట్రాలకు ఈ బడ్జెట్ కొత్త అవకాశాలను తెస్తుందని వై వి సుబ్బారావు తెలిపారు.




## జోగి రమేష్ ఇంటి పై దాడిని ఖండించిన రాష్ట్ర పకీర్ ముస్లిం సంఘ్ అధ్యక్షుడు షేక్ హిమవలి

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ
మాజీ మంత్రి జోగిరమేష్ ఇంటి మీద టిడిపి జనసేన మూకలు పెట్రోలు బాంబులతో కర్రలతో రాడ్లతో అక్రమంగా దాడి చేయడం ఎంతో దారుణమని ఇటువంటి ఆటవిక పరిపాలనను అందరూ పార్టీలకు అతీతంగా ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని కోరుకుంటున్నాం అలాగే రాజకీయంగా మాట్లాడే మాటలకు వ్యక్తిగత కక్షతో ఉద్దేశపూర్వకంగా కుటుంబ సభ్యుల మీద ఈ బాంబు పెట్రోల్ బాంబు దాడితో మారణకాండను సృష్టించడం ఎంతవరకు సమంజసంఅని, రాజకీయాన్ని రాజకీయంగానే ఎదుర్కోవాలి కానీ ఈ విధమైన భౌతిక దాడులకు దిగడం ఎంతవరకు సమంజసం అని రాజకీయ కోణంలో విమర్శకు ప్రతి విమర్శ మాటకు ప్రతి మాట మాట్లాడడం సహజం కానీ ఈ విధముగా మాటలతో రాజకీయం చేయాల్సిన తరుణంలో ఈ విధంగా భౌతికమైన దాడులు చేసి ఊకుమ్మడి దాడులు చేసి పెట్రోల్ బాంబులతో కర్లతో రాళ్లతో ఈ విధంగా దాడి చేయడం అనేది చాలా దుర్మార్గమైన చర్య అని తీవ్రంగా ఖండిస్తున్నాం అదేవిధంగా పోలీసు వ్యవస్థ రక్షించాల్సిన మీ సమక్షంలో జరగడం చాలా విచారకరం ఈవిషయం లోకులంకషంగా దోషులను గుర్తించి వారికి సరైన శిక్ష పడేవిధంగా ముందు భవిష్యత్తులో తరాలకు మంచి మెసేజ్ ఇవ్వాలని వారిని వెంటనే అరెస్టు చేయాలని విజయవాడ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు రవి కిషోర్ అదేవిధంగా గొల్లపూడి పదవ ఎంపీటీసీ సైదాబీ వలిఅలాగే స్టేట్ ముస్లిం మైనార్టీ సంక్షేమ సంచార జాతుల రాష్ట్ర అధ్యక్షుడు షేక్ హిమామవాలి తీవ్రంగా ఖండిస్తూ వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.

## రెవెన్యూ క్లినిక్ అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

**- అర్జీదారుల సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించండి**

**- జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమానికి 211 అర్జీలు**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లాస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) సందర్భంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్ ద్వారా అందుతున్న అర్జీలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని, వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహంతో కలిసి రెవెన్యూ క్లినిక్, పీజీఆర్ఎస్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటి సత్వర పరిష్కారానికి ఆదేశాలిచ్చారు. పీజీఆర్ఎస్ నాన్ రెవెన్యూ కింద మొత్తం 136 అర్జీలు రాగా వీటిలో పురపాలక శాఖకు 36, పోలీసు శాఖకు 21, పంచాయతీ రాజ్‌కు 20 అర్జీలు ఉన్నాయి. డీఆర్డీఏకు 10, గృహ నిర్మాణానికి 6 అర్జీలు రాగా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం, ఆరోగ్య శాఖకు అయిదు చొప్పున, పౌర సరఫరాలు, ఉపాధికల్పన, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్‌కు మూడు చొప్పున అర్జీలు వచ్చాయి. వ్యవసాయం, విద్యుత్, అడవులు, ఇరిగేషన్, మైన్స్, టూరిజం, ఖజానా శాఖలకు రెండు చొప్పున, సీపీవో, విద్య, గ్రౌండ్ వాటర్, ఐసీడీఎస్, మార్కెటింగ్, గ్రామీణ నీటి సరఫరా, నైపుణ్యాభివృద్ధి, సాంఘిక సంక్షేమం, సాంకేతిక విద్య, గ్రంథాలయ శాఖలకు ఒకటి చొప్పున అర్జీలు ఉన్నాయి.రెవెన్యూ క్లినిక్ ద్వారా 75 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ ద్వారా వచ్చే ప్రతి అర్జీని క్షుణ్నంగా పరిశీలించి, నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని, ఈ కార్యక్రమం అమల్లో జిల్లాను ముందు వరుసలో నిలపాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్డీవో కె.మాధురి, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, ఏసీపీ కె.వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" 107 ఫిర్యాదులు



ప్రజాభూమి ప్రతినిధి
విజయవాడ
ప్రజా సమస్యల సత్వర పరిష్కా రం కోసం ప్రతి సోమవారం ఉదయం 10.00 నుంచి 13.00 గంటల వరకు ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహణ. కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఐపీఎస్ ఆదేశాల మేరకు డీసీపీ శ్రీమతి ఎ.బి.టి.ఎస్. ఉదయారాణి, ఐపీఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.బాధితుల నుండి మొత్తం 107 ఫిర్యాదులు స్వీకరించి, ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.
ఫిర్యాదుల వివరాలు:భూ / ఆస్తి వివాదాలు, నగదు లావాదేవీలు – 64భార్యాభర్తలు, కుటుంబ కలహాలు – 06వివిధ మోసాలు – 08మహిళా సంబంధిత నేరాలు – 05దొంగతనాలు – 06కొట్లాటలు – 02 ఇతర వివిధ సమస్యలు 16.ఈ కార్యక్రమంలో ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదుల పరిష్కారానికి సహకరించారు.

## కులంకార్డు అడ్డం పెట్టుకొని రచ్చ చేస్తున్న జోగి

### టిఎన్టియుసి.ఉపాధ్యక్షు లు పరుచూరి ప్రసాద్



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ
సిగ్గుందా జోగి రమేష్ నీకు అవసరం వచ్చినప్పుడు మాట్లాడితే బలహీన వర్గాల వాడ్ని, బలహీన వర్గాల వాడ్ని, అని మాటకు ముందు, మాటకు వెనుక కులం కార్డు వాడుకోవడానికికులాల మధ్య మతలా మధ్య ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడం వైస్సార్సీపీ పార్టీకి వెన్నతో పెట్టిన విద్యఆనాడు నువ్వు మంత్రిగా ఉన్నప్పుడు సాక్షాత్తు నిజాతి బిడ్డని,నీ కులం వాడు ముక్కు పచ్చలు ఆరని అమర్నాథ్ గౌడ్ని వాళ్ల అక్క జోలికి రావద్దు అన్నందుకు నోట్లో గుడ్డలు కుక్కి దారుణంగా వైస్సార్సీపీ రౌడీ లు చంపితే, ఆ ఒక్క ఒక్క మాట మాట్లాడని నువ్వు, నీకు బల హీన వర్గం అని చెప్పుకునే అర్హత ఉందాతోట చంద్రయ్య యాదవ్ ని,జై జగన్ అననందుకు గొంతు కోసి హత్య వైస్సార్సీపీ గుండాల చేసి చంపితే ఆ రోజు చంద్ర య్య బలహీన వర్గాల వాడు అని కనీసం ఒక్క మాట మాట్లాడని నీకు బలహీన వర్గాల పేరు చెప్పు కునే హక్కు ఉందా జోగి రమేష్ఈ రోజు నీ ఇంటి మీదకు వస్తే నేను బిసిని బలహీన వర్గాల వాడ్ని అంటు న్నావు, మరి ఆనాటి మాజీ ముఖ్యమంత్రి, అప్పటికే 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పరిపాల న చేసిన చంద్రబాబు నాయుడు ఇంటి మీదకు నువ్వు వెళ్లి నప్పుడు గుర్తు లేదా? నువ్వు బలహీన వర్గాల వాడివి అనినువ్వు మాట్లాడే వెధవ మాటలకు బీసీ సోదరులు సపోర్ట్ చేయాలా? నువ్వు మాట్లాడే ముందు అడిగావా బలహీన వర్గాల వాళ్లను నేను నోటికి వచ్చినట్లు మాట్లాడతా మీరు సపోర్ట్ చేయండి అని. నిన్ను ఎవరు సపోర్ట్ చేసే స్థితిలో లేరునువ్వు చేసిన పాపాలు నిన్ను వెంటా డు తున్నాయి. అనుభవించు జోగి రమేష్నెక్స్ట మేమే అని రప్ప రప్పఅంటేభయపడతామనుకున్నారా. గ్రౌండ్ లెవల్ లో రక్తం చెమట కార్చిన,కార్యకర్తల పార్టీ తెలుగుదేశం.లెక్క తప్పితే లెక్క చూపిస్తాం! అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద హెచ్చరించారు.

## బాల్య వివాహ రహిత సమాజ నిర్మాణానికి కృషిచేద్దాం

**- పిల్లల బంగారు భవిష్యత్తుకు చేయీచేయీ కలుపుదాం**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
బాల్య వివాహ రహిత జిల్లాగా ఎన్టీఆర్ జిల్లాను తీర్చిదిద్ది, ఆదర్శంగా నిలపడంలో ప్రతి ఒక్కరూ చేయీచేయీ కలపాలని, పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించేందుకు నిబద్ధతతో కృషిచేయాల్సిన అవసరముందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.వాసవ్య మహిళా మండలి (వీఎంఎం) – బాల్య వివాహ విముక్తి రథాన్ని కలెక్టర్ లక్ష్మీశ సోమవారం కలెక్టరేట్‌లో జెండా ఊపి ప్రారంభించారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సంతకం చేసి విస్తృత ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా వాసవ్య మహిళా మండలి ఓ మంచి కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. వసుధైవ కుటుంబంలో భాగమైన మనందరం బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించి, బాల్య వివాహాలు జరక్కుండా కలిసికట్టుగా కృషిచేయాల్సి ఉందన్నారు. చట్టాలను గౌరవిస్తూ, నిబంధనలు పాటిస్తూ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా గళమెత్తాల్సిన అవసరముందన్నారు. ఈ ప్రచార రథం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బాల్య వివాహాల దుష్పరిణామాలు, చట్టాలుపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. చైల్డ్ హెల్ప్‌లైన్ (1098), ఉమెన్ హెల్ప్‌లైన్ (181) కూడా అందుబాటులో ఉన్నాయని.. ఎవరైనా ఈ నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చన్నారు. ఈ ప్రచార రథం ద్వారా బాల్య వివాహాలపై అవగాహన కల్పించడంతో పాటు లక్ష మందికి పైగా ప్రజల నుంచి సంతకాలు సేకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ వాసవ్య మహిళా మండలి బృందానికి సూచించారు.కార్యక్రమంలో వాసవ్య మహిళా మండలి ప్రెసిడెంట్ డా. బి.కీర్తి, ప్రాజెక్టు డైరెక్టర్ రామానుజయ, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అధికారి రుక్సానా సుల్తానా బేగం, డీసీపీయూ ఎం.రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మాదకద్రవ్యాల పై అవగాహన

ప్రజాభూమి,లేపాక్షి :
మండల పరిధిలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావం పై ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు అధ్యక్షతన అవగాహన కార్యక్రమం జరిగింది. ప్రధానోపాధ్యాయులతోపాటు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సౌజన్య మాట్లాడుతూ, విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాలను సేవిస్తే శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతింటాయన్నారు. విద్యకు దూరమవుతారని హెచ్చరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి మత్తు పదార్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహిళా పోలీసు భార్గవి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సుస్థిర ఆర్థిక వృద్ధికి చేయూతగా ఆర్‌టీఐహెచ్

**- వినూత్న ఆలోచనలను ఆచరణలో పెట్టేందుకు కృషి**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ముఖ్యమంత్రి దార్శనికతకు ప్రతిరూపమైన ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదాన్ని సాకారం చేసేందుకు రతన్‌టాటా ఇన్నొవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్) అడుగులు వేస్తోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన ఇగ్నైట్ సెల్‌లో ఆర్‌టీఐహెచ్ ఆధ్వర్యంలో మూడు స్టార్టప్‌లు, రెండు ఎంఎస్ఎంఈలు తమ ఉత్పత్తులను ప్రదర్శించాయి. సింటాక్స్ లెన్స్, ఈటీ ఆర్గానిక్స్ తదితర సంస్థల ఉత్పత్తులను కలెక్టర్ లక్ష్మీశ పరిశీలించి.. పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన సహాయసహకారాలను పూర్తిస్థాయిలో అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఓ చిన్న ఆలోచన సరికొత్త ఆవిష్కరణకు, ఆపై విజయవంతమైన పరిశ్రమ స్థాపనకు కారణమవుతుందని.. రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ స్టార్టప్‌లకు సరికొత్త ప్రోత్సాహమిస్తోందన్నారు.

ఎనికేపాడులోని ఆర్‌టీఐహెచ్ స్పోక్ ద్వారా స్టార్టప్ లను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. విద్యాసంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంటూ యువతను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఎనిమిది వేల మందికిపైగా ఔత్సాహికులకు అవగాహన కల్పించామన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్, అగ్రిటెక్, హెల్త్ టెక్, ఫుడ్ టెక్, ఎడ్యూ టెక్ వంటి ఎమర్జింగ్ సాంకేతికతలను ప్రోత్సహించడమే కాకుండా ఆయా రంగాల్లో సుస్థిర ఉపాధి అవకాశాలను సొంతం చేసుకునేలా కృషిచేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.కార్యక్రమంలో ఆర్‌టీఐహెచ్ స్పోక్ బృంద సభ్యులు సీహెచ్ శ్రీనివాస్, ఇమ్మాన్యుయేల్ తదితరులు పాల్గొన్నారు.

## సత్వరం పార్కును క్లీన్ చేయండి

**– మాజీ ఇంచార్జ్ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు**



ప్రజాభూమి, వేంపల్లె
వేంపల్లి గ్రామపంచాయతీలో గల పార్కును యుద్ధ ప్రాతిపదికన క్లీన్ చేయాలని మాజీ ఇంచార్జ్ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు పంచాయతీ సిబ్బంది ని ఆదేశించారు. వాకర్లకు, క్రీడా కారులకు, వీక్షకులకు ఇబ్బందిగా ఉందని వేంపల్లి గ్రామ ప్రజలు సమస్యను వేంపల్లి మాజీ ఇన్చార్జి సర్పంచ్ ఆర్ శ్రీనివాసులు కి తెలియజేయడం తో ఆయన సోమవారం పార్క్ ను పరిశీలించారు. రోజు వందలాది మంది క్రీడల కోసం, వాకింగ్ కోసం, కుటుంబాలతో కలిసి వీక్షించేందుకు పార్క్ కు వస్తు ఉంటారని, అలాంటి పార్కు నందు అపరిశుభ్రంగా ఉందని, పార్కులో మరమ్మత్తులు చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని సిబ్బందికి తెలియజేశారు. 24 గంటల్లో అపరిశుభ్రంగా ఉన్న పార్కును శుభ్రపరచాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెంబర్ సునీల్, వైఎస్ఆర్సిపి నాయకులు దివాకర్, శీను తదితరులు పాల్గొన్నారు.

## బాల రావమ్మ మాఘ పౌర్ణమి తిరునాళ్లకు పటిష్ట పోలీస్ బందోబస్తు



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి, తోటపల్లి, కనసానపల్లి గ్రామాల్లో శ్రీ శ్రీ దుగ్గిరాల బాల రావమ్మ మాఘ పౌర్ణమి తిరునాళ్ల మహోత్సవం ఆదివారం భక్తుల అధిక హాజరుతో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నూజివీడు గ్రామీణ సీఐ రామకృష్ణ పర్యవేక్షణలో ఎస్సై శుభశేకర్ ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకొని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు పర్యవేక్షించారు. ఆలయ పరిసరాల్లో నిరంతర నిఘా ఏర్పాటు చేసి, శాంతిభద్రతలు పటిష్టంగా కొనసాగుతున్నాయని సీఐ రామకృష్ణ తెలిపారు.

## ప్రకృతి సేద్యం ఉత్పత్తులతో ఆరోగ్యం
### –ఎమ్మార్వో పీఎన్‌వీ ప్రసాద్



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ కూరగాయల స్టాల్‌ను సోమవారం తహసిల్దార్ పీఎన్‌వీ ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రకృతి సేద్య పద్ధతిలో పండించే కూరగాయలు రసాయనాల్లేని స్వచ్ఛమైన ఆహారమని తెలిపారు. ఇలాంటి ఉత్పత్తులు వినియోగించడంతో మనుషుల ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు దీర్ఘకాలిక వ్యాధుల ముప్పు తగ్గుతుందని అన్నారు. అలాగే ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులకు సాగు ఖర్చులు తగ్గి, మంచి ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజలు ప్రకృతి సేద్య ఉత్పత్తులను ప్రోత్సహించి, రైతులకు అండగా నిలవాలని ఎమ్మార్వో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎంఎంటి అల్పన్సా రాణి ఇంచార్జి లు మహాలక్ష్మయ్య, సత్యనారాయణ శ్రీనివాసురావు కాసులు ఐసిఆర్‌పి లు మరియు ఎమ్ ఆర్ ఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

రాజముద్రతో ముద్రించిన పట్టాదార్ పాస్ పుస్తకాల ద్వారా రైతులకు వారి భూములపై స్పష్టమైన హక్కులు కల్పిస్తున్నామని ఆగిరిపల్లి మండల తహసిల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్ తెలిపారు. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగానే సర్వే నంబర్లు, విస్తీర్ణం, పట్టాదారు పేరు, భూమి వివరాలు డిజిటల్ రూపంలో అందుబాటులోకి వస్తాయని, దీనివల్ల రైతులకు తమ భూ సమాచారం మరింత సులభంగా లభిస్తుందన్నారు. సోమవారం ఆగిరిపల్లి మండల పరిధిలోని పోతవరప్పాడు గ్రామంలో రాజముద్రతో ముద్రించిన పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోటకూర సాంబశివరావు, డిటి మరియన్న, ఆర్‌ఐ యూనస్, మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు కొల్లిపర సాంబశివరావు, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంలో మట్టి నమూనాలు సేకరణ



ప్రజా భూమి ప్రతినిధి–కామవరపుకోట

స్థానిక మహిళ సమైక్య సమావేశ ఆవరణం నందు కామవరపుకోట మండలంలో గల రైతు సేవ కేంద్ర సిబ్బందికి, మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి మట్టి నమూనాల సేకరణ పై మండల వ్యవసాయ అధికారి డి ముత్యాలరావు ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమము లో మండల వ్యవసాయ అధికారి వారు మాట్లాడుతూ మట్టినమూనాలు సేంద్రియ వ్యవసాయం సాగు చేస్తున్న ప్రతి రైతు పొలంలోనూ తప్పనిసరిగా సేకరించాలని తెలిపారు. మట్టినమూనాలు సేకరించి పరీక్షించుట ద్వారా భూమిలో పోషకాలు లభ్యత ఏ విధంగా ఉంది అనే విషయం తెలుసుకోవచ్చని తద్వారా భూమికి పోషకాలు అందించుట ద్వారా మొక్కలకు అందుతుందని తద్వారా నాణ్యమైన, కలుషితం కానీ దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. కామవరపుకోట మండలంలో మొత్తం 1254 మట్టి నమోనాలు సేకరించుటకు 16 రైతు సేవ కేంద్రాలలో ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సేవ కేంద్ర సిబ్బంది మరియు ప్రకృతి సేద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బాల రావమ్మ అమ్మవారి మాఘ పౌర్ణమి తిరునాళ్లు

- మూడు గ్రామాల్లో భక్తుల కోలాహలం – వైద్య శిబిరాలు
- సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షణ

ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండల పరిధిలోని ఆగిరిపల్లి, కనసానపల్లి, తోటపల్లి గ్రామాల్లో వెలసిన శ్రీ శ్రీ దుగ్గిరాల బాల రావమ్మ అమ్మ వారి మాఘ పౌర్ణమి తిరునాళ్లు భక్తుల కోలాహలంతో ఘనంగా ముగిశాయి. తిరునాళ్ల చివరి రోజు ఆదివారం ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో హాజరై పాలు పొంగలి నిర్వహించి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకోగా, అమ్మవారికి పంచామృత స్నపన, అలంకరణ, అష్టోత్తర శతనామావళి, సామూహిక కుంకుమ పూజలు శ్రద్ధాభక్తులతో నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి, మతాలకతీతంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి దర్శనం చేసుకుని దేవస్థాన కమిటీ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి అన్నప్రసాదం స్వీకరించారు. రాత్రి సమయంలో వృద్ధులు, పెద్దల కోసం ప్రత్యేకంగా అంకమ్మ తల్లి నాట్య కళా మండలి వారిచే “సత్య హరిచంద్ర” (వారణాసి



శీను) మరియు “దేవనర్తకి” నాటకాలు ప్రదర్శించగా భక్తులను విశేషంగా అలరించాయి. ఆగిరిపల్లి, కనసానపల్లి గ్రామాల్లో డాక్టర్ జగన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో, తోటపల్లి గ్రామంలో డాక్టర్ మంజులాదేవి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి భక్తులకు వైద్య సేవలు అందించగా, సిఎఫ్‌ఓ కేవీ అనురాధ పర్యవేక్షణలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి సిహెచ్ సాయి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. మూడు గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నూజివీడు గ్రామీణ సీఐ రామకృష్ణ పర్యవేక్షణలో ఆగిరిపల్లి ఎస్‌ఐ శుభశేఖర్ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించగా భక్తులు భారీగా తరలివచ్చినా ఎటువంటి అసౌకర్యం కలగకుండా అమ్మవారిని దర్శనం చేసుకుని వెనుదిరిగారు.

# గణపవారిగూడెం లో రాజముద్రతో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలు

ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా

“మీ భూమి – మీ హక్కు” కార్యక్రమం ద్వారా జిల్లాలో 77 వేల 500 రాజముద్రతో ముద్రించిన పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు అందించామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. లింగపాలెం మండలం గణపావారి గూడెం గ్రామంలో చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ తో కలిసి సోమవారం రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రీ సర్వే



అనంతరం సవరించిన భూ వివరాలు, (క్యూఆర్) కోడ్, రాజముద్రతో ముద్రించిన పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తున్నామన్నారు. రాజముద్రతో ముద్రించిన పట్టాదార్ పాస్ పుస్తకాల ద్వారా రైతులకు వారి భూమిపై వారికి స్పష్టమైన హక్కులు కల్పిస్తున్నామని, (క్యూఆర్) కోడ్‌ను స్కాన్ చేయగానే సర్వే నంబర్లు, విస్తీర్ణం, పట్టాదారు పేరు తదితర భూ వివరాలు డిజిటల్ రూపంలో కనిపిస్తాయని, దీనివల్ల రైతులకు తమ భూమి సమాచారం మరింత సులభంగా అందుబాటులో ఉంటుందన్నారు. చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ “మీ భూమి – మీ హక్కు” కార్యక్రమం ద్వారా . రీ–సర్వే అనంతరం రాజముద్రతో ముద్రించిన పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తున్నామన్నారు. రెండవ విడతలో ఈనెల 2వ తేదీ నుండి 9వ తేదీ వరకుక్ ఎంపిక చేసిన గ్రామాలలో పటాదారు పాస్‌బుక్కులు పంపిణీ జరుగుతుందని ఎమ్మెల్యే తెలియజేసారు. నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, తహసీల్దార్ నజీముల్లాషా, జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, వ్యవసాయ శాఖ ఏడి సుబ్బారావు, రెవిన్యూ అధికారులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## ఉచిత గ్యాస్ పథక లో స్టవ్లు పంపిణీ చేసిన శాసనసభ్యులు బాలరాజు

ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకంలో భాగంగా జీలుగుమిల్లి హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు చేతుల మీద ఉచిత గ్యాస్ లు హెచ్.పీ గ్యాస్ కార్యాలయం జీలుగుమిల్లి వద్ద పంపిణీ చేశారు. గతంలో ఈ పథకం కింద 100 పైగా కనెక్షన్ ఇవ్వగా ఈరోజు మరో 124 ఉచిత గ్యాస్ కనెక్షన్లు మండల వ్యాప్తంగా ఇచ్చారు. డీలర్ పైడా దుర్గ హెచ్.పీ గ్యాస్ పార్ట్నర్స్ నేలటూరి మోహన్ బట్టు



సుభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభకు భర్త డీలర్ పైడా దుర్గ జగదీష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చిర్రీ బాలరాజు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద గ్యాస్ కనెక్షన్ లేని వారికి కేంద్ర ప్రభుత్వం కూటమిప్రభుత్వం ఇస్తున్న ఉచిత గ్యాస్ ని మండలంలో నిరుపేదలు పేదలు అన్ని రకాల వర్గాల ఉపయోగించుకోవాలని అన్నారు. మన మండలం మన హెచ్.పీ గ్యాస్” అని మన మండలం లోని స్థానిక ఎమ్మెల్యేగా హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ కి అన్ని రకాలుగా అండదండలు ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు.

## వైభవంగా శ్రీ శుభగిరి శ్రీనివాస సత్సంగం 12వ వార్షికోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి గ్రామంలో శ్రీ శుభగిరి శ్రీనివాస సత్సంగం 12వ వార్షికోత్సవ వేడుకలు స్థానిక వేద శాస్త్ర పాఠశాల ప్రాంగణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మాఘ పౌర్ణమి పురస్కరించుకొని శ్రీ శుభగిరి స్వామి సామూహిక కల్యాణములు నిర్వహించగా, అనంతరం మేళతాళాలు, విద్యుత్ దీపాలంకరణలతో గ్రామోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా కూచిపూడి గురువు డివి భవాని నేతృత్వంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకోగా, కార్యక్రమాలను రత్నాకరం రామకృష్ణ దీక్షితులు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పడమర వీధి “గంగానమ్మ మహా జాతర “ కొర్ల బండి ఊరేగింపు

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు

పడమర వీధి గంగానమ్మ అమ్మవార్ల జాతర కొర్ల బండి ప్రారంభోత్సవం కార్యక్రమానికి నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్ జాన్ పెదబాబు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. మేళ తాళాలతో సుమారు 2000 మంది కళాకారులు 63 రకాల విన్యాసాలతో అమ్మవారి జాతరలో కొర్ల బండి ఊరేగింపు కొనసాగింది. ఈ సందర్భంగా జాతర కమిటీ అధ్యక్షులు చోడే బాలసుబ్రమణ్యం ( బాలు) మాట్లాడుతూ భక్తులందరూ కూడా అమల వారు పెట్టే అమ్మవారి బొట్టు వారి శిష్య బృందం 11 మంది సభ్యులతో తాడుకి ఇరువైపులా బొట్టు పెడతారని ఎవరూ కూడా దానిని దాటి ముందుకు రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా ఎస్పీ



కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఏలూరు పట్టణంలోని పడమర వీధిలో గంగమ్మ తల్లి కోరల బండి ఊరేగింపు సందర్భంగా భక్తులు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందు లు కలగ కుండా పోలీస్ శాఖ విస్తృత ఏర్పాట్లు చేశారు. పడమర వీధి కోర్లబండి ఊరేగింపు జరిగే ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడం జరిగింది. కొర్ల బండి ఊరేగింపును ప్రజలందరూ దర్శనం చేసుకునేలా చర్యలు తీసుకున్న ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం. లక్షల్లో పాల్గొన్న జనం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అమ్మవారి జాతర్ల కొర్లబండి ప్రజలందరి కోలాహలం మధ్య ఊరేగింపు కొనసాగుతుంది.

# కూటమీ ప్రభుత్వం మానవత్వంతో పని చేస్తుంది

### 59 మందికి 24.65 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మంత్రి రామానాయుడు.

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

రాష్ట్రంలో పేదలు, మధ్య తరగతి వర్గాల పట్ల కూటమి ప్రభుత్వం మానవత్వంతో పని చేస్తుందని, అందుకు నిదర్శనం వారం వారం క్రమం తప్పకుండా లక్షలాది రూపాయలు అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి సాయమేనని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లులోని ఆయన క్యాంపు కార్యాలయం వద్ద పాలకొల్లు నియోజకవర్గం లో 59 మందికి వైద్య సాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 24.65 లక్షల చెక్కులను, సీఎం చంద్రబాబు ఫోటోను కూటమి నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేద వర్గాల వైద్య ఖర్చులను భరించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయ నిధిని పునరుద్ధరించి పెద్ద ఎత్తున సాయం అందిస్తూ ఆదుకుంటున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో మేలు పొందిన ప్రతి ఒక్కరు మరో 10 మందికి మంచిని చెప్పాలని కోరారు. గత



ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూపాయి కూడా సాయం అందలేదన్నారు. ఒక్క పాలకొల్లు నియోజకవర్గంలోనే 20 నెలల కూటమి ప్రభుత్వంలో పది కోట్లకు పైగా సాయం అందించినట్లు మంత్రి రామానాయుడు చెప్పారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నాయని అటువంటి మంచి కూటమి ప్రభుత్వాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాగు నీటి సంఘ అధ్యక్షులు గొట్టుముక్కల సూర్య నారాయణ రాజు, బీజేపీ పట్టణ అధ్యక్షులు కొల్లి కొండ ప్రసాద్, దొరబాబు నియోజకవర్గానికి చెందిన కూటమి నాయకులు పాల్గొన్నారు.

### మూడు కోట్ల రూపాయల నిధులతో
# రోడ్డుకు శంకుస్థాపన చేసిన పోలవరం ఎమ్మెల్యే బాలరాజు

ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

టి.నర్సాపురం మండలం మక్కినవారిగూడెం నుంచి జీలుగుమిల్లి వరకు పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.3 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న రహదారి పనులకు సోమవారం పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి అధికారికంగా పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధిలో రహదారులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ముఖ్యంగా మక్కినవారిగూడెం, పరిసర గ్రామాల ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఈ రోడ్డు సమస్యతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, కూటమి ప్రభుత్వం హయాంలో ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు



చేయించడం జరిగిందని తెలిపారు.

ఈ రహదారి పూర్తయ్యాక మక్కినవారిగూడెం నుంచి జీలుగుమిల్లి వరకు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుందని, విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, వ్యాపారులు అందరికీ ఇది ఎంతో ఉపయోగకరంగా మారుతుందని ఎమ్మెల్యే అన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్లకు త్వరగా చేరుకునే అవకాశం ఏర్పడుతుందని, తద్వారా రైతులకు ఆర్థికంగా లాభం చేకూరుతుందని తెలిపారు.

అదేవిధంగా గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రహదారులు, త్రాగునీరు, విద్యుత్, ఆరోగ్యం వంటి రంగాల్లో నిరంతరంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రోడ్డు నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ప్రజల సౌకర్యం దృష్టిలో ఉంచుకుని ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు అడపా నాగరాజు, టీడీపీ మండల అధ్యక్షుడు నాయుడు రామకృష్ణ గౌడ్, కూటమి నాయకులు పిన్నమనేని మధు, రాఘవరాజు సురేష్, ఆలపాటి పాపారావు, సొసైటీ చైర్మన్ సత్యనారాయణ, మధు, మాలెంపాటి హరిబాబు, మాజీ జడ్పీటీసీ చలపతి రావు, జట్ల సత్యనారాయణతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వీబీ జీ ఆర్ఎంజీని వెంటనే రద్దు చేయాలి

ప్రజాభూమి ప్రతినిధి-చింతూరు.

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన బీవీ జీ ఆర్ఎంజీ రద్దు చేయాలని కోరుతూ చింతూరు మండలంలో గ్రామ సచివాలయాల వద్ద ఉపాధి హామీ కార్మికులు సిపిఎం చింతూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగినది.
సోమవారం నాడు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చింతూరు మండల వ్యాప్తంగా చింతూరు, కల్లేరు, చదలవాడ, ఏడుగురాళ్లపల్లి చిడుమూరు సచివాలయాల పరిధిలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ జిల్లా నాయకులు సీసం సురేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పోడియం లక్ష్మణ్, మల్లం సుబ్బమ్మ, మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి లేక పేదలు శ్రమ దోపిడీకి గురై కనీసం జీవనోపాధికి దూరమై ఇబ్బందులు పడుతుంటే వాము పక్షా పార్టీల పట్టుదలతో ఆనాటి యూపీఏ 1 కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తీసుకువచ్చిందని పథకం ద్వారా కూలీలు పేదలు తమ శ్రమకు తగిన ఫలితాన్ని డిమాండ్ చేసి గౌరవమైన కుటుంబ జీవితాన్ని జీవిస్తున్నారని పట్టణాలకు వలసల బోయి శ్రమ దోపిడీ మరియు అస్పృశ్యత అనేక దోపిడీలకు వ్యతిరేకంగా పేద ప్రజలకు న్యాయం చేసే ఉపాధి హామీ చట్టాన్ని మార్చి ఈనాడు కేంద్రం చట్టాన్ని నీరుగారుస్తూ రాష్ట్రాలపై భారాలు మోపుతుందని రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో వెనుకబడిన రాష్ట్రాలకు నిధులు కేటాయించకపోతే పేదలకు పని కల్పించే పరిస్థితి ఏర్పడుతుందని దీని ద్వారా పేదలు మళ్లీ వలస బాట పట్టి శ్రమదోపిడికి గురయ్యే రోజులు మొదలవుతాయని అన్నారు ఈనాడు కేంద్రంలోని బడ్జెట్ కూడా గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం మరియు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై వివక్షత కనిపిస్తుందని వ్యవసాయ ఆధారపడి జీవిస్తున్న పేదలకు సబ్సిడీలు లేకుండా రాయితీలను దూరం చేస్తూ దోపిడీకి అవకాశం కల్పించిందని తక్షణమే ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరపై స్పష్టత ప్రకటించాలని అలానే ఏజెన్సీ ప్రాంతంలోని అభివృద్ధికి నిధులు కేటాయించి వెనుకబడిన ప్రాంతాలకు అభివృద్ధి దిశగా ప్రణాళికల రూపొందించాలని అన్నారు ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన వీబీ జీ ఆర్ఎంజీ పథకాన్ని రద్దుచేసి ఉపాధి హామీ పథకం గా




కొనసాగించాలని రాష్ట్ర వాటాలతో సంబంధం లేకుండా కేంద్ర ప్రభుత్వమే 90% ఉపాధి హామీ గ్రాండ్స్ ద్వారా మిషనరీ లేకుండా మ్యాన్ పవర్‌కు మాత్రమే నిధులు కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని 125 రోజులు ఉపాధి కల్పిస్తున్నామని చెప్పడం ఉపాధి హామీ నిధులను తగ్గిస్తే ఎలా సాధ్యమ వుతుందని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు సవలం కన్నయ్య, మడకం చిన్నయ్య పట్రా రమేష్, ముర్రం పిడగయ్య కలుముల మల్లేష్ మరియు, సోడే రాగవయ్య రెడ్డి కమలమ్మ రాములమ్మ జోగమ్మ పోడియం జానీ, కారం మనోజ్, పాండు నాగార్జున తదితరులు పాల్గొన్నారు

## పేద విద్యార్థులకు మానవతా ఆర్థిక సహాయం




ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తాళ్లపూడి శాఖ ఆధ్వర్యంలో పది మంది విద్యార్థులకు లక్ష రూపాయలు విలువ గల చెక్కులు పంపిణీ చేశామని తాళ్లపూడి మానవత అధ్యక్షులు వెలుగు బంటి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ విద్యానిధికి బల్లిపాడు గ్రామానికి చెందిన దుగ్గిరాల సూర్యనారాయణ 12 లక్షల రూపాయల విరాళం అందించారు. ఈ సందర్భంగా సంస్థకు జిల్లా నిధి నుండి వచ్చిన లక్ష రూపాయలతో పదిమంది పేద విద్యార్థులకు చదువుకు ఫీజులు నిమిత్తం ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున చెక్కులు అందించామని అధ్యక్షులు తెలిపారు. అనంతరం దాత దుగ్గిరాల సూర్యనారాయణ దంపతులను మానవత సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కండెపు సూర్యనారాయణ ఉపాధ్యక్షులు వాసి బోయిన చంద్రయ్య, చెరుకు ఆంజనేయులు, అప్పన గుప్తా సనపల రాజశేఖర్, అంకం సురేష్ కుమార్, తుంపూడి నాగభూషణ గుప్తా తదితర సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## మధ్య సామాన్య తరగతి ప్రజలకు వెన్ను దన్ను బడ్జెట్ .

జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది.

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ మధ్య తరగతి , సామాన్య ప్రజలకు వెన్నుదన్నుగా ఆసరాగా నిలుస్తుందని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు పేర్కొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత, రైతులు మహిళలకు పెద్దపీట వేసి వారికి ప్రోత్సాహకాలు అందించే దిశగా బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.సామాన్యులకు సైతం ఐటీ రిటర్న్ ఫామ్ అందించే ప్రయత్నం ఈసారి కేంద్రం చేసిందని , వికసితభారత్ 2047 కోసం, వికసిత పంచాయితీ, మార్గంలో కేంద్రం పయనిస్తుందని ఇది మంచి శుభ పరిణామం అన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన జమాల్ ఖాన్

ప్రజా భూమి ప్రతినిధి-చింతూరు.

మండలంలోని కారం గూడెం గ్రామంలో సోమవారం కారం గూడెం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను చింతూరు తెలుగు దేశం మండల అధ్యక్షులు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రారంభించినారు. ముందుగా క్రికెట్ గ్రౌండ్ లో రిబ్బన్ కట్ చేసి జమాల్ ఖాన్ ప్రారంభించినారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ ఆదివాసీ యువకులు అన్నిరంగాల్లో నేడు ప్రతిభ కనబరుస్తున్నారని ముఖ్యశీగా మన్యం లో యువత క్రీడలపై మంచి ఆసక్తి కనబరుస్తున్నారని క్రీడలు ఆరోగ్యానికి ఎంతో దోహద



పడుతాయని నేడు అనారోగ్యం తొ ఎంతో మంది ఇబ్బందులు పడుతున్నారని ఆరోగ్యానికి మించిన ఐశ్వర్యం ప్రపంచం లో మరొకటి లేదని ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మనందరి కర్తవ్యమని ఈ సందర్భంగా అన్నారు. ఈ క్రీడలకు జమాల్ ఖాన్ తన ట్రస్టు ద్వారా 50 వేల రూపాయల మొదటి బహుమతిని ప్రకటించడం జరిగింది. ఇదే క్రమంలో అల్లిగూడెం గ్రామం లో బొరుగుంపు లొ ఒక వాలీబాల్ కిట్, పేగ గ్రామం లో ఒక క్రికెట్ కిట్, నర్సింగపేట లో వాలీబాల్ కిట్ లను క్రీడా కారులకు అందజేశారు. కార్యక్రమంలో దాసరి చిట్టిబాబు గ్రామ పెద్దలు కారం రత్తయ్య, కారం శంకరమ్మ, కారం దేసయ్య, కారం సుబ్బారావు, మడకం దేసయ్య, మార్కెట్ కమిటీ సభ్యుడు పసుపులేటి సాల్మన్ రాజు,సోడే శ్రీను,సొసైటీ అధ్యక్షుడు సరియాం చిట్టిబాబు,తదితరులు పాల్గొన్నారు.

## గోమ్ము కోయగూడెంలో ప్రారంభమైన మెగా వాలీబాల్ టోర్నమెంట్




ప్రజాభూమి ప్రతినిధి-గోమ్ము కోయగూడెం

గోమ్ము కోయగూడెం గ్రామంలో మెగా వాలీబాల్ టోర్నమెంట్ ఈరోజు ప్రారంభించడం జరిగింది. ఎటపాక మండల వ్యాప్తంగా ఉన్నటువంటి వాలీబాల్ టీమ్స్ సంబంధించిన యువత పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ ఎటపాక మండల అధ్యక్షులు మారాసు గంగాధర్ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ ఇటువంటి ఆటల పోటీలు మండల వ్యాప్తంగా ఎక్కువగా జరగాలని యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా ఉంటారని మందుకు మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా ఉండటానికి అవకాశం ఉంటుందని యువత గంజాయి పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.అలాగే ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు గుత్తా వెంకటేశ్వరరావు పిసా కమిటీ చైర్మన్ పొలమంచి సన్యాసిరావు , పెనుబల్లి సత్యనారాయణ , పెనుబల్లి సిద్ధార్థ పెనుబల్లి కళ్యాణ్ , నవీన్ ,పోడియం చిన్నబాబు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## టూరిజం కౌన్సిల్ జిల్లాస్థాయి కమిటీ సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

కోనసీమ ప్రాంతం ప్రకృతి రమణీయతకు పెట్టింది పేరని ఆ దిశగా కోనసీమ టూరిజం ప్లాన్‌లో హోటల్స్, రెసార్టులు, వాటర్ స్పోర్ట్స్ వంటి మౌలిక సదుపాయా ల అభివృద్ధి చేసేందుకు పెట్టుబడిదారులను ఆకర్షిం చడంలో పర్యాటక శాఖ కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు టూరిజం కౌన్సిల్ జిల్లా స్థాయి కమిటీ సమావేశం సభ్యులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించి పలు అభివృద్ధి, కార్యాచరణ ప్రణాళి కలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోనసీమ టూరిజం ప్లాన్‌లో పెట్టుబడిదారుల పాత్ర ఎంతో ముఖ్యమని,ఏపీ పాలసీ ప్రకారశీ అభివృద్ధికి కోనసీమ ప్రాంతం ఎంతో అనువైనదన్నారు. జిల్లాలో 5 ప్రధాన దేవాలయాలు టెంపుల్ టూరిజం ప్లానుకు ఫీజిబిలిటీ అధ్యయనాలు పూర్తి కాబడి ఈ నెలాఖరుకు డిపిఆర్లు సిద్ధమవు తాయన్నారు. పాసర్లపూడి గెస్ట్ హౌస్ నిర్వహణకు టెండర్లు పిలవాలన్నారు. హోమ్ ఇస్తే యాజమాన్యాలు డెవలపర్స్ తో అగ్రిమెంట్లు టూరిజం శాఖ మధ్యవర్తిత్వంతో కుదు ర్చుకోవాలన్నారు. కోనసీమ జిల్లాలో ఉన్న అన్ని లాకుల వద్ద డ్రాగన్ పడవల పోటీలు నిర్వహించేందుకు గల అవకాశాలపై అధ్యయనం



చేయాలని సూచించారు. ఇరిగేషన్ కాలువలు సమీపంలో ఉన్న కట్టడాలను గుర్తించి వాటి స్థితిగతుల నివేదిక రూపొందించి ఈ నెల 15వ తేదీలోగా సమ ర్పించాలన్నారు. వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద ఉన్న భూ ములను పర్యాటక హబ్బుగా తయారు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక శాఖలతో ఒప్పందం కుదిరిచ్చేందుకు చర్యలు చేపడతామన్నారు. రాజోలు మండలం రామరాజు లంక వద్ద 50 ఎక రాలు భూమికి మ్యాపు లు జియో కోఆర్డినేట్స్ తో సహా వివరాలు సేకరించి సీసీ ఎల్‌ఏ కు ఏపీ టూరిజంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు నివేదిక సమర్పించి అభి వృద్ధికి చర్యలు చేపడతామన్నారు. టెంపుల్ టూరిజం బీచ్ టూరిజం లాకుల వద్ద డ్రాగన్ పడవల పోటీలు ప్రకృతి సౌందర్యం రమణీ యతను ఆస్వాదించేందుకు వీలుగా టూరిజం అభివృద్ధికి చేప ట్టాల్సిన చర్యలు గూర్చి సమీక్షిం చారు.కోనసీమ జిల్లా టూరిజం అభివృద్ధికి ఆలయాలు, బీచ్‌లు, డ్రాగన్ పడవల పోటీలు, ప్రకృతి సౌందర్యం ప్రధాన ఆకర్షణ నిలుస్తుంద నడం లో ఎంత మాత్రం అతిశయోక్తి లేదన్నారు. ఏకీకృ తంగా అభివృద్ధి చేస్తే జిల్లా ఆర్థిక, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. 93 కి.మీ. తీర ప్రాంతాన్ని ఇన్వెస్టర్లకు అందించి,శుభ్రత, భద్రత, పార్కింగ్ సదుపా యాలు ఏర్పాటు చేసి సుండెస్ వ్యూస్ ప్రమోట్ చేయాలన్నారు. డ్రాగన్ పడవల పోటీలు లొల్ల లాకులు, గోదావరి డెల్టా వద్ద సంక్రాంతి, గోదావరి ట్రోఫీ పోటీలను ఇంట ర్నేషనల్ లెవెల్‌కు మార్చి లైవ్ స్ట్రీమింగ్ చేయాలన్నారు. ఆహ్లాదకర ప్రకృతి సౌందర్యంతో పాటుగా గోదావరి బ్యాక్ వాటర్స్, మడ అడ వులను విస్తృతంగా పెంచుతూ ప్రకృతి విప త్తులను తట్టుకునే దిశగా పటిష్ట మైన చర్యలను చేప ట్టాలన్నారు ఈ చర్యలతో కోనసీమ టూరిజం హబ్‌గా మారెందుకు అవకాశాలు వస్తాయన్నారు హోమ్ స్టే ల ద్వారా పూర్వపు వారసత్వ సంస్కృతి సాంప్రదాయ అనుభూతిని పర్యాటకులకు అందించేందుకు జిల్లా వ్యా ప్తంగా 23 హోమ్ స్టేలను గుర్తిం చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి, ఆర్డీవో పి శ్రీకర్, జిల్లా పర్యటక శాఖ అధికారి అన్వర్, జిల్లా అట వీశాఖ అధికారి ఎంవి ప్రసాద్ రావు, అయినవిల్లి ఈవో సత్య నారాయణ రాజు అప్పన్నపల్లి ఈవో రాంబాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ పరిధిలో సెక్షన్ 30 అమలు.

-రామచంద్రపురం డిఎస్పీ రఘువీర్

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం



రామచంద్రపురం సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నట్లుగా రామచంద్రపురం డిఎస్పీ బి.రఘువీర్ పేర్కొన్నారు.ఈమేరకు విషయాన్ని అయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈనల 1 వతేది నుండి 28 వతేదీ వరకు అమలులో ఉన్నట్లుగా పేర్కొన్నారు. రామచంద్రపురం సబ్ డివిజన్ పరిధిలో ఉన్న రామచంద్రపురం,ద్రాక్షారామ, పామర్రు, పోలీస్ స్టేషన్ల పరిధిలో గల ప్రాంతాలకు ఇది వర్తిస్తుందని వీటి ప్రకారం ముందస్తు అనుమతి లేకుండా ఎటువంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు జరపడానికి వీలు లేదని స్పష్టం చేశారు. అటువంటివి జరపడానికి రామచంద్రపురం పోలీసు సబ్ డివిజన్ డిఎస్పీ వద్ద ముందుగా అనుమతి పొందాలని సూచించారు.ఈ విషయాన్ని అందరూ గమనించి, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా తీసుకుంటున్న చర్యలకు ఎప్పటిలాగే అందరూ సహకరించాలని డిఎస్పీ విజ్ఞప్తి చేసారు.

## వికలాంగులకు ఉచితంగా ఆర్టిఫిషియల్ లింబ్స్ పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి



దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన వైజాగ్, తూర్పుగోదావరి జిల్లా, గుంటూరు, గద్వాల్ మరియు ప్రాంతాలకు చెందిన 9 మంది దివ్యాంగులకు ఉచితముగ ఆర్టిఫిషియల్ లింబ్స్ ఇచ్చుట కొరకు గన్నవరం లోనీ హీల్ సంస్థ సహకారంతో కొలతలు ఇప్పించడం జరిగింది. ప్రయాణ ఖర్చుల నిమిత్తం డాక్టర్ మూర్తి, గుడ్ కేర్ ఆశ్రమం వరలక్ష్మి, సహాయం అందించారు. ఈ కార్యక్రమం దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ టీం సభ్యులు ప్రత్తిపాటి నాగరాజు, వేమూలూరీ రాజకుమార్, వరకుమార, జోడాల వెంకటేశ్వరావు పాల్గొన్నారు. కృత్రిమ అవయవాలు కావలసిన దివ్యాంగులు తమ సంస్థ ను 9391089381 సంప్రదించినట్లయితే వారికి ఉచితముగ అందిస్తామని తెలియజేశారు

# టీడీపీ వర్గ విభేదాలకు వేదిక... వేగేశ్వరపురం ఎత్తి పోతలు

- జి.ఓ 41 అమలుకు చర్యలు తీసుకున్నాం ఈ.ఈ. గురవయ్య
- నిధులు కోసమేనా పదవులుపై కన్ను.
- స్వపార్టీ నుండే అధ్యక్షునికి సెగ, వ్యతిరేకత
- అధికార ఘనానికి తప్పని తలనొప్పి
- ఏ రైతు ఇబ్బంధింపడలేదు స్కీమ్ అధ్యక్షులు కె.రాంబాబు

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

తాళ్లపూడి మండలం లోని ఐదు గ్రామాల పంట పొలాలకు 25 సంవత్సరాలుగా నిర్విరామంగా సాగు నీరు అందిస్తూ, మధ్య, చిన్న, తరగతి రైతాంగానికి లబ్ది చేకూరేలా, నామ మాత్రపు ఫీజు నీటి తీరువా గా వసూలు చేస్తూ ఏ.పి.ఎస్..ఐ.డి.సి సహకారం తో రైతు సంఘం అధ్యక్షులు కైగాల రాంబాబు అద్వర్యంలో 25 సంవత్సరాలుగా సజావుగా సాగుతున్న వేగేశ్వరపురం ఎత్తిపోతల పథకం పై రాజకీయ క్రీ (నీ)డ పడి, విభేదాలకు విమర్శలకు తావిస్తోంది. విపక్షం కంటే స్వపక్షం లోని విభేదాలే వేగేశ్వరపురం ఎత్తిపోతల నిర్వహణ కు అడ్డంకిగా మారి, సాగు నీటి పంపిణీ ప్రశ్నార్థకంగా మారనున్న పరిస్థితులు నెలకొన్నాయి.


**చరిత్ర చుస్తే......**

ఏ.పి.ఎస్.ఐ.డి.సి పరిధి లోకి వచ్చే ఎత్తిపోతలను సంస్థ నిర్వహించ లేని స్థితి లో రాష్ట్ర వ్యాప్తంగా రైతు కమిటీ ల తో నిర్వహణకు శ్రీకారం చుట్టారు. అప్పటి ఎమ్మెల్యే పెండ్యాల వెంకట కృష్ణారావు సమక్షం లో టీడీపీ నాయకులు కైగాల రాంబాబు చేతికి నిర్వహణ పగ్గాలు అందించారు. దాదాపుగా 27 సంవత్సరాలుగా ఆయనే అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. ఇదే విషయం పై వైఎస్సార్, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు ఉన్న సమయం లో రాంబాబు ఆరోపణలు ఎదుర్కొన్నారు. అయినా నేటి వరకు నిర్వహణ కొనసాగుతూనే ఉంది. ప్రస్తుతం 3400 ఎకరాలకు మాత్రమే నీరు సరఫరా చేస్తూ 450 రు.లు నీటి తీరువా చేస్తున్నారు. వేగేశ్వరపురం, తిరుగుడుమెట్ట, బల్లిపాడు, పెద్దెవం, గ్రామాల పంటలకు నీరు అందుతుంది.

2004లో ప్రభుత్వం ఎత్తిపోతల పథకాల అభివృద్ధికి ఉచిత విద్యుత్ సహ అనేక విదాలుగా. ఈ ఎత్తిపోతల పథకాన్ని అభివృద్ధి చేసి రైతులను ఆదుకోవడం జరిగింది. ఎత్తిపోతల పథకం అధ్యక్షుడిగా కైగాల రాంబాబు అద్వర్యం లో రైతులకు సాగు నీరు ఇబ్బంది లేకుండా 630 కేవీ, 160 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. విద్యుత్‌కు అంతరాయం లేకుండా ప్రక్కిలంక నుండి వేగేశ్వరపురం ఎత్తిపోతల పథకం వరకు 11 కేవీ ప్రత్యేక విద్యుత్ లైన్ కూడా సొంత ఖర్చులతో ఏర్పాటు చేయడం, 320 కేవీ జనరేటర్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

**నిధులు కోసమే పదవులు పై కన్ను.**

అప్పటికి నడుపుకుంటు వస్తున్న ఈ పంప్ హౌస్ కు 2017 లో రూ.8.32 కోట్లతో పంప్ హౌస్ అభివృద్ధి పనులు, ఎత్తి పోతల పథకం ఆధునీకికరణ పనులు చేపట్టారు. ఇందులో భాగంగా నాలుగు కొత్త మోటార్లు ఏర్పాటు చేసారు. మెయిన్ కాలువను విస్తరించి 4.2



కిలోమేటర్లు కాంక్రీట్ పనులు పూర్తి చేసారు. నిరాటంకంగా సాగుతున్న ఈ స్కీమ్ కు కొత్తగా మరో 6 కోట్లతో అభివృద్ధి పనుల కోసం ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక టీడీపీ నాయకులు కొంతమంది ప్రతిపాదనలు కూడా పెట్టారు. కేవలం ఒక ట్రాన్స్ఫార్మర్, పంప్, మోటార్ కొత్తవి తీసుకుంటే నిరాటంకంగా నిర్వహణ సాగిపోతుందన్న ఈ పంప్ హౌస్ కోసం హఠాత్తుగా 6 కోట్ల ప్రతిపాదనలు చేయటం రాజకీయంగా నిధులు కైంకర్యం చేయటానికె వ్యూహమానన్న అనే చర్చ కూడా వినబడుతోంది. అందువల్లే టీడీపీ లోని ఒక వర్గం ఎత్తి పోతల నిర్వహణ పై కన్నేసి, వివాదాలకు వేదికగా మారుస్తున్నారన్న అధ్యక్ష పీఠం దక్కించు కోవలన్న చర్చ విన వస్తోంది. గతం లోని వైకాపా మాటేల వున్నా, ప్రస్తుతం స్వపార్టీ లోని ఓ వర్గమే స్కీమ్ నిర్వహణ పై పట్టుబడుతోంది.



పెద్ద రైతులే బకాయిల జాబితా లో ఉన్నది పెద్ద రైతులే

ఆయుకట్టులో ఉన్న పెద్ద రైతులు, నాయకులు ఆయుకట్టుకు నీటి తీరువాకట్టకుండా పెద్ద మొత్తంలో బకాయిలు ఉన్నదన్నది నగ్న సత్యం. సుమారు కోటీ రూపాయలకు పైగా రైతులు పన్ను బకాయిలున్నారు, కాగా వీటిలో పదవులు ఆశిస్తున్న నాయక ప్రముఖులు, వారి కుటుంబాలు కూడా ఉండడం విశేషం. అధికారం లో ఉన్న టీడీపీ కి చెందిన వారు సైతం, తమ బకాయిలు గత 28 ఏళ్లలో చెల్లించలేదన్నది నిర్వి వాదాంశం. కొత్త గా పదవి కోరుకునే వారికి బకాయిలు వుండకూడదన్న నియమం కూడా ఉంది.

41 జి.ఓ.తో పదవికి ఎసరు గత వైకాపా ప్రభుత్వం అమలు లోకి తీసుకువచ్జిన 41 జీవో ప్రకారం స్కీమ్ నిర్వహణ అధికారులకు అప్పగించాల్సి ఉండగా, వైకాపా ప్రభుత్వం లో కైగాల రాంబాబు కోర్టును ఆశ్రయించి స్టే పై నిర్వహణ కొనసాగించారు. టీడీపీ ఆదేశాలతో స్టే ని ఉపసంహరించు కోవటంతో స్కీమ్ నిర్వహణ అధ్యక్ష పీఠం విషయం లో ఆసక్తి పెరిగి, అధ్యక్ష పదవి చేజిక్కించు కోవాలని



టీడీపీ లో ఒక వర్గం, ఎన్డీయే కూటమి లోని జనసేన పాచికలు కదుల్చు తున్నాయి.

**రైతులకు ఏ అవసరాలున్నా కలవ వచ్చు ఈ.ఈ.గురవయ్య.**

ప్రస్తుత రైతు సంఘం అధ్యక్షులు కైగాల రాంబాబు జి.ఓ 41 పై కోర్టు లో స్టే ఉపసంహరించు కోవటం తో స్కీమ్ పై అన్ని హక్కులూ తమ పరిధిలోకి వచ్చాయని, ఇక పై కమిటీ లేనందున రైతులకు ఏ అవసరాలు వచ్చినా తమ సిబ్బంది ద్వారా తనతో సంప్రదించాలని ఏ.పి.ఎస్. ఐ.డి.సి ఈ.ఈ.గురవయ్య తెలిపారు. జి.ఓ 41 ను అమలు చేయాలని కొవ్వూరు ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చారని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు అమలు చేస్తామని ఏ.పి.ఎస్.ఐ.డి.సి ఈ.ఈ. దుర్గా గురవయ్య తెలిపారు.

**స్కీమ్ అధ్యక్ష పదవి జనసేనను కేటాయించాలి.**

రైతు సంఘం కమిటీ ని తొలగించి నందున ఎత్తి పోతల పథకం నిర్వహణ కు కొత్త కమిటీ అధ్యక్ష పదవి తమ జనసేన పార్టీ కి అవకాశం కల్పించాలని జనసేన పార్టీ నాయకులు తైలం పోసారవు, బాబ్జి లు కోరారు. నియోజకవర్గ ఇంచార్జి టివి రామారావు కి తమ కోరిక చెప్పినట్లు తెలిపారు.

**అయోమయంలో రైతులు**

వేగేశ్వరపురం ఎత్తిపోతల పథకం నిర్వహణ చాన్నాళ్లగా ఒక్కరే ఉన్నారని, కమిటీ మార్చలన్న విషయం అధికారుల్లో, నాయకుల్లో ఎలా ఉన్నప్పటికీ, రైతులల్లో అయోమయం నెలకొంది. అధికారులకు ఒక రకంగా తలనొప్పిగా తయారైంది. కాల్వ అధ్యక్ష పీఠం విషయం లో టీడీపీ పార్టీ రెండు గ్రూపులు గా ఉండి తీవ్ర ప్రయత్నాలు చేస్తుంటే, ఇది రాజకీయ వర్గాల్లో ఆశక్తిని రేపుతోంది. రైతుల్లో మాత్రం రాబోయే రోజుల్లో కాల్వ నిర్వహణ ఎలా ఉంటుందో, నీరు ఎలా వస్తుందో, ఆఫీసర్లు అందుబాటులో ఉంటారో లేదోనన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎత్తిపోతల పథకం నిర్వహణ పై సత్వర నిర్ణయాలు తీసుకునేందుకు అధికారులు తల మునకలు అవుతున్నారు.

**రైతులెవ్వరికి ఇబ్బంది కలిగించలేదు అధ్యక్షులు కైగాల రాంబాబు...**

స్కీమ్ నిర్వహణకు ఎన్ని కష్టాలు వచ్చినా, బకాయిలు వసూలు కాకున్నా, రైతుకు ఎప్పుడుకూడా సాగు నీరు పంపిణీ కి ఇబ్బంది కలగనివ్వలేదని, ఈ.ఈ. తనకు ఏ నోటీస్ అందలేదని ప్రస్తుత అధ్యక్షులు కైగాల రాంబాబు అన్నారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

మంగళవారం 03 ఫిబ్రవరి 2025


## ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి -జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్ స్వీకరించారు. అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఇంచార్జి డిఆర్ఓ రామ్మోహన్, ఆర్డీఓలు కేశవనాయుడు, ఏబీవీఎస్పి శ్రీనివాస్, వసంతబాబు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, మల్లికార్జున, ఆనంద్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 525 అర్జీలను జిల్లా ఇంచార్జి కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. నాణ్యతగా అర్జీలను సకాలంలో పరిష్కరించాలన్నారు. రీఓపెన్ అయిన అర్జీలను గడువు తీరకముందే పరిష్కరించాలన్నారు. అర్జీదారులతో అధికారులు స్వయంగా, మంచిగా మాట్లాడాలన్నారు. పిజిఆర్ఎస్ కు సంబంధించి బియాండ్ ఎస్ఎల్ఏలు పెండింగ్ ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. గడువు తీరిన అర్జీలను ఎలాంటి పెండింగ్ ఉంచరాదన్నారు. యూనిఫైడ్ పబ్లిక్ సర్వే, అక్షర ఆంధ్ర సర్వేని చేపట్టాలని, జిల్లా వెనుకబడకుండా సర్వేపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ సారించాలన్నారు. ఫిబ్రవరి నెలలో పంపిణీ చేసే పట్టాదారు పాసుపుస్తకాలు 5,681 చేయాల్సి ఉంటే 5,174 వచ్చాయని, వాటిని షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు నిర్వహించి పంపిణీ చేయాలన్నారు. ఇవ్వలేని వారికి ఎందుకు ఇవ్వలేకపోతున్నామో ఖచ్చితంగా తెలపాలన్నారు. ఎవరికి రాలేదో వారికి వచ్చే నెల ఇచ్చే అవకాశం ఉంటుందని, అప్పుడు గ్రామ సభలు పెట్టి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి తిమ్మప్ప, జిల్లా వ్యవసాయ అధికారి రవి, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, హౌసింగ్ పిడి శైలజ, సిపిఓ అశోక్ కుమార్, డిపిఓ నాగరాజునాయుడు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, ఎల్డిఎం నరేష్ రెడ్డి, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, డిసిఓ అరుణకుమారి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డ్వామా పిడి సలీమ్ భాష, డీఈవో ప్రసాద్ బాబు, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస్ యాదవ్, ఎస్సి కార్పొరేషన్ ఈడి కుముద, జిల్లా రిజిస్టర్ భార్గవ్, పీఆర్ ఎస్ఈ సుబ్బరాయుడు, చేనేత జౌళి శాఖ ఎడి వరప్రసాద్, సర్వే ఏడి రూప్ల నాయక్, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు రియాజుద్దీన్, వసంతలత, యుగేశ్వరిదేవి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కానిస్టేబుల్ మారుతీ కుమార్ ను వెంటనే విదులనుంచి తోలగించి అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపిచాలి.

### ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినఆంధ్రప్రదేశ్ మహిళా సామాఖ్య అనంతపురం జిల్లా కార్యదర్శి పధ్మావతి

ప్రజాభూమి, పుట్లూరు.



నిన్నటి రోజున పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేసుకొని అనంతపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పోందుతున్న అరకటి వేముల గ్రామానికి చెందినటువంటి అశ్వర్థమ్మ సరస్వతి ని



అనంతపురం జిల్లా మహిళా సమైక్య సమితి సభ్యులు పరామర్శించడం జరిగినది. ఈ సందర్భంగా మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి మాట్లాడుతూ అనం తపురం జిల్లా పుట్లూరు మండలం అరకట వేముల గ్రామానికి చెందిన అశ్వర్థమ్మ సరస్వతీ అనే మహిళ మూడు రోజుల క్రితం పుట్లూరు మండలం అరకటివేముల గ్రామంలో లైంగిక దాడికి గురి కావడంతో ఈ విషయాన్ని జీర్ణించుకోలేక నిన్నటి రోజున సాయంత్రం ఆత్మహత్య ప్రయత్నం చేసుకోవడం చాలా బాధాకరమైన సంఘటన కానిస్టేబుల్ మారుతి కుమార్ లైంగిక దాడిని మహిళా సమాఖ్య అనంతపురం జిల్లా సమితి తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం ఈ దాడికి పాల్పడినటువంటి కానిస్టేబుల్ మారుతి కుమారుని వెంటనే విధుల నుంచి తొలగించి అరెస్టు చేసి రిమాండ్ కు పంపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా మహిళా సమైక్య సింగనమల నియోజకవర్గ కార్యదర్శి లక్ష్మీదేవి గారు మాట్లాడుతూ బాధితురాలు అస్వర్తమ్మ సరస్వతికి న్యాయం జరగకపోతే అన్ని మహిళా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనకు చేపడుతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బుక్రాయసముద్రం మండల కార్యదర్శి అజేబి మహిళా సమైక్య నాయకురాలు రామేజీ, యశోద, సాహినా, హసీనా, ప్రమీల, చెన్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయండి

### -పీ.డీ.ఎస్.యూ.జిల్లా అధ్యక్షులు బాబావలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాయలసీమ విద్యార్థుల, యువజనల విద్య ఉపాధి హక్కులకై ఉద్యమించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీ.డీ.ఎస్ .యూ) జిల్లా అధ్యక్షులు బాబావలి పిలుపునిచ్చారు. హిందూపురం పట్టణంలో ఇందిరిపార్క్ లో సోమవారం ఈ మేరకు కరపత్రాలను విడుదల చేశారు. ఈ బాబావలి మాట్లాడుతూ, ఈ నెల 4వ తేదీ కడప నగరంలో యుటిఎఫ్ భవన్ లో జరిగే రాయలసీమ ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయాలని కోరారు. తరతరాలుగా రాయలసీమ తీవ్ర కరువులకు గురవుతూనే ఉందన్నారు. దీనికి కారణం రాయలసీమ ప్రజలు వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి అన్ని రంగాల్లో వెనుకబాటు గురవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. 78 ఏళ్ల స్వాతంత్ర్యంలో 43 సంవత్సరాలు రాయలసీమ నాయకులే పరిపాలన సాగించారన్నారు. అయినా రాయలసీమ ప్రాంతం కరువు కాటకాలకు శాశ్వత పరిష్కారం చూపలేదన్నారు. శ్రీభాగ్ ఒప్పందాన్ని అమలు చేయాలన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో 3267 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటే రాయలసీమ జిల్లాల్లో 1311 మంది విద్యార్థుల ఆత్మహత్యలు చేసుకోవడం జరిగిందన్నారు. కరువు మూలంగా చదువుకున్న నిరుద్యోగ యువత పనులు లేక వారి శక్తి సామర్థ్యాలు నిర్వీర్యమైపోయాయని పేర్కొన్నారు. రాయలసీమ విద్యార్థి, యువజన విద్య ఉపాధి హక్కులకై రాయలసీమ ప్రాంతంలో విద్యాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేయాలని, సాంకేతిక విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రాయలసీమలో ఉన్న ఒక్కొక్క యూనివర్సిటీకి రూ. 200 కోట్ల నిధులు కేటాయించాలని, కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి తోడు విభజన హామీల అమలు చేయాలని, రాయలసీమ హక్కుల కోసం రాయలసీమ సమగ్రాభివృద్ధికై లక్ష కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ రాయలసీమ ప్రాంతీయ సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సదస్సుకు రాయలసీమ జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు అనుదీప్, నజీర్, భరత్, శశి, ప్రణీత్, అక్షయ్ కుమార్, పార్థు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలు విజయవంతం

### -కృతజ్ఞతలు తెలిపిన ఆలయ చైర్మన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలో ప్రసిద్ధిగాంచిన పేట వెంకటరమణ స్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతమైనట్లు ఆలయ కమిటీ చైర్మన్ భగీరథ నవీన్ తెలిపారు. ప్రధానంగా జరిగిన బ్రహ్మ రథోత్సవానికి వేలాదిమందిగా భక్తులు తరలిరాగా పోలీస్ అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఇలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి, అన్ని శాఖల అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇందులో భాగంగా సోమవారం హిందూపురం డిఎస్పీ మహేష్ ను కలిసి కృతజ్ఞతలు తో పాటు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## సిరివరం భాస్కర మృతి వైకాపాకు తీరని లోటు

వైకాపా నేత వేణు రెడ్డి.



ప్రజాభూమి, లేపాక్షి : మండల పరిధిలోని సిరి వరం గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్ గౌడ్ మృతి వైకాపాకు తీరనిలోటని నియోజకవర్గ నేత వేణు రెడ్డి పేర్కొన్నారు. సిరి వరం భాస్కర్ ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే వేణు రెడ్డి సిరివరం గ్రామానికి చేరుకుని భాస్కర్ మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబానికి అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఆయన వెంట కౌన్సిలర్ నాగరాజు, రాష్ట్ర మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శి కట్ల భాష, వార్డు ఇన్చార్జీలు నాగరాజు, జయచంద్ర, నాయకులు శేషాద్రి గౌడ్, నవీన్, మురళి, శ్రీరాములు, రవితేజ తదితరులు ఉన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీపై 'వికసిత 'దాడి

### - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి డి. పెద్దయ్య.

ప్రజాభూమి, పుట్లూరు.



ఉపాధి కూలీలకు నష్టం చేసే ఈ బి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేసి, పాత చట్టాన్ని కొనసాగించాలని ఫిబ్రవరి 1 నుంచి 8 వరకు సిపిఐ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం, ఆధ్వర్యంలో గ్రామాలలో ప్రచార ఆందోళన భాగంగా పుట్లూరు మండలంలోని చింతకుంట గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాలని కరపత్రా పంచుతూ ప్రచారం మండల సహాయ కార్యదర్శి బాలు అధ్యక్షతన చేపట్టడం జరిగినది. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూ! భారతదేశ చరిత్రలో గ్రామీణ కష్టజీవుల బతుకులకు ఎంతో మేలు చేసిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి ఒక చరిత్రక సందిగ్ధంలో పడేసింది. దేశభధాలుగా కమ్యూనిస్టు పార్టీలు వ్యవసాయ కార్మిక సంఘాలు పోరాటాలతో "పనైనా చూపండి- తిండైనా పెట్టండి " అనే నినాదంతో పోరాటాలు చేసిన సందర్భంగా 2004లో వామపక్ష పార్టీల భాగస్వామ్యంతో అధికారంలోకి వచ్చిన యూపీఏ ప్రభుత్వం గ్రామీణ పేదల వలసలు వెళ్లకుండా, ఉన్న గ్రామాలలోని పనులు కల్పించాలని పార్లమెంటులో వామపక్ష పార్టీలు ఎంపీలు కృషితో ఈపీఎఫ్ ప్రభుత్వం జాతీయ సలహా మండలి ఏర్పాటు చేసి గ్రామీణ ఉపాధి చట్టం ముసాయిదాను రూపొందించమని కోరింది. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ నివేదించడంతో అందులో అనేకమంది ప్రముఖులు, పార్లమెంట్ సభ్యులు ఐఏఎస్ లో అధికారులతో ఈ చట్టాన్ని సమగ్రంగా చర్చించి స్వల్ప మార్పు చేసి చట్టాన్ని రూపొందించిన తర్వాత ఒక పబ్లిక్ డాక్యుమెంట్ గా పెట్టి ప్రజలు మేధావులు రాజకీయ పార్టీలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, ఇతర ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు సలహాలు తీసుకొని పార్లమెంట్లో గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఇలాంటి మహత్తరమైన చట్టాన్ని మోడీ ప్రభుత్వం కనుమరుగు చేసింది. రాష్ట్రాలు 40 శాతం నిధులు కేటాయిస్తే తరువాత కేంద్రం 60% నిధులు మంజూరు చేస్తుంది. పాత చట్టంలో 90 శాతం నిధులు కేంద్రం భరించేది. పైగా ఎంత మొత్తంలో నిధులు ఇవ్వాలన్నది, ఎంతమంది పనులు కల్పించాలని కోరారు. ఇప్పుడు అలా కాదు. ఉదాహరణకి ఒక రాష్ట్రం తన దగ్గర నిధులు కొరత ఉన్న కారణంగా, తాను కల్పించాల్సిన 40 రూపాయలకు బదులు 20 రూపాయలు మాత్రమే అందించగలిగితే, కేంద్రం ఇచ్చేది కూడా వెంటనే 30 రూపాయలకు తగ్గిస్తుంది. అంటే సగానికి సగం ఎగిరిపోయింది అన్నమాట పథకాన్ని పూర్తిగా దెబ్బతీస్తుంది. కావున కేంద్రం కొత్త గా తీసుకొచ్చిన వి.బి జి రాంజీ చట్టాన్ని రద్దుచేసి కొనసాగించాలని సిపిఐ పార్టీ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిస్తూ కరపత్రాలు గ్రామాలలో పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు, పెద్దన్న, దేవరాజు, సూరి, పులి, ఓబయ్య, నాగ ముని, రామ తులసి, చిన్నక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ పటిష్టతే అందరి లక్ష్యం

### -సమైక్యతతో ముందుకెళదాం ముందుకెళదాం -వైకాపా నేతలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్


వైకాపా బలోపేతమే పార్టీ నాయకులు, కార్యకర్తల ముందు ఉన్న లక్ష్యమని వైకాపా నేతలు పేర్కొన్నారు. పార్టీ పటిష్టత కోసం ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో కృషి చేద్దామని పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణురెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంస్థాగత కమిటీ ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ కమిటీల రాష్ట్ర కార్యనిర్వహణ బాధ్యులు వజ్ర భాస్కర్ రెడ్డి, హిందూపురం నియోజకవర్గ పరిశీలకులు ఫయాజ్ భాష, నియోజకవర్గ ఇంచార్జ్ దీపికా వేణు రెడ్డి, మధుమతి రెడ్డి మాట్లాడుతూ, నాయకులు,షకార్యకర్తలు సమన్వయంతో ఎలాంటి లోపాలు



లేకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో గ్రామ కమిటీలను పటిష్టంగా, త్వరితగతిన ఏర్పాటు చేసేలా స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు.లిప్రతి స్థాయి నాయకులు, కార్యకర్తలు గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అందరికీ సరైన స్థానం లభించేలా, ప్రతి ఒక్కరి కృషి గుర్తింపు పొందేలా, పార్టీకి గట్టి పునాది వేసి భవిష్యత్తు విజయాలకు మార్గం సుగమం చేసేలా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లే ముందే ఈ కమిటీలను పక్కాగా ఏర్పాటు చేసుకుంటే పరస్పర సమన్వయం మరింత మెరుగవడమే కాకుండా, ఏదైనా సమస్య ఎదురైనప్పుడు సమిష్టిగా పోరాడేందుకు ఎంతో అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. కమిటీల ఏర్పాటు ప్రక్రియలో ప్రతి ఒక్కరూ సంపూర్ణ సహకారం అందించి త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ ప్రక్రియను పూర్తి చేయడంలో రాష్ట్రంలోనే హిందూపురం ముందుండేలా ప్రణాళిక రూపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ అనుబంధ విభాగ నాయకులు, పార్టీ ప్రజాప్రతినిధులు, మండల కన్వీనర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భారత బడ్జెట్ 2026-27 వికసిత్ బడ్జెట్ -బిజెపి నాయకులు

ప్రజా భూమి, ఎన్ పి కుంట




కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భారత బడ్జెట్ 2026- 27 వికసిత బడ్జెట్ అని బిజెపి నాయకులు తెలిపారు ఈ సందర్భంగా వారు మోడీ, నిర్మలా సీతారామన్, కి ధన్యవాదాలు తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారత ఆర్థిక మంత్రివర్యులు శ్రీమతి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్రబడ్జెట్ - 2026-27 పై నంబులపూలకుంట మండలం కేంద్రంలో ఎన్డీయే కూటమి నాయకుల ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి నాయకులు జిల్లా కో-కన్వీనర్ షేక్ సమివుల్లా జిల్లా ఉపాధ్యక్షులు కసెట్టి రామ్మోహన్ మాట్లాడుతూ ఈ బడ్జెట్ ఉత్పత్తి, రక్షణ, విద్య, వైద్యం, తయారీ రంగాలకు, మధ్యతరగతి, నిమ్న వర్గాల ప్రజలకు, వ్యవసాయ రంగానికి, ఉద్యగ కల్పన లాంటి అన్ని రంగాలకు ప్రోత్సాహకాలు ఇచ్చే విధంగా రూపకల్పన చేయబడిందని అన్నారు. తాత్కాలిక ప్రయోజనాలకు/ఆర్భాటాలకు కాకుండా దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరే విధంగా ఈ బడ్జెట్ ఉందని, ఇది పూర్తిగా వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనకు బాటలు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కసెట్టి రామ్మోహన్ , మండల మాజీ ప్రధాన కార్యదర్శి నాగార్జున , మైనారిటీ మోర్చా మాజీ మండల అధ్యక్షుడు షేక్ ఇంతియాజ్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మొగల్ షమీవుల్ల , మైనారిటీ నాయకులు తాజుద్దీన్, షేక్ షబ్బీర్, షేక్ హనీఫా, ఎన్డీయే నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి లో కంచి సముద్రం రహదారిని విస్తరించాలి

### ఎమ్మార్వో కార్యాలయంలో సిపిఐ నాయకులు వినతి

ప్రజా భూమి, లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షి లో నిరంతరం రద్దీగా ఉండే కంచి సముద్రం రహదారిని విస్తరించాలని సిపిఐ మండల కార్యదర్శి గౌతమ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి గౌతం కుమార్, సీనియర్ సిపిఐ నాయకులు శివప్ప మాట్లాడుతూ, దాదాపు ఐదారు సంవత్సరాల క్రితమే కంచి సముద్రం రహదారిని విస్తరించాలని జాతీయ రహదారి అధికారులు కొన్ని ఇళ్లను కూడా తీసివేయడం జరిగిందన్నారు. అయితే రహదారిని మాత్రం వెడల్పు చేయలేదన్నారు. రహదారి ఇరుగ్గా ఉండడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. భారీ వాహనాలు ఎదురుగా వస్తే గంటల తరబడి రహదారిలో ట్రాఫిక్ నిలిచిపోవడం జరుగుతోందన్నారు. ఈ విషయంపై పలుమార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఒకవేళ రహదారి విస్తరణలో భాగంగా ఇళ్ళు పోతే అందుకు అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా సంబంధిత శాఖ చేయాల్సి ఉందన్నారు. శని, ఆదివారాల్లో ఇతర ప్రాంతాల నుండి వచ్చే వందలాది వాహనాలు ఈ రహదారి గుండా ఆలయ తూర్పు ద్వారం వైపు వెళ్లడం జరుగుతోందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు త్వరితగతిన రహదారిని విస్తరించాలని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు నారాయణరెడ్డి, సుమన్, మూర్తి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ ను త్రిప్పి కొడదాం దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం.. సిఐటియు/రైతు సంఘం, చేనేత కార్మిక సంఘం

ప్రజాభూమి, ధర్మవరం

దేశ వ్యాప్త సమ్మెకు సంబంధించి సోమవారం ధర్మవరంలోని సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సమ్మె ప్రిపరేషన్ సమావేశంలో కార్మిక సంఘాల నాయకులను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అయూబ్ ఖాన్, రైతు సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు, ఎస్.హెచ్.బాషా, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి శేషంపల్లి మారుతి, మాట్లాడుతూ.. లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా పోరాడాలని అఖిలపక్ష ట్రేడ్ యూనియన్లు 2026 ఫిబ్రవరి 12న సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, కార్పొరేట్లకు అమ్ముడుపోయిందన్నారు. మన రాష్ట్రంలోని, టిడిపి, జనసేన, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలు, పార్లమెంట్లో లేబర్ కోడ్లకు అనుకూలంగా ఓటువేశాయన్నారు. ఇప్పుడు లేబర్ కోడ్ లు అమలు చేయడానికి కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనుకాడడం లేదన్నారు. కార్మిక వర్గాన్ని మరింతగా దోచుకోవడానికి, ఇప్పుడున్న కార్మిక చట్టాలు అడ్డుగా ఉన్నాయనేది వారి విధానం, కార్మిక వర్గానికి ఇప్పుడు ఉన్న హక్కులను కూడా తొలగించడమే, లేబర్ కోడ్ల సారాంశం, ఇప్పటివరకు కార్మిక చట్టంలో ఉన్న సారాన్ని పిండి, వదిలిన పిప్పే ఈలేబర్ కోడ్ లన్నారు. కనుక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కార్మికులు, కర్షకులు, రైతులు, దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ, సమ్మెకు సంబంధించిన కరపత్రాలను,బుక్ లెట్స్ ను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జె,వి,రమణ, ఎల్,ఆదినారాయణ, ట్రాన్స్పోర్ట్ రంగం నాయకులు ఎస్,రఫీ, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సరస్వతి, చంద్రకళ, విజయ, దీనా, అరుణ, నూర్జహాన్, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు మేకల బాబు, ముకుంద, ఓబులేసు, ప్రసాద్, సూరి, తదితరలు కార్మికులు పాల్గొన్నారు

## వైకాపానేత మృతికి సంతాపం తెలిపిన మండల నేతలు

ప్రజా భూమి, లేపాక్షి



లేపాక్షి మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు బాబు తండ్రి అంజయ్య సోమవారం మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే లేపాక్షి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ నిసార్ అహ్మద్ సీనియర్ నేతలు శేషాద్రి రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు తిప్పన్నలు మృతిని ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కన్వీనర్ మాట్లాడుతూ, నాయన పల్లి పంచాయతీ పరిధిలో వైకాపా అభివృద్ధికి ఆయన నిరంతరం కృషి చేశారన్నారు. అతని మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ నాయకులు అన్సార్, సిటీ వింగ్ మూర్తి, విజయ్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలి

## - దీనికోసం ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ తీర్మానం చేయాలి : డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, అన్వర్

ప్రజాభూమి పోరుమామిళ్ల :



వికసితభారత్ గ్యారెంటీ రోజ్గార్ అజీవిక మిషన్ గ్రామీణ పథకాన్ని రద్దు చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా పునరుద్ధరించాలని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతిదీ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్వర్ లు డిమాండ్ చేశారు. సోమవారం పోరుమామిళ్లలో మీడియా సమావేశంలో తులసిరెడ్డి , అన్వర్ లు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఒక విప్లవాత్మకమైన, చరిత్రా త్మకమైన పథకం అన్నారు. ఈ పథకం కాంగ్రెస్ పార్టీ మానస పుత్రిక.శ్రీమతి సోనియా గాంధీ మార్గదర్శకత్వంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా కాంగ్రెస్ నేతృత్వంలో యూపీఏ ప్రభుత్వం 2005లో ఈ చట్టాన్ని చేసిందన్నారు. ఈ పథకానికి ఆంధ్రప్రదేశ్ కు తల్లి బిడ్డల పేగు బంధం ఉందన్నారు. 2006 ఫిబ్రవరి 2వ తేదీన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో,ఉమ్మడి అనంతపురం జిల్లాలో, సింగనమల నియోజకవర్గం లో, సింగనమల మండలంలో బండ్లపల్లి గ్రామంలో డాక్టర్ మన్మోహన్ సింగ్,సోనియా గాంధీ, స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమక్షంలో ఈ పథకం ప్రారంభించబడిందన్నారు. ఉపాధి హామీ పథకం పల్లె ప్రజల పాశుపతాస్త్రం.గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు,నగరాలకు వలసలు నివారించి గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధిని కల్పించి, గ్రామీణ పేదరికం పూర్తిగా పారద్రోలాలని గ్రామీణులకు పనిచేసే హక్కు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించింది.ఈ పథకం అమలులోకి వచ్చిన తర్వాత చాలా మేరకు గ్రామీణ ప్రాంతాల నుండి వలసలు తగ్గిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వాల మీద ఆర్థిక భారం లేకుండా కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్రప్రభుత్వం 10 శాతం నిధులు భరించే విధంగా ఈ పథకానికి రూపకల్పన జరిగింది.మొత్తం ఖర్చులో 60 శాతం కూలీలకు,40 శాతం అభివృద్ధి పనులకు ఖర్చు చేసే విధంగా పథకానికి రూపకల్పన జరిగింది.గత 19 సంవత్సరాలలో గ్రామీణులకు ఉపాధి కల్పించడమే కాకుండా, గ్రామీణ ప్రాంతాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఈ పథకం ద్వారా చేపట్టడం జరిగింది.మహాత్మా గాంధీ దేశ స్వరాజ్యం తో పాటు గ్రామ స్వరాజ్యాన్ని కలలుగన్నారు. భారతదేశపు ఆత్మ గ్రామాలలో నివసిస్తుంది అన్నారు. గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుందన్నారు. ఈ ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంతాలకు కాబట్టి ఈ పథకానికి జాతిపిత పేరుతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అని పేరు పెట్టడం జరిగింది. దురదృష్టవశాత్తు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 2025 డిసెంబర్లో ఈ పథకం పేరు మార్చడమే కాకుండా,కేంద్ర నిధుల వాటాను 90 శాతం నుండి 60 శాతానికి తగ్గించింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అన్న పేరు తొలగించి వికసిత భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ అనే పేరు పెట్టింది. కేంద్ర ప్రభుత్వ వాటాను 90 శాతం నుండి 60 శాతానికి తగ్గించింది.మహాత్మా గాంధీ పేరు తొలగించడం ఒక చారిత్రిక తప్పిదం.ఇది జాతిపితకు అవమానం.అంటే మొత్తం జాతికే అవమానం అని అన్నారు. నిధులలో కేంద్రమోడీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుంది. అందుకోసమే కొత్త పథకాన్ని రద్దుచేసి పాత పథ కమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతథంగా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పథకాన్ని రద్దు చేస్తూ పాత పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పీరా, సోహెల్, అశోక్ రెడ్డి,అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న,చిన్నకోట నాగరాజు, నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ముంబై పర్యటనలో స్టార్టప్ మీటింగ్‌లో డి.వి. శశికాంత్ రెడ్డి పాల్గొనడం -- కంపెనీ భవిష్యత్‌పై విస్తృత చర్చలు

ప్రజా భూమి తొండూరు:



ముంబై పర్యటనలో భాగంగా తన సొంత కంపెనీకి సంబంధించిన స్టార్టప్ మీటింగ్‌లో డి.వి. శశికాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశం కంపెనీ అభివృద్ధి దిశగా కీలకమైనదిగా నిలిచింది. కంపెనీ ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్ వ్యూహాలు, మార్కెట్‌లో పోటీ పరిస్థితులు వంటి అంశాలపై ఆయన బోర్డు మెంబర్స్‌తో పాటు తమ కంపెనీ ఉద్యోగులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా సంస్థను మరింత విస్తరించేందుకు చేపట్టాల్సిన చర్యలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, నాణ్యమైన సేవల అందింపు వంటి అంశాలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. అలాగే ఉద్యోగుల నైపుణ్య అభివృద్ధి, టీమ్ వర్క్ బలోపేతం, వినూత్న ఆలోచనలకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా సంస్థను విజయవంతమైన స్థాయికి తీసుకెళ్లవచ్చని ఆయన అభిప్రాయ పడ్డారు. స్టార్టప్ ప్రయాణంలో ఎదురయ్యే సవాళ్లను సమిష్టిగా ఎదుర్కొని, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని డి.వి. శశికాంత్ రెడ్డి పేర్కొన్నారు. సంస్థ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకొని, కస్టమర్ సంతృప్తినిప్రధానంగా తీసుకుంటే విజయాలు తప్పక సాధ్యమవుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ మీటింగ్‌లో బోర్డు మెంబర్స్, కీలక అధికారులతో పాటు ఉద్యోగులు కూడా చురుకుగా పాల్గొని తమ సూచనలు, అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సమావేశం ద్వారా కంపెనీ భవిష్యత్ కార్యాచరణకు స్పష్టమైన రూపురేఖలు సిద్ధమైనట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

# వికసిత భారత్ లక్ష్యంగా బడ్జెట్

## - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్

ప్రజాభూమి, వేంపల్లె



వికసిత భారత్ లక్ష్యమే బిజెపి ధ్యేయం అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ 3.0 పాలనలో భాగంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 9వసారి బడ్జెట్ ను ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. ఇది ఆర్థిక వృద్ధి, ఉద్యోగ, సృష్టి, రైతుల, పేదల శ్రేయస్సు పై ప్రధాన దృష్టి పెట్టిన యువశక్తి బడ్జెట్ గా నిలుస్తుందని ఆయన అన్నారు. భవిష్యత్తు ఆర్థిక విధానాలపై స్పష్టమైన దిశను నిర్మలా సీతారామన్ తెలిపారని అన్నారు. పీఎం నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఎదగబోతోందని ఆయన అన్నారు. దేశీయ జిడిపి ఏడు శాతానికి పైగా వృద్ధిని నమోదు చేసిందని అన్నారు. సాధారణ ప్రజల శ్రేయస్సు కుదరచడం ఉద్యోగ అవకాశాలను సృష్టించడం పేపర్ రంగానికి మద్దతు ఇవ్వడం వంటి చర్యల ద్వారా ఈ అభివృద్ధి సాధ్యమైందని అన్నారు. దేశంలో ఉత్పాదక మౌలిక సదుపాయాలు పెట్టుబడుల ఆకర్షణకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని అన్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో పెట్టుబడులకు 40 వేల కోట్ల సమగ్ర వ్యయం చేయనున్నట్లు ఆయన చెప్పారు. యువత, రైతులు, పేదల కోసం దీర్ఘకాలిక సంక్షేమం విద్య ఆరోగ్యం సామాజిక సేవలపై దృష్టి సారించడం జరిగిందని తెలిపారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ లక్ష్యానికి అనుగుణంగా ఈ బడ్జెట్ ను రూపొందించడం జరిగిందని అన్నారు.ఆంధ్రప్రదేశ్ కు 2026-2027 బడ్జెట్ లో పన్నుల వాటా రూ. 64,362.16 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని అన్నారు. వ్యవసాయం నుంచి పరిశ్రమల వరకు తీర ప్రాంతం నుంచి కొండల వరకు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అండగా కేంద్ర బడ్జెట్ ఉందని తెలిపారు.

# జోగి తీరు మార్చు కోవాలని హెచ్చరించిన కొమర

## రాష్ట్ర మాజీ కల్లుగీత కార్పొరేషన్ డైరెక్టర్, కొమర

ప్రజాభూమి,సిద్దవటం:



వైసిపి , గుండా రాజకీయాలు కూటమి ప్రభుత్వంలో చేస్తే తోక కట్ చేస్తామని టిడిపి సీనియర్ నేత రాష్ట్ర మాజీ కల్లుగీత కార్పొరేషన్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య హెచ్చరించారు మండలంలోని మాధవరం, 1 ఎస్ కే నగర్ గ్రామం లోని టిడిపి రాష్ట్ర వాణిజ్య అధికార ప్రతినిధి గంజి సుబ్బరాయుడు స్వగృహంలో సోమవారం ఆయన మాట్లాడుతూ వైసిపి గుండా రాజకీయాలు చేస్తే రాష్ట్ర మాజీ మంత్రి జోగి రమేష్ తోక కట్ చేస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పై నోటికి వచ్చినట్లు మాట్లాడితే తగిన మూల్యం చెల్లిస్తామని మీరు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేశావని గుర్తుపెట్టుకో జోగి రాష్ట్రంలో ఉన్నది కూటమి ప్రభుత్వం వైసిపి కాదు రాష్ట్రానికి కాబోయే సీఎంపై అనుచిత వ్యాఖ్యలు మాట్లాడితే నీతోక కట్ చేస్తామని హెచ్చరించారు టిడిపి సీనియర్ నేత రాష్ట్ర వాణిజ్య అధికార ప్రతినిధి గంజి సుబ్బరాయుడు మాట్లాడుతూ జోగి రమేష్, నారా లోకేష్ ను విమర్శించే స్థాయి నీకు లేదు అంబటి రాంబాబు నోరు పారేసుకుని కటకటాల పాలయ్యాడని గుర్తుపెట్టుకోవాలని నీకు కూడా ఇదే గతి పడుతుందని రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పై వైసీపీ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజలు మిమ్మల్ని బంగాళాఖాతంలో కలుపుతారని హెచ్చరించారు.

# విద్యారంగానికి నిధులు తగ్గిస్తే దేశాభివృద్ధి ఎలా సాధ్యం

## -ఎస్టీయు రాష్ట్రనాయకుడు పి.రమణారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యారంగానికి కేటాయించే నిధులను ఖర్చుగా కాకుండా, పెట్టుబడిగా చూడాల్సిన కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ లో నిధులు తగ్గించడంపై పునరాలోచించాలని ఎస్టీయు రాష్ట్ర నాయకుడు పి.రమణారెడ్డి కోరారు. సోమవారం కలసపాడు లో రమణారెడ్డి మాట్లాడుతూ, నాణ్యమైన విద్య ద్వారా మాత్రమే దేశాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ఇప్పటికే మౌళిక వసతుల లోపం, ఉపాధ్యాయుల కొరత,దీర్ఘకాల ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలు,అరకొరగా కేటాయిస్తున్న నిర్వహణ నిధులు తదితరాలపై ఈ బడ్జెట్ తగ్గింపులు మరింత ప్రభావం చూపుతాయన్నారు. నాణ్యమైన విద్య ప్రతి పౌరుని హక్కు కాగా,దాన్ని అమలు చేయాల్సిన ప్రభుత్వమే విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయడం సమంజసంకాదన్నారు.విద్యపై పెట్టుబడి పెట్టడం అంటే దేశ అభివృద్ధిపై పెట్టుబడి పెట్టడమేనని కేంద్ర ప్రభుత్వం గ్రహించాలి. విద్యకు 6 శాతానికి పైగా నిధులు కేటాయించాలన్న కొఠారి కమిషన్ సూచనలను కూడా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా కేవలం మూడు శాతం కంటే తక్కువగా నిధులు కేటాయించడం సరికాదన్నారు. అమెరికా,ఇంగ్లాండ్,స్విట్జర్లాండ్,నార్వే తదితర దేశాలు తమ బడ్జెట్లలో విద్యారంగానికి ఆరు శాతానికి పైగా నిధులు కేటాయిస్తూ, ప్రాముఖ్యత నిస్తున్నాయన్నారు. అదేవిధంగా వేతన జీవులకు ఈ బడ్జెట్ ఎలాంటి ప్రయోజనాలు చేకూర్చలేదన్నారు. స్లాబులు పెంచడం,స్టాండర్డ్ డిడక్షన్ పెంచుతారని లక్షలాదిమంది పెట్టుకున్న ఆశలు అడియాశలు చేశారన్నారు. కావున అత్యంత ప్రాధాన్యత కలిగిన విద్యారంగానికి కేటాయింపులను తక్షణమే పెంచి, ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలల యందలి మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయ నియామకాలు, పరిశోధన రంగాలకు సరిపడ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# అంబటి వ్యాఖ్యలపై మండిపడ్డ టిడిపి, జనసేన నేతలు



ప్రజాభూమి, సిద్దవటం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబు వెంటనే క్షమాపనలు చెప్పాలని టిడిపి రాజంపేట పార్లమెంటరీ వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి చలపాటి చంద్ర, జనసేన యువ నాయకుడు దేరంగుల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. సోమవారం మాధవరం-1 గ్రామంలోని చంద్ర నివాసంలో వారు మాట్లాడుతూ ఇలాంటి వారిని పోలీసులు కఠినంగా శిక్షించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఇష్టం వచ్చినట్లు దూషించడం పట్ల మండిపడ్డారు. మంత్రిగా చేసిన అంబటి ఆంబోతులా విచక్షణ కోల్పోయి రాష్ట్ర ముఖ్యమంత్రిని పచ్చి బూతులు మాట్లాడటం సభ్యత కాదని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, ప్రజా పాలనను చూసి ఓర్వలేక సహనం కోల్పోయిన వైసీపీ నేతలు ఇష్టం వచ్చినట్లు వాగుతున్నారని చంద్రబాబు ను విమర్శించే స్థాయి అంబటికి లేదని రాజకీయాలలో ఇలాంటి బాష వాడటం వలన స్థాయి దిగజారి పోతుందని హితవు పలికారు వైసీపీ నాయకులు నోరు అదుపులో పెట్టు కోక పోతే ప్రజలు తగిన బుద్ధి చెపుతారని. గత వైసీపీ ప్రభుత్వంలో కూడా అంబటి లాంటి నాయకుల చేష్టలు, గూండా గిరి, వారి నోటి దూల వలనే పదకొండు సీట్లకు పరిమితం అయ్యారని. అయినా మళ్ళీ అదే దారిలో నోరు అదుపులో లేకుండా ప్రవర్తిస్తున్నారని ఈసారి ప్రజలు నామ రూపాలు లేకుండా భూ స్థాపితం చేయడం కాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో చలపాటి చంద్ర, దేరంగుల శ్రీకాంత్, మాడా రామక్రిష్ణ, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కూటమి నాయకులు బీసీలపై దాడులు చేయడం హేయమైన చర్య

## కూటమి నేతల వ్యాఖ్యలకు, చర్యలకు రాబోయే కాలంలో ప్రతి చర్య తప్పదు - వైసీపీ బిసి నేతలు

ప్రజాభూమి,పులివెందుల



బలహీన వర్గాలకు చెందిన రాజకీయ నేత జోగి రమేష్ ఇంటిపై ,అంబటి ఇంటిపై జరిగిన దాడులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న అరాచక, అనాగరిక, పాశవిక పాలనకు పరాకాష్ట గా నిలుస్తున్నాయి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చంద్రమౌళి, చేనేత జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, వైఎస్ఆర్సిపి బీసీ అధ్యక్షుడుబాబా, జిల్లా బిసి ప్రధాన కార్యదర్శి కనక, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, వైసిపి బిసి జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్, తాలూకా బీసీ సెల్ కన్వీనర్ చెన్నూరు కార్తీక్, బీసీ కార్యదర్శి చల్లా రమేష్, శ్రీరాములు లు అన్నారు. సోమవారం జగన్ క్యాంపు కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జోగి రమేష్ ఇంటిపై రాడ్లు,కట్టెలు తీసుకొని ఇళ్లలో ఆడవారు ఉన్నారని కూడా చూడకుండా దాడి చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. బీసీల ప్రభుత్వమని చెప్పుకునే కూటమి నాయకులు బీసీలపైనే దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను పూర్తిగా తుంగలో తొక్కుతూ, రాజకీయ ప్రత్యర్థులపై దాడులు చేయడమే పనిగా పెట్టుకోవడం ఏమిటని వారు ప్రశ్నించారు.మాజీ మంత్రుల నివాసాలపై దాడులు చేయడం ద్వారా అధికార దుర్వినియోగం ఎంత దారుణ స్థాయికి చేరిందో స్పష్టంగా కనిపిస్తోం ది అన్నారు.శాంతియుత రాజకీయ వాతావరణా న్ని భగ్నం చేస్తూ, భయభ్రాంతులకు గురిచేసే విధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య వ్యవస్థకే మచ్చ తేవడం అన్నారు. కూటమినేతల వ్యాఖ్యలకు చర్యలకు రాబోయే కాలంలో ప్రతి చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.ఈ దాడులకు నైతిక బాధ్యత వహించాల్సింది ముఖ్యంగా చంద్రబాబు నాయుడు ,మంత్రి నారా లోకేష్ లే అన్నారు. వారి రెచ్చగొట్టే వ్యాఖ్యలు, ద్వేషపూరిత రాజకీయాలే ఇటువంటి హింసాత్మక చర్యలకుకారణమవుతున్నాయి అన్నారు.ప్రతిపక్ష నాయకుల ఇళ్లపై దాడులు చేయడం ద్వారా తిరుమల లడ్డూ వివాదం పై సిబిఐ ఇచ్చిన రిపోర్ట్ పై ప్రజల దృష్టిని మళ్లించాలనే కుట్ర జరుగుతోంది జరుగుతోందన్నారు. రాష్ట్రంలో జరిగే పరిస్థితులను ప్రజల గమనిస్తూనే ఉన్నారన్నారు.రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి పూర్తిగా దిగజారిందని, పాలకులు చట్టాన్ని కాపాడటంలో పూర్తిగా విఫల మయ్యారని ఈ సంఘటనలు రుజువు చేస్తున్నా యి అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన పోలీసులే వారికి తొత్తులుగా వ్యవహరించడం ఏమిటని వారి ప్రశ్నించారు.ఈ ఘటనపై వెంటనే నిష్పక్షపాత విచారణ జరిపి, దాడులకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. రాజకీయ ప్రత్యర్థులపై దాడులు చేయడం కాదు, ప్రజల సమస్యలను పరిష్కరించడమే నిజమైన పాలన అని పాలకులు గుర్తించాలి వారు తెలిపారు. ప్రతిపక్ష నాయకులకు, మాజీ మంత్రులకు రాష్ట్ర సమస్యల పై , పాలన లోపాల గురించి మాట్లాడే హక్కుప్రజలకు తెలిపే బాధ్యత ను కూడా కాలరాయాలని చూడటం మీ నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. కూటమి నాయకులు ప్రతి ఒక్కరూ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హితవు పలికారు.

# అంబటి నోరు అదుపులో పెట్టుకో

## అంబటి పై ధ్వజమెత్తిన రాజంపేట జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త అతికారి క్రిష్ణ

ప్రజాభూమి, సిద్దవటం:



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని ఉద్దేశిస్తూ అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలు క్షమించరానివని జనసేన పార్టీ రాజంపేట జనసేన పార్టీ సమన్వయ కర్త అతికారి క్రిష్ణ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో ఉన్న నాయకులు హుందాగా వ్యవహరించాలి కానీ ఈ వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేడు అధికారం పోయిన కూడా అదే బూతు పదజాల సంస్కృతి కొనసాగిస్తుందన్నారు. నాడు అసెంబ్లీ సాక్షిగా నారా చంద్రబాబు నాయుడు సతీమణిని అవమానిస్తూ మాట్లాడించారు. పవణ్ కళ్యాణ్ గారి కుటుంబ సభ్యులు మీద విచ్చలవిడితనంతో "ల"కార భాషలతో ద్వారంపూడి, బోరగడ్డ తోను మాట్లాడించారు. ప్రజలు వీరి దౌర్జన్యాలను, రౌడీ ఇజాన్ని సహించలేక కేవలం 11సీట్లకు పరిమితం చేశారన్నారు. అధికారం పోయినా కూడా సిగ్గు లేకుండా అదే పందా కొనసాగిస్తున్నారు. సమాజంలో అసమానతలు సృష్టించి, శాంతి భద్రతలకు విఘాతం కల్పించే విధంగా విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వైసిపి నాయకులు వికృత పదజాలాలతో మాట్లాడుతున్నారని. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఉద్దేశిస్తూ విచక్షణ కోల్పోయి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలకు తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, పాలనను చూసి ఓర్వలేక సహనం కోల్పోయి ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు తమ తీరును మార్చుకుని నోరు అదుపులో పెట్టుకోకపోతే ప్రజలు మరింత బుద్ధిచెబుతారని మండిపడ్డారు. కార్యక్రమంలో పలువురు ఎన్.డి.ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి మందులు పంపిణీ

ప్రజాభూమి,సిద్దవటం:



మాధవరం-1 గ్రామానికి చెందిన మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్ద ఆద్వర్యంలో కడప ఇందిరా నగర్లో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న బాబ్జీ అనే వ్యక్తికి గత ఆరు సంవత్సరాల పైనుండి ప్రతినెల రెండువేల ఐదు వందలు విలువచేసే మందులను అందచేస్తూ వస్తున్నారు. అందులో భాగంగా సోమవారం సంస్ద చైర్మన్ అవ్వారు రవిశంకర్, పుత్తా పుత్తా శివానంద లు వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి కడప సర్వజన ఆసుపత్రి క్యాన్సర్ వార్డులో వైద్యం తీసుకుంటున్న విషయం తెలుసుకుని హాస్పిటల్లోనే అతన్ని కలసి తన ఆరోగ్య స్దితిగతులను అడిగి తెలుసుకుని రెండు వేల ఐదువందల రూపాయల విలువ చేసే మందులను అందచేయడం జరిగింది. ఈ సందర్బంగా సంస్ద చైర్మన్ అవ్వారు రవిశంకర్ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మంచానికి పరిమితమైన బాధితుడు బాబ్జీ ఆరోగ్యం గతం కంటే ఇప్పుడు చాలా మెరుగుపడిందని కానీ ఇటీవల మళ్ళీ తన ఆరోగ్యం సరిగ్గా లేకపోవడంతో కడప రిమ్స్ లో చేరి వైద్యం తీసుకుంటున్నాడని అతను త్వరగా కోలుకుని పూర్తి ఆరోగ్య వంతునిగా ఇళ్ళు చేరుకోవాలని కోరారు. ఈ సందర్బంగా ఇతనికి మందులు ఇవ్వడానికి ప్రతినెలా సహకరిస్తున్న దాతలకు మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అవ్వారు రవిశంకర్, పుత్తా శివానంద తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కాశి నాయన ఆరాధన మహోత్సవాలు

ప్రజాభూమి, సిద్దవటం:



కడప చెన్నై జాతీయ రహదారి శివునిపల్లి సమీపాన వెలసిన శ్రీ సద్గురు కాశి నాయన స్వామి 24వ ఆరాధన మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. సిద్ధవటం మండలంలోని, శివునిపల్లి సమీపాన వెలసిన శ్రీ సద్గురు కాశి నాయన స్వామి ఆరాధన మహోత్సవాలు జనవరి 25 నుండి ఫిబ్రవరి, 2వరకు ఆరాధన మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. తిరునాళ్ళ సందర్భంగా ఆలయం భక్తులతో పోటెత్తింది ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ 24సంవత్సరాల నుండి కాశినాయన స్వామి మహోత్సవాలు జరుగుతున్నాయని నమ్మిన వారికి కోరిన కోర్కెలు అద్భుతంగా తీరుతున్నాయని. ఈరోజు నిర్వహిస్తున్న వృషభ రాజములచే బండలాగుడు పోటీలు జరిపి గెలుపొందిన వారికి మొదటి బహుమతి 50వేలు, 2వ బహుమతి 30వేలు, 3వ బహుమతి 20వేల రూపాయలు అందిస్తామని విజేతలకు సహాయ కార్యక్రమాలు చేసిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా వివిధ రకాల చెక్క భజనలు, కోలాటాలతో భక్తులను అలరించారు. మధ్యాహ్నం గొప్ప అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అన్ని గ్రామాల ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


# ఉచిత శిక్షణకు ధరఖాస్తులకు ఆహ్వానం.

ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఉచిత శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నేషనల్ అకాడెమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ అసిస్టెంట్ డైరెక్టర్ రాకేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు.దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌశల్య యోజన, సీడాప్ సహకారంతో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ కడప జిల్లా వారు రాష్ట్రంలలోని గ్రామీణ నిరుద్యోగ యువతకు స్కిల్ కాలేజ్ ద్వారా సోలార్ పీవీ ఇన్స్టాలర్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ వృత్తి విద్యా కోర్సుల నందు ఉచిత శిక్షణ అందిస్తు న్నామన్నారు. 10 వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ,డిప్లొమా, బీటెక్ చదివిన అభ్యర్థులకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ సంస్థ లో ఎంపిక ప్రక్రియ జరుగుతుందన్నారు. కావున ఆసక్తి కల అభ్యర్థులు ఫిబ్రవరి 07 వ తేదీ లోపు హాజరు కావాలని, సుమారు 120 రోజులపాటుశిక్షణ, శిక్షణ సమయంలో ఉచిత వసతి, భోజనం కల్పించడం జరుగుతుందన్నారు. శిక్షణ అనంతరం కేంద్ర ప్రభుత్వం సర్టిఫికెట్,అర్హతలను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు. యువతీ యువకు లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9985142155, 90100168 87,9989140993 నంబర్ల ను సంప్రదించాలని ఆయన కోరారు.

# కేంద్ర బడ్జెట్‌పై, రాష్ట్ర కూటమి ప్రభుత్వంపై ఎంపీఅవినాశ్ రెడ్డి అసంతృప్తి

ప్రజాభూమి, పులివెందుల



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలను పూర్తిగా నిరాశ పరిచిందని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సంద ర్భంగా కేంద్ర బడ్జెట్ లో పోలవరం ప్రాజెక్టు, జల్ జీవన్ మిషన్, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన వంటి కీలక పథకాలకు కేటాయింపులు తగ్గించడం పై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకానికి గతేడాది రూ.88,000 కోట్లు కేటాయించ గా, ఈసారి కేవలం రూ30,000 కోట్లే కేటాయించ డం దారుణమన్నారు. రాష్ట్రంలో మాజీ మంత్రి అంబటి రాంబాబు, జోగి రమేష్ ఇండ్లపై కూటమి నాయకులు రౌడీల్లాగా కట్టెలు తీసుకొని రాడ్లు తీసు కొని వెళ్లి పగలగొట్టడం నిప్పు పెట్టడం దారుణమ న్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం నశించి పోయిందన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం ఇంకా కొనసాగుతూనే ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇలాంటి వాటిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

మంగళవారం 03 ఫిబ్రవరి 2025

# శ్రీవారిని దర్శించుకున్న యూపీ అసెంబ్లీ స్పీకర్ సతీష్ మహానా

## తుడా చైర్మన్ డాలర్స్.దివాకర్ రెడ్డి

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి





కలియుగ ప్రత్యక్ష దైవం, తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారిని సోమవారం ఉదయం ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ గౌరవనీయులు సతీష్ మహానా దర్శించుకున్నారు. తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్. దివాకర్ రెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికి దగ్గరుండి దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. తిరుమలకు చేరుకున్న యూపీ స్పీకర్ సతీష్ మహానాకి తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఇద్దరు నేతలు కాసేపు ఆధ్యాత్మిక మరియు అభివృద్ధి అంశాల పై చర్చించుకున్నారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయంలోకి ప్రవేశించిన నేతలు, శ్రీవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు వారికి వేద ఆశీర్వచనం అందించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం సతీష్ మహానా మాట్లాడుతూ..శ్రీవారిని దర్శించుకోవడం పట్ల తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. తిరుమల పవిత్రత, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు అద్భుతంగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా డాలర్స్.దివాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ వంటి ఉన్నత పదవిలో ఉన్న వ్యక్తులు తిరుమల క్షేత్రాన్ని సందర్శించడం సంతోషదాయకం వారికి స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని దేశం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నాం అని తెలిపారు...

# రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మాజీ మంత్రి జోగి రమేష్ పై కేసు నమోదు

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి



తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మాజీ మంత్రి జోగి రమేష్ పై మరియు కుట్ర దారుల పై ఈశ్వర్ రెడ్డి ఇచ్చిన పిర్యాదు పై కేసు నమోదు చేసినా తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ టి.చిన్న గోవింద్. తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్లపల్లి గ్రామానికి చెందిన అరియారెడ్డి ఈశ్వర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలో నిన్నటి రోజు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎక్స్ ఎమ్మెల్యే చంద్రగిరి ఇంటి వద్ద కొంత మంది రాజకీయ నాయకులు మీడియా సమావేశాల్లో చేసిన వ్యాఖ్యలు ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ఉన్నాయని ఫిర్యాదులో ఆరోపణ చేశారు. మాజీ మంత్రి జోగి రమేష్ ప్రజలను మరియు రాజకీయ కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసినట్లు , తిరుపతి నగరంలో శాంతి భద్రత లుకు సమస్యలు తెస్తే ప్రపంచ వ్యాప్తంగా చెడ్డ పేరు తీసుకొని రావాలని కుట్ర పన్నినట్టు ఫిర్యాదులో పేర్కొనబడినది. తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 43/2026గా కేసు నమోదు చేశారు. బిఎన్ఎస్. సెక్షన్లు 196(1), 292, 351(2), 352, 353(1), 61(2), 49 రెడ్ విత్ 3(5) కింద కేసు నమోదు. కేసును దర్యాప్తు చేస్తున్న తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ టి.చిన్న గోవింద్...

# నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన దాసరి అరుణ్ కాంబ్లే

ప్రజాభూమి ప్రతినిధి - కోట



నెల్లూరు జిల్లా కోట మండలం టీడీపీ నేత నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డికి దాసరి.అరుణ్ కాంబ్లే కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా వర్షాకాలం వస్తే సరైన రోడ్డు మార్గం లేక కోటలోని ప్రగతి కాలేజ్ రోడ్డులో ఉన్న దాసరి సుందరం కుటుంబం జల దిగ్బంధంలో చిక్కుకొని ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి స్పందించి దాసరి సుందరం నివాసముంటున్న ఇంటికి గ్రావెల్ రోడ్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సోమవారం దాసరి.సుందరం కుమారుడు దాసరి.అరుణ్ కాంబ్లే సోమవారం కోటలోని ఆయన నివాసంలో వినోద్ కుమార్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు...

# గిరిజన కుటుంబానికి నిత్యవసర సరుకులు వితరణ చేసిన జనసేన నాయకులు-పేట.బ్రదర్స్ మిత్ర బృందం

ప్రజాభూమి ప్రతినిధి - తొట్టంబేడు

తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం పూడి గిరిజన కాలనీలో జనసేన పర్యటన చేసినప్పుడు ఒక కుటుంబం కొద్ది రోజుల క్రితం తమ ఇల్లు కాలిపోవడం వల్ల ఇంట్లో ఉన్నటువంటి అన్ని వస్తువులు దగ్ధం అయిపోయాయని పాత్ర సామానులు, సిలిండర్ తో పాటు అన్ని దగ్ధమైపోయాయని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. వెంటనే స్పందించి జనసేన పార్టీ పేట బ్రదర్స్ మిత్రబృందం అందరూ కలిసి తమ వంతు భరోసాగా ఆ కుటుంబానికి సహాయంగా నిలబడుతూ..గ్యాస్ సిలిండర్, పాత్ర సామాన్లు, నిత్యవసర సరుకులు, ఇవ్వడం జరిగింది, గిరిజన కాలనీవాసులు అందరూ కూడా సాటి కుటుంబానికి చూపించినటువంటి సహాయక చర్యలను చూసి నాయకులందరుకు కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పేట.చంద్రశేఖర్, పేట.చిరంజీవి, జానీ, గంధం.శీను, కల్లిపూడి.వెంకటేష్, నాదెండ్ల రాజేష్, ప్రదీప్ కుమార్, మనీ, నవీన్, లక్ష్మణ్, హరి, డాక్టర్ నక్క ప్రసాద్, మహేష్, పసల.సురేష్, పసల.ఎలిషా, ముని చంద్ర, రమేష్ బాబు, శాంతి కుమార్, నాగరాజు, చందు, గోపి, సాయి, మరియు గిరిజన కాలనీవాసులు పాల్గొన్నారు...



# అంబటి కన్నా ఆంబోతు నయం

- తిరుపతి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్.జలిల్ అహ్మద్
- సీఎం చంద్రబాబు పై అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యల పై కోటలో ఆగ్రహ జ్వాలలు
- వైసీపీ నేత అంబటి.రాంబాబు కన్నా ఆంబోతు నయమని మండిపడ్డటీడీపీ నేతలు
- రాజకీయాన్ని కలుషితం చేస్తూ గొడవలు, హత్యలకు వైసీపీ ప్రయత్నిస్తోంది
- కోట మండలం టీడీపీ ఆధ్వర్యంలో అంబటి దిష్టి బొమ్మను దగ్ధం
- చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్ గురించి నీచమైన మాటలు మాట్లాడితే ప్రజలుతోలుతీస్తారు
- వైసీపీ రాష్ట్రంలోకి మళ్లీ బూతుల సంస్కృతిని తెరపైకి తెస్తోంది
- ఆకు రౌడీకన్నా నీచంగా మాట్లాడుతున్న అంబటి రాంబాబు • సీఎంను విమర్శిస్తే ఖబడ్దార్!

ప్రజాభూమి ప్రతినిధి - కోట





వైసీపీ నేత అంబటి.రాంబాబు కన్నా ఆంబోతు నయమని కోట మండలం టీడీపీ నేతలు మండిపడ్డారు. రాజకీయాన్ని కలుషితం చేస్తూ.. గొడవలు, హత్యలకు వైసీపీ ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు పై అంబటి.రాంబాబు చేసిన వ్యాఖ్యల పై కోటలో ఆగ్రహ జ్వాలలు చెలరేగాయి. కోట పట్టణంలోని స్థానిక గాంధీ బొమ్మ సర్కిల్ వద్ద టీడీపీ మండల అధ్యక్షులు పలగాటి.భాస్కర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్.జలిల్ అహ్మద్ ఆధ్వర్యంలో అంబటి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా షేక్.జలిల్ అహ్మద్ మాట్లాడుతూ..చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్ గురించి నీచమైన మాటలు మాట్లాడితే ప్రజలు తోలుతీస్తారని హెచ్చరించారు. ఇక నుంచి అంబటికి కూటమి నేతల సినిమా ఏవిధంగా వుంటుందో చూపిస్తామన్నారు. వైసీపీ రాష్ట్రంలోకి మళ్లీ బూతుల సంస్కృతిని తెరపైకి తెస్తోందన్నారు. చంద్రబాబును దూషిస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. ఆకు రౌడీకన్నా నీచంగా మాట్లాడుతున్న అంబటి రాంబాబును కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

**సీఎంను విమర్శిస్తే ఖబడ్దార్ - మీజూరు.మల్లి**

సీఎం చంద్రబాబును సంస్కారం లేకుండా విమర్శిస్తే తీవ్ర మూల్యం చెల్లించాల్సి వస్తుంది. గత ఐదేళ్ళూ చంద్రబాబు పట్ల అమానుషంగా వ్యవహరించిన పాపానికి వైసీపీ 11 స్థానాలతో మూల్యం చెల్లించింది. ఇప్పటికీ బుద్ధి తెచ్చుకోకుండా మునుపటిలానే ప్రవర్తిస్తే ఆ పార్టీకి పుట్టగతులుండవు. అంబటి తీరు అతడితో పాటు వైసీపీ సంస్కృతిని చాటుతోంది. అలాంటి సంస్కృతిని సహించేది లేదు. చట్టపరంగా ప్రభుత్వం తీసుకునే చర్యలకు తోడు టీడీపీ శ్రేణుల ఆగ్రహాన్ని కూడా చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు.

**అవాకులు చవాకులు పేలితే నాలుకకోస్తా** : ముఖ్యమంత్రి చంద్రబాబు పై అవాకులు చవాకులు పేలితే నాలుకకోస్తాం. శ్రీవారి లడ్డూ ప్రసాదాలకు వినియోగించే నెయ్యిని కల్తీ చేసి ఆలయ పవిత్రతను దెబ్బతీసిన వైసీపీ నేతల పట్ల ప్రజల్లో తీవ్ర ఆగ్రహం నెలకొనివుంది. ఆ ప్రజల దృష్టిని మళ్లించేందుకే ముఖ్యమంత్రిని వైసీపీ నేతలు దుర్భాషలాడుతున్నారు. భాషను అదుపులో పెట్టుకొని మాట్లాడాలని లేకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతామని మీజూరు.మల్లి హెచ్చరించారు.

**చంద్రబాబుకు క్షమాపణ చెప్పాలి - తిరుమూరు మురళి**

అంబటి.రాంబాబు అహంకారంతో మాట్లాడిన మాటలు సభ్య సమాజం తలదించుకునేలా వున్నాయి. చివరికి అతడి కుటుంబ సభ్యులు కూడా సిగ్గుతో తలదించుకునే పరిస్థితి వుంది. మాకూ నోళ్ళున్నాయి, సంస్కారం అడ్డొస్తోందంతే. అంబటి లాంటి వాళ్ళు రాజకీయ నాయకులుగా కొనసాగడం సమాజానికి హానికరం. అలాంటి వారిని అదుపుకోలేని వైసీపీ అధినేత జగన్ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

**అంబటి వ్యాఖ్యలు జుగుప్సాకరం - ఎంపిటిసి దార. సురేష్**

చంద్రబాబు పై అంబటి చేసిన వ్యాఖ్యలు జుగుప్సాకరం. ప్రపంచ దేశాల్లో ఆంధ్ర రాష్ట్రానికి గుర్తింపు తీసుకువచ్చిన వ్యక్తి పై వైసీపీ రౌడీలు అభ్యంతరకరంగా వ్యాఖ్యానించడాన్ని ఖండిస్తున్నాం. ఆ వ్యాఖ్యలు తక్షణమే వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలి. లేకపోతే తెలుగుదేశం తరపున ఆయనకు బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కోట మండలం అధ్యక్షులు పలగాటి. భాస్కర్ రెడ్డి, షేక్.జలిల్ అహ్మద్, చిల్లకూరు. దశరథ రామిరెడ్డి, నెల్లూరు.మోహన్ రెడ్డి, వాకా. విజయ్ భాస్కర్ రెడ్డి, మీజూరు. మల్లికార్జున రావు, మర్రి. పోలయ్య, మండల కార్యదర్శి తిరుమలశెట్టి. కోటేశ్వరరావు, పల్లెమల్లు.వెంకట కృష్ణ రెడ్డి, తిరుమూరు.మురళి, కర్లపూడి కోటేశ్వరరావు, ఎంపిటిసి లు దార. సురేష్, షేక్.షంషుద్దీన్ టీడీపీ నాయకులు టీడీపీ యువత అధ్యక్షులు చల్ల.సురేష్, షేక్ నౌషాద్, కోటి, ఇన్నమాల.అనూక్, మీజూరు. మధుబాబు, సిద్ధప్పరెడ్డి రెడ్డి.పోలమ్మ, చిట్టి, మోహన్, తల్లం.శ్రీనివాసులు టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

# ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తే సహించేది లేదు : సిపిఐ





ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి రూరల్

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పిలుపుమేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గం లో రేణిగుంట, ఏర్పేడు, శ్రీకాళహస్తి రూరల్, తొట్టంబేడు, మండలాలవద్ద ధర్నా, అనంతరం వినతి పత్రాలు సమర్పించడం జరిగింది . ఈ సందర్భంగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, జిల్లా కార్యదర్శి మురళీలు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని, దినసరి వేతనం పెంచాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా పనిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు అందులో భాగంగానే మహాత్మా గాంధీ పేరు పక్కనపెట్టి జి రామ్ జి పేరుని ఈ పథకానికి పెట్టడం ఆస్యాస్పృతంగా ఉందన్నారు యూపీఏ ప్రభుత్వ కాలంలో వామపక్ష పార్టీలు పార్లమెంటులో గ్రామీణ ఉపాధి పథకాన్ని ప్రతిపాదించారణి గ్రామీణ నిరుద్యోగులకు ఉపాధి అవకాశం ఉంటుందని 2006వ సంవత్సరంలో ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి కొత్త పేరును తీసుకొచ్చి వికసిత్ భారత్ జి రాంజీని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో గ్రామీణ వ్యవసాయ, మధ్యతరగతి, రైతాంగం తో పెద్ద ఎత్తున ఉద్యమాలు జరుగుతాయన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పునర్ ఆలోచన చేసుకుని గతంలో ఏ విధంగా ఈ పథకం ఉండిందో అదే విధంగా ఉండాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తులసి రాజన్, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు చారులత, నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య రేణిగుంట మండల కార్యదర్శి వైయస్ మనీ ఏర్పేడు మండల కార్యదర్శి సర్దార్ శివ శ్రీకాళహస్తి రూరల్ కార్యదర్శి మించల శివకుమార్ పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి తొట్టంబేడు మండల కార్యదర్శి శ్రీనివాసులు, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు కార్తీక్, మురళి, జనార్ధన్. వ్యవసాయ కూలీలు ఇతరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ విద్యార్థుల భవిష్యత్తుపై దాడి చేసిన కేంద్ర బడ్జెట్ 2026 : ఎస్ఎఫ్ఐ





## - రాష్ట్రంలో విజన్ 2047 మాటల్లో ఉంది. తప్ప బడ్జెట్లో విద్య లేదు

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

యూనియన్ బడ్జెట్ 2026 ఆంధ్రప్రదేశ్ విద్యార్థుల అవసరాలను పూర్తిగా విస్మరించిందని SFI తిరుపతి జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు పవిత్ర, అక్బర్ విమర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యపై జీడీపీలో 6 శాతం ఖర్చు చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం కేవలం 0.3 శాతం మాత్రమే కేటాయించడం రాష్ట్ర విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగిస్తోందన్నారు. దేశంలో ఇప్పటికే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలు దాదాపు 80 వేల పాఠశాల లు మూసివేత/విలీనం చేసి పేద విద్యార్థులకు బడి దూరం చేసింది అని, రాష్ట్రం లోను అదే పరిస్థితి అని, ఉపాధ్యాయ నియామకాల లేకపోవడం వల్ల ఆంధ్రప్రదేశ్లో గ్రామీణ, పేద విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని తెలిపారు. ఏకోపాధ్యాయ పాఠశాలలు, పెరుగుతున్న డ్రాప్అవుట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విధానాల వైఫల్యానికి నిదర్శనమన్నారు. పి పి పి, ప్రైవేటీకరణ విధానాలు దేశంలో విద్యను మరింత బలహీనపరుస్తున్నాయని, కార్పొరేట్లకు లాభాలు సమకూర్చేలా విద్యార్థుల గొంతులు కోసే విధంగా ఉందని,ఇప్పటికే రాష్ట్రంలో 10 మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యను సామాజిక హక్కుగా కాకుండా మార్కెట్ లో సరుకుగా మార్చే బడ్జెట్ను SFI తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. తిరుపతి ఐఐటీ, ఐసార్ , కేంద్రీయ విద్యా సంస్థల కు నిధులు పెంచి తక్షణమే పూర్తి చేయాలనీ, ఆంధ్రప్రదేశ్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో, విశ్వవిద్యాలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, విద్యారంగం బలోపేతం చేయడానికి తగిన నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# చెవి సమస్యల పై అశ్రద్ధ చేయకండి

## ఎం.వి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెవి, షుగర్, బిపి పై ఉచిత వైద్య శిబిరం

ప్రజాభూమి ప్రతినిధి - చిల్లకూరు

నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలం చిల్లకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎం.వి రావు ఫౌండేషన్ 18 వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఉచిత వైద్య శిబిరాన్ని సంస్థ చైర్మన్ ముప్పవరపు. లీలా మోహన్ కృష్ణ ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి రెడ్డి ప్రారంభించి మొదటి సారిగా చెవి, షుగర్, బీపీ పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు విద్యార్థులకు మల్లం గ్రామానికి చెందిన రీచా సంస్థ పారా మెడికల్ అధికారి వైద్య నిపుణులు డాక్టర్ కే.లత. మరియు వారి సిబ్బంది పర్యవేక్షణలో ఉచితంగా..చెవి, షుగర్ వ్యాధి పరీక్షలు, బీపీ పరీక్షలు నిర్వహించారు. పరీక్షలలో అనంతరం వారిలో ఉన్న సమస్యలను గుర్తించి వారికి అవసరమైన సూచనలు, మెరుగైన వైద్యం అందించేందుకు నెల్లూరు నారాయణ వైద్యశాలకు పంపనున్నట్లు ఎం.వి.రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఎం.వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు.లీలామోహన్ కృష్ణ కార్యదర్శి ఎం.విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయిని వరదిరెడ్డి. జ్యోతి రెడ్డి, సులోచన రెడ్డి, పిడి.శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ పైడి.సీనయ్య మరియు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు...



# ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి-సి.ఐ.టి.యు

ప్రజాభూమి ప్రతినిధి - తొట్టంబేడు




ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలంటూ సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో సోమవారం చియ్యవరం, బసవయ్య పాలెం, కంచనపల్లి, చిట్టత్తూరు గ్రామ సచివాలయాల ఎదుట ఉపాధి హామీ కూలీలతో కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం సచివాలయాల కార్యదర్శులకు వినతి పత్రం అందజేశామని సి.ఐ.టి.యు జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేదలకు ఎంతో ఆసరాగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన వి.బి.జి.ఆర్.ఏ.ఏం నూతన చట్టాన్ని వెనక్కి తీసుకునే వరకు ఉపాధి హామీ కూలీలకు అండగా నిలబడి పోరాటాలు కొనసాగిస్తూనే ఉంటామని అన్నారు. 100 రోజుల పని దినాలను 200 రోజులుగా మార్చాలని ఉపాధి హామీ కూలీలను కార్మికులుగా గుర్తించాలని ఉపాధి హామీ కూలీలకు ఒక రోజు వేతనం 600 రూపాయలు చెల్లించే విధంగా చట్టం తీసుకురావాలని ఆయన సి.ఐ.టి.యు తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి.పుల్లయ్య, శ్రీకాళహస్తి ప్రాంతీయ కమిటీ బాధ్యులు గంధం.మణి, డప్పు కళాకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెంచలయ్య, సి.ఐ.టి.యు నాయకులు రాపూరు.సుబ్రమణ్యం, గురునాథం, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు..

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 9
మంగళవారం 03 ఫిబ్రవరి 2025

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు మార్పు చేయకుండా యధాతధంగా కొనసాగాలి

### ప్రజల హక్కును ప్రభుత్వాల దయగా మార్చి పేదల కడుపు కొట్టొద్దు -సీపిఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం

ప్రజాభూమి ప్రతినిధి - సూళ్లూరుపేట




జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు మార్పు చేయకుండా యధాతధంగా కొనసాగాలని తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు సిపిఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సూళ్లూరుపేట ఎంపీడీవో కార్యాలయం నందు నిరసన తెలియజేసి ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. గ్రామీణ పేదల కడుపు కొట్టేందుకు కేంద్ర ప్రభుత్వం పూనుకుందని అందులో భాగంగానే ఉపాధి హామీ పథకంలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టిందని సిపిఐ సూళ్లూరుపేట మండల కార్యదర్శి తొండా.రమణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశ గ్రామీణ నిరుపేదల వలసలను, ఆకలి బాధలను, ఆత్మహత్యలను నివారించుటకు 2006వ సం॥లో అప్పటి ప్రభుత్వ హయాంలో వామపక్ష పార్టీల ప్రతిపాదనలతో రూపుదిద్దుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించబడింది. గ్రామ స్వరాజ్యం కొరకు కలలుకన్న మహాత్మాగాంధీ పేరుతో గ్రామాల నుండి వలసలను, ఆకలి బాధలను, ఆత్మహత్యలను నివారించిన ఈ పథకాన్ని ఏవో చిన్న చిన్న లోపాలు ఉంటే సరిదిద్దుకోవడానికి బదులు ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ చట్టానికి మహాత్మాగాంధీ పేరు తొలగించి "వికసిత్ భారత్ జీ రామ్ జీ" అనే పేరును పెట్టడం సరైన పద్ధతి కాదు. ఈ పథకానికి కేంద్రప్రభుత్వం 60% మరియు రాష్ట్ర ప్రభుత్వాలు 40% నిధులను కేటాయించే విధంగా మార్పు చేయడం వలన ఈ పథకం నిర్వీర్యమయ్యే పరిస్థితి ఉంది. ఈ చట్టాన్ని యధాతధంగా వుంచి గతంలో వున్నట్లు ఈ చట్టంలోని హక్కులను మార్పు చేయకుండా కేంద్రం నుండి 90% మరియు ఆయా రాష్ట్రాల నుండి 10% నిధులను యిచ్చి యదాతధంగా వుంచుతూ..ఈ చట్టంలోని లోపాలను గుర్తించి వాటిని నివారించాలని కోరుచున్నాము. ఆయన వెంట సిపిఐ సీనియర్ నాయకులు పార్థసారథి, సిపిఐ మండల కార్యదర్శి రమణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి బాలయ్య, సిపిఐ నాయకులు ఇలప.నాగేంద్రబాబు, లక్ష్మమ్మ, ఆబోతుల.బాలయ్య, బాలు, శ్రీనివాసులు, కోటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

# అధికార మదంతో దాడులు.. బాధితులపైనే కేసులు -జయకుమార్ రెడ్డి ధ్వజం


ప్రజాభూమి ప్రతినిధి - తడ



ప్రతిపక్ష వైయస్ఆర్‌సీపీ నాయకుల పై కూటమి నేతలు దాడులు చేసి చివరకు బాధితులపైనే కేసులు పెట్టే వికృత రాజకీయ క్రీడ రాష్ట్రంలో సాగుతోందని ఇతరులకు ఏ భాష మాట్లాడాలో నీతులు చెప్పే అధికార పార్టీ నాయకులే నీతి బాహ్యంగా ప్రవర్తిస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు బోలింగాలపాడు జయకుమార్ రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలోని తడలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పుట్టుకపై నీచ వ్యాఖ్యలు చేసిన చంద్రబాబుకు ఇతరులు ఎలా మాట్లాడాలన్నది నిర్దేశించే నైతిక హక్కు లేదన్నారు. మాజీ మంత్రి అంబటి.రాంబాబు పై జరిగిన దాడి నుంచి జోగి.రమేష్ ఇంటి పై పెట్రోల్ బాంబులతో జరిగిన దాడి వరకూ అన్నీ పక్కా ప్రణాళికతో టీడీపీ కేంద్ర కార్యాలయం నుంచే రూపొందిన వ్యూహంలో భాగమేనని విమర్శించారు. తిరుమల లడ్డూల తయారీలో వాడిన నెయ్యిలో జంతు కొవ్వు కలిసిందన్న చంద్రబాబు ఆరోపణలు సీబీఐ సిట్ నివేదికతో పచ్చి అబద్ధమని తేలినా రాజకీయ లబ్ధి కోసం ఫ్లెక్సీలు, హోర్డింగులతో దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. లోకేష్ తోడల్లుడికి చెందిన గీతం కాలేజీకి వేల కోట్ల విలువైన భూములు కట్టబెట్టడం, ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతి ఆరోపణల పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరగడంతో దృష్టి మళ్లించేందుకే వైయస్ఆర్‌సీపీ నేతల ఇళ్ల పై దాడులు చేస్తున్నారని చెప్పారు. అధికార మదంతో రెచ్చిపోయి ప్రశ్నించే గొంతులు నొక్కేందుకు ప్రయత్నిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. లా అండ్ ఆర్డర్ పూర్తిగా అదుపు తప్పిందని బీహార్ తరహా పాలనకు కూటమి ప్రభుత్వం తెరతీసిందని పోలీసుల నిష్క్రియతో టీడీపీ గూండాలు రౌడీయిజాన్ని విచ్చలవిడిగా సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. శాంతిభద్రతలను కాపాడలేని ముఖ్యమంత్రి చంద్రబాబు నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎంత భయపెట్టినా..ఎంత అక్రమ కేసులు పెట్టినా..ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు, మోసాలు, అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వైయస్ఆర్‌సీపీ వెనక్కి తగ్గదని ఇలాంటి దాడులకు తగిన మూల్యం చెల్లించే రోజు తప్పకుండా వస్తుందని జయకుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు...

# వైసీపీలో నుంచి జనసేనకు చేరికలు

ప్రజాభూమి ప్రతినిధి - నెల్లూరు టౌన్



నెల్లూరు జిల్లా నెల్లూరు సిటీలో దాదాపుగా వంద మంది మహిళలు స్వచ్ఛందంగా జనసేన పార్టీలో చేరడాన్ని కండువా కప్పి ఆహ్వానించారు. జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల. కర్రెద్దుల.అశోక్, భవాని, కర్నాటి ప్రియా, పద్మ, డివిజన్ ఇన్ఛార్జ్ హరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు 100 మంది మహిళలు స్వచ్ఛందంగా పార్టీలో చేరారు. గతంలో పశువులు అదుపు తప్పితే మెడలో కాడి బరువు వేసే వాళ్ళు ఇప్పుడు ఆంబోతు రాంబాబు కూడా అదే వేయాలి మొదట్లోనే వీడిని కంట్రోల్ చేసి ఉండాల్సింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..చిన్న సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతో వచ్చినప్పుడు తాము పుట్టి పెరిగిన ఈ ప్రాంతంలో అక్క చెల్లెలు, అత్తలు, పిన్నులు కలిసి దాదాపుగా వంద మంది మహిళలు స్వచ్ఛందంగా జనసేన పార్టీలో చేరి మీతో కలిసి ముందుకు నడుస్తామని స్పష్టంగా తెలిపారు. గతంలో ఈ ప్రాంతం నుంచి మద్దతు పొందిన అనేక మంది నాయకులు, ఎంతో ఉన్నత పదవులు పొందినప్పటికీ ప్రజల ఆకాంక్షలను నిలబెట్టుకోలేక ప్రజాధరణకు నోచుకోలేదని వారు అభిప్రాయపడ్డారు. జనసేన పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను మా తోటి జనసైనికులు, వీర మహిళలతో కలిసి బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తామని ముఖ్యంగా మహిళల భద్రత కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. పేదరిక నిర్మూలన అభివృద్ధి కార్యక్రమాల పై కట్టుబడి పని చేస్తున్న పొంగూరు నారాయణతో కలిసి జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా సామాజిక అభివృద్ధికి కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలా జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల, ఏఎంసీ డైరెక్టర్, వీర మహిళ గునుకుల. విజయలక్ష్మి, అశోక్, భవానీ, ప్రియా, బాలాజీ, ఆమని, కార్యాలయం ఇన్చార్జి జమీర్, సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, జనసేన నాయకులు సుధా మాధవ్, గుర్రం కిషోర్, సనత్, మహేశ్ శర్మ, హరి, ప్రసన్న, వర్షన్, బాలాజీ, జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, రెండవ డివిజన్ నాయకులు బాలు, 29వ డివిజన్ నాయకులు, మరియు మూలపేట శివాలయం కమిటీ మెంబర్ హేమచంద్ర, ప్రవల్లిక, శ్రీను, నివేష్, ఖాదురున్నీసా, మధు, సాయి, పవన్, తేజ, శంకర్, శోబా, పద్మ, రంగబాబు, మంజుల, శకుంతల, హసీనా, కృష్ణకుమార్, సుజాత, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు...

# గ్రూప్ 2 లో మెరిసిన ఆణి ముత్యాలకు ప్రోత్సాహకాలు - చాపల.శ్రీనివాసులు

ప్రజాభూమి ప్రతినిధి - కోట





ఏపీపీఎస్సీ ప్రకటించిన గ్రూప్ - 2 పరీక్షా ఫలితాల్లో విజేతలుగా నిలిచిన చిట్టేడు గ్రామానికి చెందిన ఇద్దరు ఆణిముత్యాలను సోమవారం చిట్టేడు సొసైటీ చైర్మన్ చాపల.శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ నేపథ్యంలో కోట మండలంలోని చిట్టేడు గ్రామానికి చెందిన జోక్కా. వెంకటరమణయ్య కుమార్తె జోక్కా.సుష్మిత, అదే గ్రామానికి చెందిన ముత్యాలపాటి. విజయభాస్కర్ సునందమ్మ దంపతుల కుమారుడు ముత్యాలపాటి చైతన్య అను ఇద్దరూ గ్రూప్ -2 పరీక్షా ఫలితాల్లో విజేతలుగా నిలిచారు. ముత్యాలపాటి.చైతన్య అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ పోస్ట్ కు ఎంపికయ్యారు. జోక్కా.సుస్మిత గత నెలలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కూడా ఎంపికయ్యారు. దీనితో ఇరువురు గ్రామంలో యువతకు ఆదర్శంగా నిలవడంతో బంధుమిత్రులు, తోటి ఉద్యోగస్తులు, గ్రామస్తులు అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ మేరకు టీడీపీ నాయకుడు, చిట్టేడు సొసైటీ చైర్మన్ చాపల. శ్రీనివాసులు, సొసైటీ డైరెక్టర్ చంద్రగిరి మధు ఆధ్వర్యంలో ఆణిముత్యాలు ముత్యాలపాటి చైతన్య, జొక్కా.సుస్మితలను వారి వారి నివాసాలకు చేరుకుని వారికి శాలువాలు కప్పి, స్వీట్స్ అందజేసి ప్రోత్సాహక నిమిత్తం కొరకు ఐదు వేల రూపాయలు చొప్పున ఇరివురుకి అందజేయడం జరిగింది. అనంతరం చిట్టేడు సొసైటీ చైర్మన్ చాపల.శ్రీనివాసులు మాట్లాడుతూ..చంద్రగిరి మధు గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం.సునీల్ కుమార్ ఆదేశాల మేరకు విజేతలకు ప్రోత్సాహక నగదు అందజేశామని తెలిపారు. చిట్టేడు గ్రామంలో ఇలాంటి జ్ఞానం కలిగిన ఉన్నతమైన విద్యావంతులు ఉండడం సంతోషదాయకంగా ఉందన్నారు. ఇలాంటి విద్యావంతులను ప్రోత్సహించి భవిష్యత్తులో ఉన్నత శ్రేణిలో ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అభినందనలు తెలియజేశామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చిట్టేడు సొసైటీ చైర్మన్ చాపల. శ్రీనివాసులు, సొసైటీ డైరెక్టర్ మధు, సీఈఓ కరుణాకర్ రెడ్డి, మద్దాలి మాజీ సర్పంచ్ హైమావతి, సొసైటీ సిబ్బంది, కేశవరం టిడిపి నాయకులు, మర్రిబోయిన.కృష్ణయ్య, ఎంపికైన వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు...

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 644 అర్జీలు

### పి జి ఆర్ ఎస్ కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:



ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీ దారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఆర్.గోవింద రావు, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు స్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు దేవేందర్ రెడ్డి, రోజ్ మాండ్ లతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు రెవెన్యూ-419, పంచాయతీరాజ్-47, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్-15, గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ -49, హోమ్ -34, సర్వే శాఖ-12, హౌసింగ్- 2, విద్యుత్ శాఖ-4, పాఠశాల విద్యాశాఖ-2, సాంఘీక సంక్షేమ శాఖ - 1, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ - 4, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ -2, వాటర్ రిసోర్సెస్ -4, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ -4, రూరల్ వాటర్ సప్లై -2, ఫ్యామిలీ వెల్ఫేర్ -9, రూరల్ డెవలప్మెంట్ -2, జి ఎస్ డబ్ల్యు ఎస్ -2, స్కిల్ డెవలప్మెంట్ -2, డిసేబుల్ వెల్ఫేర్ -2, టిటిడి -2, ఫారెస్ట్ -3, ఏడి హ్యాండ్లూమ్స్ -1, డిసిఓ -1, హార్టికల్చర్ - 1, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ -2, ఫిషరీస్ -1, మైన్స్ అండ్ జియాలజీ -1, మెప్మా -3, సివిల్ సప్లైస్ -6, టిడ్కో - 1, తుడా -4, మొత్తం 644 అర్జీలు రావడం జరిగిందని, సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## మాజీ ఎమ్మెల్యే ఎస్ వి నాయుడుకు బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం - ప్రోటోకాల్ ఏఈఓ మోహన్

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తీశ్వర మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్ సీ వి నాయుడు కు దేవస్థానం అధికారులు అందజేసి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని ఆహ్వానించారు. ప్రోటోకాల్ ఏ ఈ ఓ మోహన్, ఆలయ సూపర్డెంట్ నాగభూషణం యాదవ్ తదితర అధికారులు ఎస్ సి వి నాయుడు ను కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలు అందజేశారు. అనంతరం వేద పండితులు ఎస్ సి వి నాయుడు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు బహుకరించారు. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలని, భక్తులకు సదుపాయాలు కల్పించడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఎస్ సి వి నాయుడు సూచించారు. తమవంతు నిర్మాణాత్మ సహకారం అందిస్తామని మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి నాయుడు హామీ ఇచ్చారు.

## వివక్ష అంతం చేద్దాం -- గౌరవం కాపాడుదాం

### - కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు

ప్రజా భూమి ప్రతినిధి
- బుచ్చినాయుడు కండ్రిగ



మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జనవరి 26 నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు నిర్వహిస్తున్న స్పర్శ కుష్టు అవగాహన కార్యక్రమంలో భాగంగా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని కాటూరు ఉన్నత పాఠశాలలో కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ రెడ్డి డాక్టర్ ఉదయ్ కుమార్ ఆదేశాల మేరకు ఆరోగ్య అధికారి వెంకటేశ్వర్లు ఈ సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి మైక్రో బ్యాక్టీరియం లేప్రే అనే బ్యాక్టీరియా వల్ల ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందని తెలిపారు. కుష్టు వ్యాధిగ్రస్తుడు తుమ్మినప్పుడు దగ్గినప్పుడు మాట్లాడినప్పుడు వెలువడే తుంపర్ల ద్వారా ఈ వ్యాధి సంక్రమించే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ వ్యాధి సోకిన తరువాత ఒక సంవత్సరం నుంచి ఐదు సంవత్సరాల లోపు శరీరంపై ఎటువంటి నొప్పి దురద లేకుండా బంగారు వర్ణం గోధుమ వర్ణం లేదా రాగి రంగులో శరీర రంగుకు భిన్నంగా మచ్చలు ఏర్పడతాయని వివరించారు. ఈ మచ్చలను నిర్లక్ష్యం చేస్తే అవి ఎక్కువవడం లేదా పెద్దవిగా మారడం జరుగుతుందని తెలిపారు. ఫలితంగా స్పర్శ జ్ఞానాన్ని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.ఇంకా నిర్లక్ష్యం చేస్తే నరాలపై ప్రభావం చూపి వేళ్లు వంగిపోవడం ముక్కు దూల కూలిపోవడం కనురెప్పలు వెంట్రుకలు రాలిపోవడం చేతులు కాళ్లు పనిచేయకపోవడం వంటి అంగవైకల్యాలు ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పాదాలపై బొబ్బలు రావడం చెప్పులు జారిపోవడం ముఖం చెవులు వీపు మీద నొప్పిలేని బుడిపెలు ఏర్పడడం వంటి లక్షణాలు కనిపించవచ్చని తెలిపారు. శరీరంపై మచ్చలు కనిపించగానే భయపడాల్సిన అవసరం లేదని సిగ్గుపడాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. వెంటనే డాక్టర్‌ను సంప్రదించి పరీక్ష చేయించుకుంటే కుష్టు వ్యాధి అయితే పూర్తిగా ఉచిత చికిత్స ద్వారా నయం చేయవచ్చని అంగవైకల్యం రాకుండా కాపాడుకోవచ్చని తెలిపారు.ప్రతి ఒక్కరూ నెలకు ఒకసారి తమ శరీరాన్ని పరిశీలించుకోవాలని ఏవైనా మచ్చలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం తగదని నిర్లక్ష్యానికి ధర అంగవైకల్యమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు -స్కౌట్స్ అండ్ గైడ్స్ దోహదం

### -ఎంఈఓ లు భువనేశ్వరి, బాలయ్య

ప్రజాభూమి ప్రతినిధి
-శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఆర్పీబిఎస్ ఉన్నత పాఠశాలలో నేటి నుండి 8వ తేదీ స్కౌట్స్ అడ్వాన్స్ స్కౌట్స్ మాస్టర్ శిక్షణ ప్రారంభమయ్యింది. ఈ ప్రారంభ కార్యక్రమానికి ఎంఈఓలు భువనేశ్వరి, బాలయ్య ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంతగానో దోహదం పడుతుందని అన్నారు. ప్రతి పాఠశాలలో స్కౌట్, గైడ్ యూనిట్లు విధిగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు సేవభావం పెంపొందేల కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం తీగల వెంకటయ్య, జిల్లా కమిషనర్లు మునేందర్ రెడ్డి, టి. రమేష్ బాబు, జిల్లా సెక్రెటరీ ఇంచార్జ్ విజయ్ కుమార్, జిల్లా శిక్షణాధికారి జి వెంకటేశ్వర్లు లీడర్ రాష్ట్ర పరిశీలకులు డిఎల్ నారాయణ, యూత్ చైర్మన్ షేక్ అజారుద్దీన్, డిఓసి ఏ వెంకటేశ్వర్లు, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## శివయ్య సేవలో హిమాచల్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ జై రామ్ ఠాగూర్ కుటుంబ సభ్యులు

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి దేవస్థానమునకు శ్రీ జై రామ్ ఠాకూర్, మాజీ ముఖ్యమంత్రి, హిమాచల్ ప్రదేశ్ వారు కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనానికి విచ్చేసి యున్నారు. ఆలయ అధికారులు వారిని సాదరంగా ఆహ్వానించి వారికి అంతరాలయ దర్శనము, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేయడమైనది. కార్యక్రమంలో ఆలయ పి ఆర్ ఓ రవి ఆలయ అధికారులు. కటికం చందు. వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.



# గూడూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్



నెల్లూరు జిల్లా గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు సోమవారం ఉదయం 10 గంటలకు కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సహాయ సహకారాలతో సొంత ఖర్చులతో ప్రతినెల నిరంతరాయంగా కొనసాగిస్తున్న కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా..వ్యవహరించిన డాక్టర్ ప్రసన్న చేతుల మీదగా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు నిరుపేదలైన బాలింతలకు,100 మందికి పండ్లు, బ్రెడ్లు, బిస్కెట్స్, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు కటకం. శ్రీనివాసులు మాట్లాడుతూ.. దేవుడు ఆశీస్సులతో దాతల సహాయ సహకారంతో ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన మా కృప సేవ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు. మా సభ్యులు సహాయ సహకారాలతోనే ప్రతి నెల క్రమం తప్పకుండా నిరంతరాయంగా హాస్పిటల్ నందు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని నిరుపేదలు ఎక్కడుంటే అక్కడ మా కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ ఉంటుందని తెలియజేశారు. డాక్టర్ ప్రసన్న మాట్లాడుతూ..కృప సేవ చారిటబుల్ ట్రస్ట్ ప్రతి నెల ప్రభుత్వ హాస్పిటల్ నందు క్రమం తప్పకుండా బాలింతలకు, పేషెంట్లకు పండ్లు, బ్రెడ్లు, బిస్కెట్స్, వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం చాలా సంతోషమని దూర ప్రాంతాల నుండి హాస్పిటల్ కి వచ్చే పేద ప్రజలకు ట్రస్ట్ సభ్యుల వారు చేస్తున్న ఇటువంటి సేవలు ఎందరికో స్ఫూర్తినిస్తాయని తెలిపారు. సమాజ సేవ చేతిలో ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కటకం.శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు, అత్తి మంజూరి గోపాల్, కసుకుర్తి. కోటేశ్వరరావు, కన్వీనర్ రమేష, సభ్యులు చవల సురేంద్ర, పేయ్యల. రమణయ్య, ఎస్ కే ముజీఫ్, పెరిమేటి చెంచయ్య, కోడి శివ, తదితరులు పాల్గొన్నారు...

# వైసీపీ నేత అంబటి.రాంబాబు వ్యాఖ్యలకు నిరసనగా టిడిపి నేతలు -రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం

ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ




తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఏం.సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వైసిపి నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు అనుచితమైనవని అవి రాజకీయ హుందాతనానికి విరుద్ధమని టిడిపి నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజాజీవితంలో ఉన్న వ్యక్తులు సంయమనం, బాధ్యతతో మాట్లాడాల్సిన అవసరం ఉందని వారు స్పష్టం చేశారు. నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి విశేష సేవలు అందించడమే కాకుండా.. పరిపాలనా నైపుణ్యంతో దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందిన నాయకుడని టిడిపి నేతలు తెలిపారు. అలాంటి వ్యక్తి పై అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని ఇది ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే చర్యగా వారు అభిప్రాయపడ్డారు. రాజకీయ విమర్శలకు హద్దులు ఉండాలని వ్యక్తిగత దూషణలకు పాల్పడటం ప్రజల్లో అనవసర ఉద్రిక్తతలకు దారితీస్తుందని టిడిపి నాయకులు హెచ్చరించారు. అంబటి. రాంబాబు చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవడంతో పాటు, ఆయన పై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత వర్గాలను వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా అంబటి.రాంబాబు దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన మండల విద్యాధికారి మునిసుబ్రహ్మణ్యం

ప్రజా భూమి ప్రతినిధి
బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి ఎన్ కండ్రిగ మండలంలోని కుక్కంబాకం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని మండల విద్యాధికారి ఎ. మునిసుబ్రహ్మణ్యం శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను దగ్గరుండి పరిశీలించారు. వంటశాల పరిశుభ్రత పాత్రల శుభ్రత తాగునీటి సౌకర్యం మెనూ ప్రకారం భోజనం తయారీ తదితర అంశాలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లలకు ప్రతిరోజూ పోషక విలువలు కలిగిన ఆహారం సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.భోజనం తయారీలో ఉపయోగించే బియ్యం కూరగాయలు నూనె తదితర సామగ్రి నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వంట సిబ్బందికి ఆదేశించారు. వంట చేసే సమయంలో శుభ్రత తప్పనిసరిగా పాటించాలని ఆరోగ్య భద్రతా ప్రమాణాలను అనుసరించాలని సూచించారు. పిల్లలకు భోజనం వడ్డించే సమయంలో క్రమశిక్షణ పాటించాలని తెలిపారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడి భోజనం రుచి నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల హాజరు పెంచడంలో మధ్యాహ్న భోజన పథకం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.పాఠశాలలో రికార్డులు హాజరు పట్టికలు మెనూ రిజిస్టర్‌ను పరిశీలించిన ఆయన ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించాలని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు వంట సిబ్బంది పాల్గొన్నారు.

# 7ఎస్ సైడ్ ఫుట్ బాల్ విజేత ఎన్.ఎఫ్.సి

ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట



నెల్లూరు జిల్లా కొత్తూరు గ్రామంలో జరిగిన 7ఎస్ సైడ్ ఫుట్ బాల్ టోర్నమెంట్ లో తిరుపతి, నెల్లూరు, ప్రకాశం జిల్లాల 7ఎస్ సైడ్ ఫుట్ బాల్ టోర్నమెంట్ లో నాయుడుపేట ఫుట్ బాల్ క్లబ్ జట్టు వారు గెలుపొందారు. ఈ టోర్నమెంట్లో 14 జట్లు పోటీ పడ్డాయి. నాయుడుపేట ఫుట్ బాల్ క్లబ్ ఎన్.ఎఫ్.సి జట్టు తన సత్తా చాటి టోర్నమెంట్ విజేతగా కప్పు సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా గెలుపొందిన నాయుడుపేట ఫుట్ బాల్ క్లబ్ క్రీడాకారులకు కొత్తూరు ఫుడ్ బాల్ క్లబ్ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి కోటంరెడ్డి.గిరిధర్ రెడ్డి కప్పుతో పాటు నగదు బహుమతిని అందజేసి, అభినందనలు తెలియజేశారు. అనంతరం నాయుడుపేట ఫుడ్ బాల్ క్లబ్ క్రీడాకారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట ఫుడ్ బాల్ క్లబ్ కోచ్ షేక్.గౌస్ బాషా, సిరాజ్, అరుణ్ కుమార్, వినోద్ పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు...

# రాష్ట్ర ప్రభుత్వాలపై భారం వెయ్యొద్దు కేంద్ర ప్రభుత్వమే పూర్తిగా భరించాలి -వి బి జి రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలి

- ఉపాధి హామీ'కి మోడీ తూట్లు
- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్




ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట:

ఉపాధి హామీ చట్టానికి మోడీ తూట్లుబడుస్తూ హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయాలని ఆలోచనతో తీసుకొచ్చిన విబి జీ రాంజీ చట్టాన్ని రద్దు చేస్తూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్ చేశారు. సిపిఐ, ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, (బికేయంయు ) ఆధ్వర్యంలో రేణిగుంట మండలం ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన ధర్నా జరిగింది ఈ ధర్నా నుద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ దేశంలోని నిరుపేదలకు వలసలు నివారణ, గ్రామీణ పేదల ఆర్థిక భరోసా కల్పించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణఉపాధి హామీ పథకానికి మోడీ ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని అన్నారు. ఈ పథకం వల్ల పేద ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడి బ్యాంకు మెట్లు ఎక్కగలుగుతున్నారని రిజర్వ్ బ్యాంకు కితాబు ఇచ్చింది అన్నారు. ఈ పథకానికి 'వి బి జీ రాంజీ' అనే పేరు మార్చి గ్రామీణ పేదల ఆర్థిక పరిస్థితి పై దెబ్బ కొట్టే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఈ పనిని తక్షణం మానుకొని పాత చట్టం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాత పథకంలో రాష్ట్ర ప్రభుత్వం 10% కేంద్ర ప్రభుత్వం 90% నిధులు కేటాయింపు జరిగేదని దానిని మార్చి ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం 40% కేంద్ర ప్రభుత్వం 60 శాతం గ్రాంట్లు ఇవ్వడం అసాధ్యం అని అన్నారు. ఉపాధి హామీ పనుల కేటాయింపు నిర్వహణ పూర్తిగా కేంద్ర ప్రభుత్వం అధీనంలోకి వెళ్లడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటుందని అప్పుడు రాష్ట్ర అభివృద్ధి కొంతమేర కుంటు పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న అధికార ప్రతిపక్షం ఈ పథకం మార్పు చేయడం విషయంలో మౌనం వహించడం అత్యంత దుర్మార్గం అన్నారు. కావున తక్షణం కేంద్ర ప్రభుత్వం వి బి జి రామ్ జి పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పల్లెపాటి బాలకృష్ణయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు దేశవ్యాప్తంగా కోట్ల మంది ఉపాధి హామీ కూలీలుగా పనులు చేసుకుంటూ జీవిస్తున్నారని ఇలాంటి పథకాన్ని నెర్వేదం చేయాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది అని హెచ్చరించారు మహాత్మా గాంధీ జాతీయ గ్రామాన్ని ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసేంతవరకు రాష్ట్రవ్యాప్తంగా పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి నదియా రేణిగుంట సిపిఐ మండల కార్యదర్శి వైయస్ మణి ఏఐటీయూసీ కార్యదర్శి కార్తీకు మురళి రజాక్ సెల్వ యూత్ ఫెడరేషన్ నాయకులు భాను శివగామి మనీ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లా పరిధిలో పోలీస్ సెక్షన్ 30 యాక్ట్ అమలు

- తిరుపతి జిల్లా యస్పి ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ వెల్లడి
- పోలీస్ సెక్షన్ 30 యాక్ట్ అమలు
- శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ సెక్షన్ 30 యాక్ట్
- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుస్తు చర్యలు
- తిరుపతి జిల్లా పరిధిలో ఒక నెల రోజుల పాటు పోలీస్ సెక్షన్ 30 యాక్ట్
- 01-02-2026 నుండి 28-02-2026 వరకు 30 పోలీస్ చట్టం అమలు
- జిల్లా యస్పి ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్.



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

తిరుపతి జిల్లా పరిధిలో వివిధ రాజకీయ పార్టీలు, సంఘాలు, సంస్థలు ఒకే సమయంలో లేదా ఒకే ప్రదేశంలో ర్యాలీలు, ఊరేగింపులు, బహిరంగ సభలు నిర్వహించే అవకాశాల వల్ల శాంతి భద్రతలకు భంగం కలిగే పరిస్థితులు ఏర్పడే అవకాశమున్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ఈ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ తెలిపారు.

**జిల్లా ఎస్పీ ఉత్తర్వులు** : తిరుపతి జిల్లా యస్పి ఉత్తర్వుల ప్రకారం, 01-02-2026 నుండి 28-02-2026 వరకు ఒక నెల కాల వ్యవధి తిరుపతి జిల్లా పరిధిలో ర్యాలీలు, ఊరేగింపులు, బహిరంగ సభలు నిర్వహించడం పై నియంత్రణలు అమల్లో ఉంటాయని వెల్లడించారు. ప్రజా ప్రదేశాల్లో ఏదైనా సభ లేదా ఊరేగింపు నిర్వహించదలచిన పక్షంలో ముందస్తుగా సంబంధిత అధికారుల నుండి లిఖితపూర్వక అనుమతి తప్పనిసరిగా పొందవలసి ఉంటుంది. దరఖాస్తులో సభ, ర్యాలీ నిర్వహించే ప్రదేశం, సమయం తదితర వివరాలు స్పష్టంగా పేర్కొనాలి. పరిస్థితులనుబట్టి మంజూరు చేసిన అనుమతిని ఎప్పుడైనా రద్దు చేసే హక్కు పోలీసు శాఖకు ఉంటుంది. వివాహాలు, అంత్యక్రియలు మరియు వాటికి సంబంధించిన కార్యక్రమాలకు ఈ ఉత్తర్వులు వర్తించవు. ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారి పై పోలీస్ యాక్ట్ – 1861 మరియు ఇతర వర్తించే చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని యస్పి తెలిపారు. ప్రజలు, సంఘాలు, సంస్థలు ఈ ఉత్తర్వులను గౌరవించి పోలీసు శాఖకు సహకరించాలని యస్పి కోరారు...

# ఉపాధి హామీ పథకాన్ని పేదలకు అందుబాటులోకి తీసుకురావాలి -సత్యవేడు నియోజకవర్గ సిపిఐ నాయకుడు చిన్నిరాజ్

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:




ఉపాధి హామీ పథకాన్ని పేదలకు అందుబాటులోకి తీసుకురాకుండా కొత్త పేర్లతో నిర్వీర్యం చేయడం చాలా దారుణమన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో పలువురు ఉపాధి కూలీలు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సత్యవేడు నియోజకవర్గ సిపిఐ నాయకుడు చిన్నిరాజ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మునుపటిలాగా యధాతథంగా కొనసాగించాలన్నారు. అయితే ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగించి వికసిత్ భారత్ పేరుతో ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావడం హేతుబద్ధంగా లేదన్నారు. గతంలో ఈ పథకానికి 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం సమకూర్చిందన్నారు.అయితే ప్రస్తుతం కేంద్రం తీసుకొచ్చిన ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులు విడుదల చేయాల్సి ఉందన్నారు. దీంతోపాటు ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినాలు పెంచాల్సింది పోయి సద్భినంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.పైగా పథకంలో పనులను గుర్తించడం రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం కల్పించాలన్నారు.ఉపాధి హామీ పథకంలో లోపాలుంటే సరి చేయాల్సింది పోయి ఏకంగా పథకం నిర్వీరమయ్యేటట్టు చట్ట సవరణలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఉపాధి హామీ పథకం దానం కాదు అది కూలీల హక్కు అన్నారు. స్వాతంత్రం సిద్ధించి ఎనిమిది దశాబ్దాలు పూర్తి కావస్తున్న ఇంకా దేశంలో పేదరికం పోలేదన్నారు.పైగా గ్రామాల నుంచి పట్టణ వైపు వలసలు పెరుగుతున్నాయన్నారు. ఇలాంటి దయనీయ పరిస్థితుల్లో ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు పనులు కల్పించి వారిని ఆర్థికంగా ఆదుకోవాల్సింది పోయి వ్యవసాయ కూలీలు భూస్వామ్ల గుప్పెట్లో బతకాల్సిన పరిస్థితి తీసుకురావడం కేంద్ర ప్రభుత్వానికి తగదన్నారు. అందుకని గతంలో లాగా ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేసి కూలీలకు పనులు కల్పించడంతోపాటు వారి బతుకుకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. తదనంతరం స్థానిక ఎంపీడీవో చంద్రశేఖర్, పరిపాలనాధికారి త్రివిక్రమరావుకు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఆంబాకం చిన్నిరాజ్ వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో పలువురు సిపిఐ నాయకులు,ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# ఎస్ ఏ ఎల్ సి భూములను కాపాడండి

- వినతి పత్రం అందుకున్న తహశీల్దార్ చంద్రశేఖర్
- ఎస్ ఏ ఎల్ సి కి సంబంధించిన భూములను అమ్మే హక్కు ఎవరికీ లేదు

ప్రజాభూమి ప్రతినిధి – రేణిగుంట:



రేణిగుంట మండలంలోని గాజులమండ్యం పంచాయతీ పరిధిలో ఉన్న కేవీఎల్ఎం ఆసుపత్రి కాంపౌండ్ లోని ఎస్ ఏ ఎల్ సి కి సంబంధించిన భూములు అన్యా క్రాంతానికి గురి కాకుండా కాపాడాలని కేవీఎల్ఎం ఆసుపత్రి కాంపౌండ్ ప్రజలు కోరుతున్నారు. సోమవారం రేణిగుంట తహశీల్దార్ కార్యాలయంలో ఎస్ ఏ ఎల్ సి కి సంబంధించిన భూములను కాపాడాలని కేవీఎల్ఎం ఆసుపత్రి గ్రామ ప్రజలు తహశీల్దార్ చంద్రశేఖర్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కేవీఎల్ఎం ఆసుపత్రి కాంపౌండ్ ప్రజలు మాట్లాడుతూ రేణిగుంట మండలం, గాజులమండ్యం గ్రామ పరిధిలో 150 సంవత్సరాల చరిత్ర కలిగిన ఎస్ ఏ ఎల్ సి కి సంబంధించిన భూములలో 76/1 లో ఆరు ఎకరాల భూమి అన్యాక్రాంతానికి గురి అయినది అని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఈ భూములకు సంబంధించిన రిజిస్ట్రేషన్ చల్లవు అని చెబుతున్నారు. ఆదివారం నాడు ఉదయం 10:30 గంటలకు సర్వే నంబర్ 76/1 లోని బంగాళాని కొంత మంది జెసిబితో పడగొట్టడానికి ప్రయత్నించడం జరిగిందన్నారు. వెంటనే కె.ఎల్.ఎమ్ ఆసుపత్రి కాంపౌండ్ స్థానికులందరూ అప్రమత్తమై వీఆర్వో, ఆర్ఐలకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయడమైనదన్నారు. సౌత్ ఆంధ్రా లూథరన్ చర్చికి సంబంధించిన భూములను, అనుభవించడానికి తప్ప అమ్మే హక్కు ఎవరికీ లేదన్నారు. ఎస్ ఏ ఎల్ సి భూముల మీద అడిషనల్ కోర్టు తిరుపతి ఓ పి 34/2004 లో అప్పీలు వేయగా 2009 లో ఎస్ ఏ ఎల్ సి చర్చికి సంబంధించిన ఆస్తులు అమ్మకూడదు అని ఆర్డర్ ఇవ్వడం జరిగిందన్నారు. హై కోర్ట్ నందు సి ఆర్ పి 1147/2012 కేసు నందు కూడా ఆస్తులు అమ్మకూడదని ఆర్డర్ ఉందని తెలిపారు. ఈ కేసులు కోర్టులో పెండింగ్లో ఉన్నందున చర్చి ఆస్తులను ఎవరు అమ్మడానికి వీల్లేదన్నారు. కోర్టులో ఆర్డర్స్ ఉన్నాకూడా కోర్టులను ధిక్కరించి ఎస్ ఏ ఎల్ సి భూములు అమ్మడం చాలా దారుణమన్నారు. కావున ప్రభుత్వ అధికారులు ఎస్ ఏ ఎల్ సి భూములకు సంబంధించిన ఆస్తుల పూర్వపరాలను పరిశీలించి, అన్యాయంగా భూములు అమ్మిన వారిపై, కొనుగోలు చేసిన వారిపై తగ్గు చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. చర్చి భూములపై సర్వహక్కులు కేవీఎల్ఎం ఆసుపత్రి కాంపౌండ్ ప్రజలు కాపాడుకునే విధంగా హక్కును కల్పించాలని కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ చంద్రశేఖర్ స్పందిస్తూ సౌత్ ఆంధ్రా లూథరన్ చర్చికి సంబంధించిన భూములను, అనుభవించడానికి తప్ప అమ్మే హక్కు ఎవరికీ లేదన్నారు. ఎస్ ఏ ఎల్ సి కి సంబంధించిన డాక్యుమెంట్లను పరిశీలించి నోటీసులు జారీ చేస్తామన్నారు. ఎవరు కూడా ఇందులో ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. ప్రభుత్వం ఎల్లపుడు ప్రజలకు అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కేవీఎల్ఎం ఆసుపత్రి కాంపౌండ్ ప్రజలు నవీన్, సుమన్, సూర్యకుమార్, చార్లెస్, వినోద్, శ్రీకర్, అరుణ్ కుమార్, సోలోమన్, జోఎల్, నోవాహ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగో వార్డ్ సాలికాలనీ నందు రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి -వెంకటగిరి టౌన్



తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణం 4వ వార్డు సాలికాలని 2వ సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రెవెన్యూ గ్రామసభలో భాగంగా ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సూచనలు మేరకు ఎమ్మార్వో నరసింహారావు, తెలుగుదేశం పార్టీ 4వ వార్డ్ టిడిపి నాయకులు యూనిట్ ఇంచార్జ్ కొంతు ముని వెంకటరత్నం పట్టాదారులకు పాసు పుస్తకదారులు పంపిణీచేశారు. ఈ సందర్భంగాగొంతు ముని వెంకటరత్నం మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సర్వే రాళ్లపై గత ప్రభుత్వంలో వారి ఫోటోలు, పాస్ పుస్తకాల్లో వారి ఫోటోలు వేసుకొని రైతులను భయభ్రాంతులకు గురి చేశారని తెలిపారు. మీ భూములను కాజేసే ప్రయత్నం గత ప్రభుత్వం చేసిందని తెలిపారు. ఆ పాస్ పుస్తకాలను రద్దు చేసి రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు కూటమి ప్రభుత్వం అందిస్తోందని, మీ ఆస్తులు మీ పేరు మీదే ఉండాలనే ఉద్దేశంతో మీ భూములను కూటమి ప్రభుత్వం కాపాడిందని తెలిపారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన పట్టాదారు పాస్ పుస్తకాన్ని చూపిస్తూ ఇది పార్టీకి చెందిన పాస్ పుస్తకం అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సచివాలయం సిబ్బంది, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నగిరి నియోజకవర్గంలో ఉన్న ప్రతి పేదవాడికి ఇంటి స్థలం ఇవ్వాలి

- పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలాలు కేటాయించాలి
- నగిరి సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య డిమాండ్





ప్రజాభూమి ప్రతినిధి - నగిరి

తిరుపతి జిల్లా నగిరి మున్సిపాలిటీలోని తొమ్మిదవ వార్డులో గ్రామ సభ సమావేశం నిర్వహించడం జరిగింది. వార్డు కమిటీ అధ్యక్షులు మహేంద్ర, నాగూర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా సిపిఐ పార్టీ నగిరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య పాల్గొని మాట్లాడుతూ..నగిరి పట్టణ పరిధిలో మరియు నియోజకవర్గంలో ఉన్న పేదలకు అర్హులు అయిన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు కేటాయించాలి. పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ఇస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గతంలో పట్టణంలో ఉన్న పేదలకు గుర్తించి వ్యక్తిగత అర్జీలను ఇంటి స్థలాల కోసం ఇచ్చి అధికారులు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఇంతవరకు ఎవరికీ ఇంటి స్థలాలు కేటాయించలేదు. కావున ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి లబ్ధిదారులను గుర్తించాల్సిందిగా సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తున్నది. విజయపురం మండలంలోని పాతార్కాడు పేదలకు ఇంటి స్థలాలు చూపించాలని గతంలో కె.వి. పురంలో దళితులకు ఇచ్చిన 78 ఇంటి పట్టాలను స్థలం ఉన్నా కూడా అధికారులు వారికి భూములను చూపించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు భూమి చూపించకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆక్రమించుకుంటామని అధికారులకు గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన విధంగా పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఇంటి స్థలాల పైన భవిష్యత్తు కార్యక్రమానికి శ్రీకారం చుడతామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య, సిపిఐ పార్టీ 9వ వార్డు గ్రామ కమిటీ నాయకులు మహేంద్ర, నాగూర్, సురేష్, ముత్తు రాజవేలు, దిల్లిబాబు, సుబ్రమణ్యం, జేమ్స్, మేరీ, నందిని, దేవానమ్మ, బుజ్జమ్మ, బేబీ, ఆశ, కల్పన, యేసయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## తిరుమల శ్రీవారి భక్తులకు శుభవార్త - ఇక నుంచి మరింత వేగంగా స్వామివారి దర్శనం. తగ్గనున్న వెయిటింగ్

ప్రజాభూమి ప్రతినిధి - తిరుమల



శ్రీవారి భక్తులకు టీటీడీ మరో శుభవార్త అందించింది. స్వామి వారి దర్శనం భక్తులకు వేగంగా జరిగేందుకు అనేక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా అత్యాధునిక ఏఐ టెక్నాలజీని మరింతగా ఉపయోగించుకునేందుకు సిద్ధమవుతోంది. తిరుమలలో అన్నీ చోట్ల ఈ ఏఐ కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు. దీని వల్ల భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు అంచనా వేసి దర్శనం వేగంగా జరిగేలా చేయనున్నారు. ఏఐ టెక్నాలజీతో నడిచే ఈ ఫేష్ రికగ్నేషన్ సీసీ కెమెరాల ద్వారా భక్తుల రద్దీని అధికారులు ఎప్పటికప్పుడు వేగంగా అంచనా వేయవచ్చు. భక్తుల రద్దీ ఎక్కడ ఎలా ఉందనే విషయాన్ని తెలుసుకోవడం వల్ల వేగంగా శ్రీవారి దర్శనం వేగంగా జరిగేలా ఏర్పాట్లు చేయనున్నారు.

**వేగంగా స్వామివారి దర్శనం :** ఆలయ పరిసర ప్రాంతాలు, మాడ వీధుల్లో ఈ ఏఐ ఆధారిత కెమెరాలను టీటీడీ ఏర్పాటు చేసింది. వీటి ద్వారా భక్తుల కదలికలను తెలుసుకోనున్నారు. ఈ సీసీ కెమెరాలను వైకుంఠం క్యాకాంప్లెక్స్ - 1లోని ఏఐ ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్‌కు అనుసంధానిస్తారు. దీంతో డ్యూటీలో ఉన్న అధికారులు నిరంతరం భక్తుల రద్దీ ఎలా ఉందనే విషయాలను గమనించవచ్చు. భద్రత కోసం కూడా ఇవి ఉపయోగపడనున్నాయి. ఎక్కడైనా తొక్కిసలాట జరిగినా అధికారులకు క్షణాల్లో తెలిసిపోతుంది. ఈ ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసిన తర్వాత తిరుమలలో దర్శనాల వేగం బాగా పెరిగింది. ఇటీవల వైకుంఠ ఏకాదశి సందర్భంగా రికార్డు స్థాయిలో భక్తులకు దర్శనాలు వేగంగా కల్పించారు. ఈ సెంటర్ ద్వారా భక్తుల అంచనాను ముందుగానే తెలుసుకోవడం వల్ల దర్శనాల వేగం పెరిగిందని అధికారులు చెబుతున్నారు.

**భక్తులకు భద్రత :** ఈ ఏఐ ఆధారిత సీసీ కెమెరాలు, కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటుతో డిసెంబర్, జనవరిలో భక్తులకు వేగంగా శ్రీవారి దర్శనం జరిగింది. వేగంగా దర్శనాలు జరుగుతుండటంతో భక్తులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఇటీవల రథసప్తమి సందర్భంగా కూడా మాడా వీధుల్లో ఈ ఏఐ కెమెరాల ద్వారా భద్రతను పర్యవేక్షించారు. రానున్న రోజుల్లో ఈ టెక్నాలజీని మరింతగా ఉపయోగించుకోవడం వల్ల భక్తులు గంటల పాటు దర్శనం కోసం క్యూలైన్లు, కాంప్లెక్సుల్లో వేచి ఉండాల్సిన అవసరం ఉండదు. ఈ ఏఐ ఆధారిత కెమెరాల సహాయంతో వాహన సేవలను కూడా పర్యవేక్షించనున్నారు. వాహన సేవలను ఎంత మంది భక్తులు దర్శించుకుంటున్నారనే వివరాలు కూడా ఈజీగా తెలుసుకోనున్నారు...

## చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి - నాని మీడియా సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి - చంద్రగిరి




తిరుపతి జిల్లా చంద్రగిరిలో మీడియా సమావేశంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి.నాని మాట్లాడుతూ.. చంద్రబాబు, లోకేష్ లపై జోగి రమేష్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాను అని అన్నారు. జోగి.రమేష్ తుమ్మలగుంటలో ప్రెస్ మీట్ పెట్టి లోకేష్ పై నోటికొచ్చినట్లు మాట్లాడాడు అని అన్నారు. ఒళ్ళు దగ్గర పెట్టుకో..జోగి.రమేష్ ను హెచ్చరించిన ఎమ్మెల్యే నాని. తెలుగుదేశం పార్టీ క్రమ శిక్షణతో కూడిన పార్టీ. చంద్రబాబు, లోకేష్ మాకు క్రమశిక్షణ నేర్పించారు. ప్రెస్ మీట్ తరువాత జోగి రమేష్ ను చంద్రగిరి దాటనివ్వకుండా అడ్డుకుని ఉంటాం అని అన్నారు. వైసిపి నేతల లాగా మేము రౌడీలం కాదు..కుల, మతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా జోగి.రమేష్, చెవిరెడ్డి వ్యాఖ్యలు చేస్తున్నారు. చెవిరెడ్డి జైలు నుంచి బయటకు రాకూడదని వైసిపి నేతలే ప్రార్థనలు చేశారు. కూటమి నేతలు చెవిరెడ్డి.భాస్కర్ రెడ్డి గురించి ఎక్కడా ఆలోచించడం లేదు. నా పై హత్యాయత్నానికి ప్రయత్నించిన వారిని కూడా నేను వదిలేశా..అని ఎమ్మెల్యే అన్నారు. చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధిపైనే నేను ప్రత్యేక దృష్టి పెట్టా అని ఎమ్మెల్యే అన్నారు. 2029లో చంద్రగిరి ఎమ్మెల్యేగా నేనే గెలుస్తా.. ఘనంగా తెలిపారు. రాష్ట్రంలోను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి వెళ్తుంది అని ఎమ్మెల్యే తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించకూడదనే కూటమి ప్రభుత్వం సంయమనం పాటిస్తున్నము అని ఎమ్మెల్యే తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో వైసిపి నేతలు అల్లర్లు సృష్టించాలని చూస్తున్నారు. టిడిపి, జనసేన, బీజేపీ ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలిని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కల్తీ నెయ్యి పై మరింత లోతుగా విచారణ జరగాల్సిన అవసరం ఉంది. కల్తీ నెయ్యి వ్యవహారంలో చెవిరెడ్డి.భాస్కర్ రెడ్డి ప్రమేయం కూడా ఉందన్న అనుమానం ఉంది. అప్పటి టిటిడి పాలకమండలి సభ్యులందరినీ విచారించాలి అని ఎమ్మెల్యే పులివర్తి. నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## కొట్టే సాయిని అంగరంగా వైభవంగా ఆహ్వానించిన జనసేన జనసేన థామస్

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం



జనసేన పార్టీ శ్రీకాళహస్తీశ్వరా ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ అనిల్ రెడ్డి ని కె. వి.బి. పురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు వి థామస్ కార్యదర్శి సతీష్,సంయుక్త కార్యదర్శి నరేష్,కిరణ్, మునేంద్ర,విజయ్ కుమార్,రా జేష్,విజయ్, సిద్దు,పాపయ్య, కూటమి నాయకులు జనసేన నాయ కులు ఘనంగా గజామల,కిరీటంతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా థామస్ మాట్లాడు తూ, సాధార ణ కార్యకర్త స్థాయి నుంచి అంధ్రప్ర దేశ్ గర్వించే స్థాయి వరకు ఎదిగిన కొట్టే సాయి అన్న,ప్రస్తావనం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. అత్యన్నతమైన స్థాయికి వెళ్లడం జనసేన పార్టీ నాయకులుగా మాకందరికీ గర్వకారణమని థామస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అనిల్ రెడ్డి ,పులి శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి జయప్రకాష్,యంజియం మేనేజర్ మధు,సత్యవేడు యస్సి సెల్ అధ్యక్షులు వి సాదు బాబు,రామచంద్రయ్య,స్టాలిన్ కేవీబీపురం మండల కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కోదండ రాముని పేటోత్సవంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి..!

ప్రజా భూమి ప్రతినిధి,
తిరుపతి రూరల్





తిరుపతి రూరల్ మండలం కూపూచంద్ర పేట గ్రామంలో నిర్వహించిన శ్రీ కోదండ రాముని పేటోత్సవంలో రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి హాజరయ్యారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆయన ఆలయం వద్దకు వెళ్లగానే స్థానిక పార్టీ నాయకుడు తులసీ రామిరెడ్డి సాదరంగా ఆహ్వానించి దైవ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయం వద్ద ఆయన చేత భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో రాష్ట్ర కేటాయింపుల పై తుడా చైర్మన్ డాలర్స్.దివాకర్ రెడ్డి హర్షం

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి



తిరుపతి పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తుడా చైర్మన్ డాలర్స్.దివాకర్ రెడ్డి, కేంద్ర బడ్జెట్ - 2026 పై హర్షం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధికి, ముఖ్యంగా రాయల సీమ ప్రాంత పురోగతికి ఎలా దోహదపడుతుందో వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బడ్జెట్‌లో ఆశించిన రీతిలో ప్రాధాన్యత కల్పించిందని ఇది రాష్ట్ర పునర్నిర్మాణానికి ఎంతగానో తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు. రాజధాని అమరావతి నిర్మాణానికి అవసరమైన నిధుల కేటాయింపు మరియు పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు కేంద్రం చూపుతున్న చొరవ హర్షణీయమన్నారు. కొప్పర్తి వంటి పారిశ్రామిక కారిడార్లకు మరియు వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీల ద్వారా తిరుపతి చుట్టు పక్కల ప్రాంతాలు పారిశ్రామికంగా ఎదిగే అవకాశం ఉందని తెలిపారు. రైల్వే కనెక్టివిటీ, జాతీయ రహదారుల విస్తరణలో తిరుపతికి ప్రాధాన్యత దక్కిందన్నారు. ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ఈ బడ్జెట్ ఊతమిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదాయపు పన్ను రాయితీలు మరియు వ్యవసాయ రంగం పై పెట్టిన పెట్టుబడులు సామాన్యులకు, రైతులకు ఎంతో మేలు చేకూరుస్తాయని దివాకర్ రెడ్డి, అభిప్రాయపడ్డారు. రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్ లో అధిక మొత్తంలో కేటాయింపులు ఓర్వలేక వైఎస్ఆర్సీపీ డైవర్షన్ రాజకీయాలు చేస్తుందని ఎద్దేవా చేశారు. లడ్డు కల్తీ వ్యవహారం, అంబటి.రాంబాబు చంద్రబాబు పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దీనికి నిదర్శనం అన్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, అభివృద్ధి వైపు పరుగుపెట్టిస్తుంటే చూసి ఓర్వలేక వైఎస్ఆర్సీపీ అనవసరమైన రాజకీయాలు చేస్తున్నదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో తుడా పరిధిని మరింత సుందరంగా.. పారిశ్రామికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. ఈ మీడియా సమావేశంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, గ్రీనరీ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సదాశివం, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు యశ్వంత్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆర్సి.ముని కృష్ణ, వూక.విజయ కుమార్, జెబి శ్రీనివాసులు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## ఎంజీఎం స్కూల్ ఆండ్రాయిడ్ రోబోటిక్స్ క్విజ్ పోటీలు

### - ఎంజీఎం డైరెక్టర్ గుడ్లూరు, మయూర్

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తిలోని ఎంజీఎం స్కూల్ నందు ఆండ్రాయిడ్ రోబోటిక్స్ లో నేషనల్ లెవెల్ లో క్విజ్ కాంపిటీషన్ ఫలితాల్లో ప్రైమరీ క్యాటగిరీలో 4 క్లాస్ టీమ్ 5 మంది విన్నర్స్ 5 క్లాస్ టీమ్ 5 మంది రన్నర్స్, అదేవిధంగా మిడ్ క్యాటగిరిలో 6 క్లాస్ టీమ్ 5 మంది విన్నర్స్ 7 క్లాస్ 5 మంది రన్నర్స్,హయ్యర్ కేటగిరీలో 9 క్లాస్ టీమ్ 5 మంది విన్నర్స్ 8 క్లాస్ టీమ్ 5 మంది రన్నర్స్ సెలెక్ట్ అయ్యారు. సెలెక్ట్ అయిన వీరు అందరూ చెన్నైలో జరగబోయే నేషనల్ లెవెల్స్ లో 300 స్కూల్ తో కలిపి వీరికి క్విజ్ కాంపిటీషన్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ మా స్కూల్ నుండి 30 మంది విద్యార్థులు ఆండ్రాయిడ్ రోబోటిక్ లో సెలెక్ట్ అయ్యి చెన్నైలో నేషనల్ లెవెల్ లో జరుగు దాదాపు ఇండియా వైడ్ 300 స్కూల్స్ పాల్గొనబోయే విద్యార్థులతో పోటీ పడుతున్నందుకు సంతోషంగా ఉందని విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ ఇంకా మరెన్నో కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అయ్యే విధంగా మా స్కూల్ విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చి దిద్దుతున్నందుకు ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ మరియు ఎంజీఎం స్కూల్ హెడ్మాస్టర్ మునిరత్నం నాయుడు మరయు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ముక్కోటి శివాలయంకు వంశపార్యపరంగా చైర్మన్ గా బాధ్యతలు

### ముక్కోటి శివాలయం చైర్మన్ కు అభినందనలు తెలిపిన పులిగోరు

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి



తిరుపతి జిల్లా తొండవాడ ముక్కోటి శివాలయంకు వంశపార్యపరంగా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ప్రముఖ పారిశ్రామికవేత్త ఇందు.మౌళి రెడ్డిని సోమవారం తిరుపతి కో - ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పులిగోరు.మురళీకృష్ణ రెడ్డి కలసి శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో పులిగోరు.మురళీకృష్ణ రెడ్డి మాట్లాడుతూ..ముక్కోటి చైర్మన్ గా గత దశాబ్దాల కాలంగా వంశపార్యపరంగా ఇందు.మౌళి రెడ్డి కుటుంబ సభ్యులే చైర్మన్ గా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. చైర్మన్ గా నియమితులైన ఇందు.మౌళి రెడ్డి తనకు బల్యమిత్రుడని వారి కుటుంబం వంశపారపరంగా శివాలయం అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని చెప్పారు. ఉమ్మడి జిల్లాలో పురాతనమైన ముక్కోటి శివాలయం వారి నాయకత్వంలో మరింత అభివృద్ధి చెంది భక్తులకు మరింత మెరుగైన సేవలు అందుతాయని ప్రగాఢ విశ్వాసాన్ని తెలియజేశారు. ఆయనకు వారి కుటుంబ సభ్యులకు ఆ హరహర మహాదేవుడు శివుడి ఆశీస్సులు ఎప్పుడూ..ఎల్లప్పుడూ..ఉండాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యక్రమాల ఇన్చార్జ్ శంకర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, తొండవాడ చంద్రమౌళి రెడ్డి, సుభాష్, దినకర్ రెడ్డి, గంగమ్మ గుడి మాజీ బోర్డు మెంబర్ గంజి సుధాకర్ రెడ్డి, పాల్గొన్నారు...

## హిందు పరిరక్షణకై శ్రీకాళహస్తి దేవస్థానం ఈవో కి వినతి పత్రం

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్




శ్రీకాళహస్తీశ్వర దేవస్థానమున,హిందు వెతరవావదులు విధులు నిర్వహిస్తున్నారని, విషయాన్ని గ్రహించిన హిందూ చైతన్య వేదిక కార్యకర్తలు... వెంటనే వారిని విధులను నందు తొలగించాలని అదేవిధంగా అన్యమతస్తులను శ్రీకాళహస్తి యొక్క అతి పుణ్యక్షేత్రమైన వాయు లింగేశ్వర జ్ఞాన ప్రసూనాంబ క్షేత్రంలో విదుల నిర్వహణ తొలగించాలని శ్రీకాళహస్తి దేవస్థానం ఈవో ని కోరడమైనది. ఈ యొక్క వినతి పత్రం అందుకున్న శ్రీకాళహస్తి దేవస్థానం ఈవో బాపిరెడ్డి వెంటనే సానుకూలంగా స్పందించి వారిని గుర్తించి మిగిలిన నుండి కచ్చితంగా తొలగిస్తామని ఆయన తెలియజేశారు...అదేవిధంగా రాబోవు మహాశివరాత్రి సందర్భంగా అన్యమసస్తులైన బ్రహ్మకుమారి సమాజం వారికి హిందూ వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తారాని, వారికి ఎటువంటి స్టాల్స్ ఇవ్వకూడదని తెలియజేయడం జరిగినది... ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పాల్గొన్నవారు... కుమారస్వామి హిందూ చైతన్య వేదిక జిల్లా కార్యదర్శి, కిరణ్,తిరుపతి నగర న్యాయ విభాగ కార్యకర్త, సుమన్, శ్రీకాళహస్తి ఖండ కార్యదర్శి, సుకుమార్, యన్ నాగరాజు, శివకుమార్, అచ్యుత్, నాగరాజు, సుధాకర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## దహన సంస్కారాల్లో తెలుగు తమ్ముళ్ళు

### - రాష్ట్ర మాజీ మంత్రి అంబటి రాంబాబుకు దహన సంస్కారం

### -పాడిమోసిన తెలుగు తమ్ముళ్లు

ప్రజాభూమి ప్రతినిధి - ముత్తుకూరు



రాష్ట్ర మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి.రాంబాబుకు సోమవారం ముత్తుకూరు మండల కేంద్రంలో తెలుగు తమ్ముళ్లు దహన సంస్కారాలు నిర్వహించారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు కుటుంబ సభ్యుల పట్ల అమానుషంగా..రాష్ట్ర మాజీ మంత్రి వ్యాఖ్యలు చేయడంతో అధికార పార్టీ ఆధ్వర్యంలో ఖండిస్తూ..ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు నీలం.మల్లికార్జున యాదవ్ నేతృత్వంలో అంబటికీ దహన సంస్కారం జరిగింది. బస్టాండ్ సెంటర్ వద్ద అంబటి.రాంబాబు దిష్టి బొమ్మని తగలబెట్టారు. అనంతరం పార్టీ అధ్యక్షుడు నీలం మాట్లాడుతూ.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పద్ధతి మార్చుకోవాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా సరే ఇంకొకసారి వైసీపీ శ్రేణులు దుర్మార్గంగా మాట్లాడితే టిడిపి అధిష్టానం మాట కూడా వినకుండా ఇళ్లకు వచ్చి హెచ్చరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# ప్రజాభూమి

జనరల్

మంగళవారం, ఫిబ్రవరి 03, 2026





## కాపునేత అంటే అంబటి రాంబాబు ఒక్కరే కాదు

### - నిజమైన కాపు నేత అంటే పవన్ కళ్యాణ్
### - టిడిపి మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర

ప్రజాభూమి, పులివెందుల

రాష్ట్రంలో కాపు నేత అంటే అంబటి రాంబాబు ఒక్కరే కాదని.. ఈ విషయాన్ని వైసిపిలో ఉంటూ తాము కాపు నేతలంటూ చెప్పుకునే వాళ్లు గుర్తు పెట్టుకోవాలని తెలుగుదేశం పార్టీ వేంపల్లె మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర అన్నారు. సోమవారం స్థానిక రోడ్డు భవనాల అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి కి చెందిన అంబటి రాంబాబు గురించి వేంపల్లెకు చెందిన కొందరు కాపు నేతలు మాట్లాడడం శోచనీయమన్నారు. కాపు నేతలకు కూటమి ప్రభుత్వంలో అన్యాయం జరుగుతుందని, కాపుల ఎదుగుదలకు జీర్ణించుకో లేక పోతుందని చెప్పడం అవాస్తవం అన్నారు.

అంతేకాకుండా గత వైకాపా ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్ మీద, ఆయన కుటుంబ సభ్యులపైన అసభ్య కరంగా మాట్లాడినప్పుడు.. అప్పుడు ఎక్కడున్నారు ఆ కాపు నేతలు అని ప్రశ్నించారు. కాపునేత అంటే కేవలం అంబటి రాంబాబు మాత్రమే కాదని, పవన్ కళ్యాణ్ కూడా కాపునేత అని అన్నారు. నిజమైన కాపు నేత పవన్ కళ్యాణ్ అని, కాపులంతా ఆయన వెంటే నడుస్తారన్నారు. అంబటి రాంబాబు ఉద్యమ నేత కాదని, కేవలం పవన్ కళ్యాణ్ ని విమర్శించేందుకే ఆయనను ఉద్యమ నేతగా వైఎస్ఆర్సీపి అభివర్ణిస్తుందన్నారు. ఇలాంటి వారిని ఆ పార్టీ పెంచి పోషిస్తోందన్నారు. గత 40 ఏళ్ల పైబడి సుధీర్ఘ రాజకీయ చరిత్ర కలిగి, నిత్యం రాష్ట్రాభివృద్ధి, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పరితపిస్తున్న ఏపి సీఎం చంద్రబాబుపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఆ కాపునేతలు ఏలా సమర్థిస్తారో చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం ఉపాధ్యక్షులు ఎడాల రామచంద్ర, ఎద్దుల రామచంద్ర, టిడిపి పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, కాపునేతలు గాలి హరిప్రసాద్, పిపి చెంద్రాయుడు, కంతూరి వెంకటేష్, వేమయ్య, ఎడాల నాగార్జున, నామా శ్రీనివాసులు, పసుపులేటి నాగరాజా, కలమళ్ల ప్రసాద్, వేమనారాయణ, సోము దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### బలిజ సంఘం నేతలు



ప్రజాభూమి,పులివెందుల

మాజీ మంత్రి, కాపు నేత అంబటి రాంబాబు పై జరిగిన దాడిని ఖండిస్తున్నామని కాపు నేతలు అంకాలమ్మ తల్లి ఆలయ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ గాజుల జయకుమార్, అయితే విందు నాయకులు శివ యూత్ నాయకులు మహీధర్ బేల్దారి సంఘు నాయకులు పెద్ద వీరయ్య లు అన్నారు. సోమవారం వారి విలేకరులతో మాట్లాడుతూ ఈ కుట్ర వెనుక ఉన్న వారిపై ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు .తిరుమల లడ్డూ ప్రసాదం పై ఉన్న వివాదం గురించి మాట్లాడినందుకు అంబటి పై హత్యాయత్నం చేస్తూ , ఇంటిని పూర్తిగా ధ్వంసం చేసి తిరిగి ఆయన పైనే కేసు పెట్టి జైలుకు పంపించడం హేయమైన చర్య అన్నారు.ప్రభుత్వ తీరు ను ఎండగడుతూ వాస్తవాలను ప్రజలకు తెలియచేయడాన్ని కూడా అధికారాన్ని అడ్డుపెట్టు కుని టీడీపీ వారు దాడులు చేయడం దారుణమని వారు విమర్శించారు .ఇప్పుడు జరుగుతున్న ప్రతి పరిణామానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు, మంత్రి లోకేష్ బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు.చంద్రబాబు ప్రభుత్వంలో జరుగుతున్న దాష్టీకాలను ప్రజలంతా చూస్తున్నార ని, ఇప్పుడు మీరు చేస్తున్న చర్య లకు , మాటలకు, చేష్టలకు ప్రతి చర్య తప్పదని హెచ్చరించారు.

### తూర్పు వీరాంజనేయ స్వామి, వెలమ వారి పల్లి శివాలయం ప్రాంతంలో
## ఆక్రమణలను తొలగించండి
### మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన హిందూ సంఘం నేతలు

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని కే. వేలమ వారిపల్లె శివాలయం పరిసరాల్లో అలాగే పులివెందుల పట్టణంలోని స్థానిక తూర్పు వీరాంజనేయ స్వామి ఆలయం ఎదురుగా ఉన్న ప్రాంతంలో ఆక్రమణలను తొలగించాలని మున్సిపల్ కమిష నర్ ముని కుమార్కు హిందూ జేఏసీ కన్వీనర్ కొప్పుల శ్రీనివాసరెడ్డి, అధ్యక్షులు కొంగనపల్లె మురళి మోహన్ ,జై హిందుస్థాన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వంగళ గోవర్ధన్ రెడ్డి, హిందూ సంఘ నేతలు శ్రీకాంత్ తదితరులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు గ్రీవెన్స్ కార్యక్రమం సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలు చేస్తూ, రోడ్డును కూడా ఆక్రమించుకు న్నారని కె .వేలమవారిపల్లె కు చెందిన కొంతమంది వ్యక్తులు ఈ అక్రమాలకు పాల్పడుతున్నారని ఫిర్యాదులు పేర్కొన్నారు. అంతేకాక తమకు సంబంధం ప్రభుత్వ బంజరు భూములను, ఎలాంటి ప్రభుత్వ డీకేటి పట్టాలు లేకపోయినా అక్రమంగా ఆక్రమించి రహదారిని మూసి వేస్తున్నారని వారు ఆరోపించారు. గ్రామస్తులు రోడ్డు నిర్మాణ విషయ మై వారిని ప్రశ్నించగా వారు ఎవరొచ్చిన ఏం చేయలేరని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే ఎదురుగా తూర్పు వీరాంజనేయ స్వామి ఆలయం ఎదురుగా ఉన్న ఇంటి వారు ఆలయ ప్రాంతంలో న ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని, మురుగునీటిని బయటకు వదులుతున్నారని పేర్కొన్నారు. ఈ రెండు సమస్యలను తక్షణం పరిష్కరించాలని లేకపోతే ధర్నా కార్యక్రమం చేపడతామని వారు అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మునికుమార్ మాట్లాడుతూ తక్షణ మీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు హిందూ నాయకులు పాల్గొన్నారు.



## నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా స్కూల్ డే వేడుకలు



### - కరస్పాండెంట్ కొట్టె నారాయణ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని పాత గండి రోడ్డు నందు గల నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం స్కూల్ డే మరియు ఫేర్ వెల్ డే కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించినట్లు నారాయణ పాఠశాల కరస్పాండెంట్ కొట్టె నారాయణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డా. ఎన్.తులసి రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానుప్రకాష్, పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతారెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి, పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు డా. దాసరి రవిశంకర్ తదితర నాయకులు హాజరై వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ముందుగా విద్యార్థులు అతిథులకు పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలికారు. యాంకర్ అమూల్య రెడ్డి, సినీ యాక్టర్ వెంకి టీంల ఆధ్వర్యంలో జానపద నృత్యాలు, దేశ భక్తి గీతాలు, హాస్య నాటికలు విద్యార్థులను మంత్ర ముగ్ధులను చేశాయి. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు ప్రదర్శించిన భావోద్వేగ ఫేర్ వెల్ కార్యక్రమం హాజరైన వారిని ఆలోచింపజేసింది. తమ పాఠశాల జీవితం, గురువుల సేవలను స్మరించుకుంటూ విద్యార్థులు వ్యక్తం చేసిన మాటలు అందరినీ కదిలించాయి.



అనంతరం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు రాబోయే పరీక్షలను ఎలాంటి భయం లేకుండా, ఆత్మవిశ్వాసంతో రాయాలని సూచించారు. కష్టపడి చదివితే విజయమే తప్పక వస్తుందని, గురువుల మార్గదర్శనం జీవితాంతం తోడుగా ఉంటుందని అన్నారు. తల్లిదండ్రుల కలలను నెరవేర్చేలా విద్యార్థులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అలాగే ఇతర అతిథులు కూడా మాట్లాడుతూ వేంపల్లి నారాయణ విద్యాసంస్థలు విద్యారంగంలో అందిస్తున్న సేవలను ప్రశంసిం చారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ నాణ్యమైన విద్య అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కారాలు అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం చివరలో ఉత్తమ



ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఫేర్ వెల్ పొందిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం శుభా కాం క్షలు తెలియజేస్తూ వారి భవిష్యత్తు ఉజ్వ లంగా ఉండాలని ఆకాంక్షించింది. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, టిడిపి సీనియర్ నాయకులు మహమ్మద్ షబ్బీర్, టిడిపి పట్టణ అధ్యక్షుడు వేమకుమార్, టిడిపి మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, గండి దేవస్థానం మాజీ చైర్మన్ వెంకట స్వామి, యాసిన్, గంగాధర్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బాలాజీ ఎరువుల దుకాణం పై విజిలెన్స్, సేల్స్ టాక్స్, అగ్రికల్చర్ అధికారుల దాడులు

### కాలం చెల్లిన విత్తనాలు ఎరువులు, గుర్తింపు..నేడు కూడా తనిఖీలు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని శ్రీ బాలాజీ ఎరువుల దుకాణంలో విజిలెన్స్ డీసీటీవో గీతా వాణి, విజిలెన్స్ సీఐ శివన్న, విజిలెన్స్ వ్యవసాయ అధికారి లక్ష్మణ్ కుమార్ అగ్రికల్చర్ అధికారులు సోమవారం సంయుక్తంగా దాడులు నిర్వహించారు. స్థానిక బాలాజీ ఎరువుల దుకాణంలో నకిలీ విత్తనాలు ఎరువులు, విక్రయిస్తున్నారని అధికారులకు రైతుల నుంచి ఫిర్యాదులు అందడంతో సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు దాడులు నిర్వహించారు. ముందుగా ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసి అనంతరం గోడౌన్ లో తనిఖీలు చేపట్టారు. సాయంత్రం అవడంతో గోడౌన్ కు తాళాలు వేసి వెళ్లిపోయారు. నేడు కూడా తనిఖీలు చేపడతారని అధికారులు తెలిపారు. పులివెందులలో విజిలెన్స్ అధికారులు దాడులు చేపట్టడం తెలియడంతో చాలామంది దుకాణదా రులు దుకాణాలు మూసివేసి వెళ్లినట్లు సమాచా రం. గతంలో కూడా బంగారు దుకాణం పై దాడులు చేసిన విషయం అందరికీ విధేయతమే. ఇదే తరహాలో తమ దుకాణాలపై దాడులు చేస్తారేమో? అని దుకాణ యజమానులు భయపడుతున్నట్లు సమాచారం.

**కాలం చెల్లిన ఎరువులు, విత్తనాలు గుర్తింపు**

శ్రీ బాలాజీ ఎరువుల దుకాణంలో నకిలీ విత్తనాలు ఎరువులు విక్రయిస్తున్నారని ఫిర్యాదు మేరకు దాడులు నిర్వహించినట్లు విజిలెన్స్ డి సి టి ఓ గీతా వాణి తెలిపారు.

ఈ దాడులలో నకిలీ విత్తనాలు ఎరువులను గుర్తించామని ఆమె తెలిపారు. నేడు కూడా దాడులు నిర్వహిస్తామని ఆమె తెలియజేశారు.

**అగ్రికల్చర్ అధికారులు ఏమన్నారంటే ?**

పులివెందుల టౌన్ లో ఉన్న ఎరువుల దుకాణం పై విజిలెన్స్, సేల్స్ టాక్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా జీఎస్టీ నందు ఎరువుల గోడౌన్ జత చేయని కారణంగా అందులో నిల్వ ఉంచిన ఎరువుల అమ్మకము తాత్కాలికంగా నిలుపుదల చేసినట్లు అగ్రికల్చర్ ఏవో చెన్నారెడ్డి తెలిపారు.

**రైతులు ఏమంటున్నారంటే ?**

బాలాజీ దుకాణం లో విత్తనాలు కొనుగోలు చేసి ఎంతో నష్టపోయామని, ఎన్ని మార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఎందుకు చర్యలు చేపట్టడం లేదు అని రైతులు ప్రశ్నిస్తున్నారు. రైతుల ఫిర్యాదు మేరకు పలుమార్లు అధికారులు తనిఖీలు చేపట్టి విత్తనాలను,ఎరువులను ల్యాబ్ కు పంపించి చర్యలు తీసుకుంటామని చెప్పి పోయే వారే గాని ఇంతవరకు ఏ అధికారి చర్యలు తీసుకోకపోవడం వెనుక అంతు పట్టని రహస్యం ఏముంది అని ప్రజలు అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ రైతులకు నకిలీ విత్తనాలు ఎరువులను విక్రయించి, రైతులకు నష్టం కలిగించే దుకాణాలపై చర్యలు తీసుకోవాలని వారు అధికారులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజా భమి డైరీ ఆవిష్కరణ

### వాస్తవానికి ప్రతిబింబం ప్రజా భూమి దినపత్రిక
### ప్రజా భూమి డైరీ ఆవిష్కరించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



ప్రజా భూమి బ్యూరో

అన్నమయ్య జిల్లా

ఆంధ్రప్రదేశ్ రవాణా మరియు క్రీడ యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాభూమి అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ రాజశేఖర్ తో కలిసి రాయచోటి క్యాంపుకార్యాలయంలో ప్రజా భూమి డైరీ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా భూమి దినపత్రిక వాస్తవ కథనాలు వ్రాస్తూ ప్రజల మన్నన పొందుతుందని ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలిచిందని నిజాలను నిర్భయంగా రాస్తూ వాస్తవాలను వెలుగులోకి తెస్తుందని సామాన్యులను సైతం ఆలోచింపజేసే విధంగా కథనాలు ఉంటాయని అన్నారు ప్రజా సమస్యలు వెలుగులోకి తేవడంలో ముందు ఉంటుందని అన్నారు

## మొక్కలు నాటి వాతావరణం కాలుష్యం నివారించాలి

### - టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి రోజు రోజుకు పెరిగి పోతున్న వాతావరణం కాలుష్యాన్ని నివారిం చేందుకు కృషి చేయాలని టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి ముందస్తు పుట్టిన రోజు సందర్భంగా సోమవారం స్థానిక రామలింగయ్య కాలనీతో పాటు ఆయా ప్రాంతాల్లో టిడిపి టౌన్ క్లస్టర్ ఇంచార్జి మహమ్మద్ ఆధ్వర్యం లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ నేపథ్యంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి మొక్కలను నాటి కార్యక్రమాన్ని ప్రారభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం సంతోషకరమని చెప్పారు. టిడిపి ఇంచార్జీ బిటెక్ రవి పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకుని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. సేవా కార్యక్రమాలు చేసేందుకు మహమ్మద్ ముందు ఉంటాడని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. బిటెక్ రవి సారథ్యంలో పులివెందుల నియోజకవర్గం అభివృద్ధి బాటలు చేస్తున్నట్లు చెప్పారు. పచ్చదనం ఉంటేనే గ్రామం కూడ పచ్చగా ఉంటుందని కాబట్టి విరివిరీగా మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎద్దుల రాము, ఫయాజ్, అతికారి రమణ, కరీముల్లా, జబీబుల్లా, శివ, బాలకృష్ణ రెడ్డి, ఇస్మాయిల్, సాయి, వెంకట రామిరెడ్డి, వెంకట శివ, తిరుమల్ రెడ్డి, షఫీ, అంజి తదితరులు పాల్గొన్నారు.

## బండ్ల గణేష్ సంకల్ప యాత్రకు కడపలో ఘన స్వాగతం

### జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్



ప్రజా భూమి,కడప సిటీ :

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి మొక్కు తీర్చుకునే సంకల్పంతో సినీ యాక్టర్, నిర్మాత బండ్ల గణేష్ చేపడుతున్న సంకల్ప యాత్రలో భాగంగా పాదయాత్ర చేస్తూ కడప జిల్లాకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నేత డా. దాసరి రవిశంకర్ బండ్ల గణేష్ను సాదరంగా స్వాగతించి, శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డా. రవిశంకర్ మాట్లాడుతూ సంకల్ప యాత్ర విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాపు నాడు జిల్లా అధ్యక్షుడు కె.పి. వెంకట రమణ, హరి, గోసల ఆంజనేయులు, నాగ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ లో అవాస్తవాలు ప్రస్తావించవద్దు

### సభలో లేని వ్యక్తుల పేర్లు ప్రస్తావించడంపై తీవ్ర అభ్యంతరంఎంపీ సానా సతీష్ బాబు



అమరావతి ప్రజా భూమి ప్రతినిధి

పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో రాజ్యసభలో సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ చేసిన వ్యాఖ్యలపై ఎంపీ సానా సతీష్ బాబు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సభలో లేని వ్యక్తుల పేర్లను ప్రస్తావిస్తూ, అవాస్తవాలను ప్రచారం చేయడం సరికాదని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్రంలో కల్తీ నెయ్యి అంశానికి సంబంధించి జరుగుతున్న రాజకీయ పరిణామాలపై వాస్తవాలకు విరుద్ధమైన వ్యాఖ్యలను పార్లమెంట్ వేదికగా ప్రస్తావించడం ప్రజలను భయాందోళనకు గురిచేసే చర్యగా పేర్కొన్నారు. పవిత్రమైన పార్లమెంట్ను ప్రచార వేదికగా మార్చడం తగదని ఆయన హితవు పలికారు.సభలో లేని వ్యక్తుల పేర్లను వెంటనే రికార్డుల నుంచి తొలగించాలని ఎంపీ సానా సతీష్ బాబు డిమాండ్ చేశారు.

## ఒక ప్రభుత్వ శాఖ మాట..... వేరే శాఖకు తంటా!

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి



ఒక శాఖచెట్లు ప్రగతికి మెట్లు అంటుంది,అదే శాఖ మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి అని మరొమాట కూడా చెబుతుంది,,ఆ చెట్లే విద్యుత్ లైన్లకు అవరోధాలుగాఉన్నాయని ,నాణ్యమైన అంతరాయం లేని విద్యుత్ ని వినియోగదారులకు అందించాలంటే విద్యుత్ లైన్లకు అవరోధాలుగా పెరిగిన పెరుగుతున్న చెట్లను ,చెట్ల కొమ్మలను ఎప్పటికప్పుడు కటింగ్ చేసుకోవడం విద్యుత్ శాఖకు పెద్ద పనిగా మారుతుంది, పర్యావరణ శాఖ చెట్లను పెంచమంటుంది, విద్యుత్ శాఖ తమ శాఖకు అడ్డంగా ఉన్న చెట్లను కొమ్మలను కటింగ్ చెయ్య మంటుంది,ఇక్కడ ఇబ్బంది ఏమిటంటే రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటుతున్నారు,విద్యుత్ శాఖ కూడా రోడ్డుకు ఇరువైపులా విద్యుత్ లైన్లు నిర్మిస్తున్నారు,సమాజానికి చెట్లు అవసరమే,విద్యుత్ లైన్లు అవసరమే,చెట్లు విద్యుత్ లైన్లు పక్క పక్కనే ,ఎదురెదురుగా ఉంటున్నాయి,,ఇలాంటి పరిస్థితులు వల్ల ప్రజలు ,ప్రయాణికులు వేసవి లో రహదారుల వెంట చెట్ల నీడ కోసం వెతుక్కునే పరిస్థితి ఎదురౌతుందని ప్రజలు అనుకుంటున్నారు.ప్రధానరహదారుల వెంట విద్యుత్ లైన్లు నిర్మించే టప్పుడు ఆ రహదారులు ఏ శాఖకు చెందినవైనా ఆ శాఖ నిర్మించిన రహదారుల మార్జిన్ ఎక్కడవరకు ఉందో చూసి మార్జిన్ అంచున విద్యుత్ పోల్స్ నిర్మించకుండా రహదారుల అంచుల్లో పోల్స్ వేయడం వల్ల రహద్సరుల వెంట పెరిగి ప్రయాణికులకు నీడ ఇచ్చే పెద్ద పెద్ద వృక్షాలను కొమ్మలను విద్యుత్ శాఖ కటింగ్ చేయాల్సినపరిస్థితులు ఏర్పడుతున్నాయి,ఆర్ అండ్ బి శాఖ అధికారులు రహదారులు నిర్మించే టప్పుడు ఆ రహదారుల మసర్జిం ఎక్కడవరకు ఉందొ గుర్తించి మార్కింగ్ పెట్టాల్సి ఉంది,అలా మార్స్కింగ్ల పెట్టక పోవడం వల్ల రహదారుల మార్జిన్ లు కూడా ఆక్రమణకుగురౌతున్నాయని అందువల్ల విద్యుత్ అధికారులు రహదారుల అంచుల్లో విద్యుత్ పోల్స్ వేయడం తో అప్పటికే పెరిగి నీడనిస్తున్న చెట్లు విద్యుత్ లైన్లకు అడ్డంగా ఉన్నాయని కొట్టేస్తున్నారు,ఇప్పటి కైనా విద్యుత్ అధికారులు రహదారుల వెంట నిర్మించే విద్యుత్ లైన్లను ఆ రహదారి మార్జిన్ ఎక్కడవరకు ఉందో ఆ రహదారుల శాఖ ద్వారా ముందుగా తెలుసుకుని విద్యుత్ పోల్స్ నిర్మిస్తే మార్జిన్ లు ఆక్రమణలకు గురికాకుండా నీడ ఇచ్చే చెట్లను కటింగ్ చేయకుండాపరి రక్షించుకోవచ్చని ప్రజల అభిప్రాయం,అంతే కాదు మార్జిన్ లేక రహదారుల అంచుల్లో ఉన్న విద్యుత్ పోల్స్ ను వాహనాలు ఢీ కొట్టి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ప్రజలు ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

# కానూరు - నడుపల్లికోట రోడ్డు పనులు పరిశీలించిన మంత్రి కందుల దుర్గేష్

- ప్రజల కోరిక మేరకు కల్వర్టు నుండి గ్రామం వరకు రహదారి విస్తరణ.. అభివృద్ధిలో రాజీ పడే ప్రసక్తే లేదని వెల్లడి..విస్తరణకు అదనంగా రూ. 15 లక్షలు మంజూరు
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో నియోజకవర్గానికి కోట్లాది రూపాయల నిధులు
- నిడదవోలు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం
- కేంద్ర బడ్జెట్ ద్వారా పర్యాటక రంగానికి మహర్దశ రానుందని వెల్లడి



ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

నిడదవోలు నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో అహర్నిశలు కృషి చేస్తున్నామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలంలోని 1.4 కి.మీల పొడవైన కానూరు - నడుపల్లికోట రహదారి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కూటమి శ్రేణులతో కలిసి సంబంధిత రహదారిపై బైక్ ను నడిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న కానూరు-నడిపల్లి కోట రహదారి సమస్యను నాబార్డు నిధుల నుంచి రూ. 1.50 కోట్లతో పరిష్కరిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఉన్న 3.75 మీటర్ల రోడ్డును 5.5 మీటర్లకు విస్తరిస్తున్నామని, అయితే కల్వర్టు సమీపంలో కూడా 3.75 మీటర్ల రోడ్డును కూడా 5.5 మీటర్లకు విస్తరించాలని స్థానిక కూటమి నాయకులు, ప్రజలు కోరగా వారి విన్నపం సమంజసమని భావించి తక్షణమే ఆదేశాలు జారీ చేశామన్నారు. ఇందుకు అయ్యే అదనపు రూ. 15 లక్షల వ్యయాన్ని మండల నిధులు మరియు ఇతర నిధుల నుండి కేటాయించి, పనులు వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. అలాగే, కాంపోనెంట్ ప్లాన్‌లో లేకపోయినప్పటికీ ప్రజల సౌకర్యార్థం అప్రోచ్ రోడ్డు, బాక్స్ కల్వర్టు పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని వెల్లడించారు. ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో చర్చించి నిడదవోలు నియోజకవర్గానికి భారీగా నిధులు తీసుకువచ్చినట్లు మంత్రి దుర్గేష్ వివరించారు. అందులో భాగంగా నడుపల్లికోటకు రూ. 80 లక్షల విలువైన సీసీ రోడ్లు మంజూరు చేయించామని, పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ. 11 కోట్లతో గ్రామీణ లింక్ రోడ్ల మరమ్మతులు చేపట్టామన్నారు. అదే విధంగా ఆర్ అండ్ బీ శాఖ నుండి రూ. 28 కోట్ల నిధులతో రహదారుల నిర్మాణంతో పాటు మరో రూ. 28 కోట్ల నాబార్డు నిధుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశామని త్వరలోనే ఆ పనులు కూడా ప్రారంభమవుతాయన్నారు.

**కేంద్ర బడ్జెట్‌పై మంత్రి కందుల దుర్గేష్ హర్షం**

కేంద్ర బడ్జెట్ “వికసిత్ భారత్ - స్వర్ణాంధ్ర ప్రదేశ్” లక్ష్యాలకు, సీఎం చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా ఉందని మంత్రి దుర్గేష్ కొనియాడారు. పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయించడంపై కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా పర్యాటక రంగానికి భారీగా నిధులు ఇవ్వడం సంతోషదాయకమని, ఏపీకి ఇప్పటికే పర్యాటక అభివృద్ధి కోసం రూ. 450 కోట్లు కేంద్రం కేటాయించిందన్నారు. ప్రస్తుతం అరకు లోయ అభివృద్ధి, బుద్ధిస్ట్ సర్క్యూట్లకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా రాష్ట్ర పర్యాటక రంగం కొత్త పుంతలు తొక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పర్యాటక రంగం ద్వారా రాష్ట్రానికి భారీగా ఆదాయం, ఉపాధి చేకూరుతాయన్నారు. ఎకో టూరిజంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చూపిస్తున్న చొరవకు కేంద్రం సానుకూలంగా స్పందించడం, నిధులు కేటాయింపు చేయడం గర్వకారణమని మంత్రి దుర్గేష్ అన్నారు. ఈ సందర్భంగా కేంద్రానికి మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ పథకాల అమలులో పంచాయతీ అభివృద్ధి అధికారులే కీలకం

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

సోమవారం నాడు గ్రామస్థాయిలో వివిధ ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో పంచాయతీ అభివృద్ధి అధికారులదే ప్రధానమైన కీలక పాత్ర అని జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎం. శ్రీహరి పేర్కొన్నారు. సోమవారం ఏలూరులోని సోషల్ సర్వీస్ ట్రైనింగ్ సెంటర్ లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని గ్రేడ్ 4, 5 పంచాయతీ అభివృద్ధి అధికారులకు రిఫ్రెషర్ ట్రైనింగ్ కార్యక్రమాలను జడ్ పి సిఈఓ ఎం. శ్రీహరి జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఈఓ శ్రీహరి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య పంచాయతీ అభివృద్ధి అధికారులు వారధి వంటివారని ప్రజలకు ప్రభుత్వ సేవలను సకాలములో సమర్ధవంతంగా అందించవల్సిన భాధ్యత పంచాయతీ అభివృద్ధి అధికారులదేనని తెలిపారు. గ్రామ పంచాయతీలలోని సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా పనిచేయాలని ప్రజలకు కావలసిన మౌలిక సధుపాయలు,




త్రాగు నీరు , పారిశుధ్యం, వీధి దీపాలు, మురుగు నీరు నిర్వహణపై నిరంతరము దృష్టి పెట్టి సాధ్యమైనవి త్వరితగతిన పూర్తి చేస్తే ప్రజలు ఎంతో సంతోషిస్తారని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న అన్నీ పథకాలను అర్హతకలిగిన ప్రతీ ఒక్కరికీ సమయస్ఫూర్తితో అందించకలిగేతే సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను చేరుకో గలమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమాల ద్వారా పరిపాలనా నైపుణ్యాలు, సేవా దృక్పథం మరింత మెరుగుపడతాయని అన్నారు. శిక్షణలో అందించే అంశాలను పూర్తిగా వినియోగించుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. జిల్లా ట్రైనింగ్ మేనేజర్ గుర్రాల ప్రసంగి రాజు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిపాలన సమర్ధవంతంగా జరగాలంటే ప్రతీ పంచాయతీ అభివృద్ధి అధికారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న వివిధ శిక్షణ కార్యక్రమాలలో నేర్చుకొని పరిపాలన అంశాలపై పట్టు సాధించాలన్నారు. జననం నుండి మరణం వరకు అత్యున్నతమైన సేవలను అందించే స్థానిక ప్రభుత్వాలు గ్రామ పంచాయతిలేనని అందుకు పంచాయతీ రాజ్ చట్టంపై ప్రతీ పంచాయతీ అభివృద్ధి అధికారి సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం పంచాయతీ రాజ్ వ్యవస్థలను బలోపేతం చేయడంలో దోహద పడుతుందని ప్రసంగి రాజు తెలియజేశారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో గ్రేడ్ 4 పంచాయతీ అభివృద్ధి అధికారులు 167 మంది గ్రేడ్ 5 పంచాయతీ అభివృద్ధి అధికారులు 348 మంది మొత్తం 515 మంది పనిచేస్తున్నారు. వీరందరికీ 5 బ్యాచ్ లలో 6 రోజులు చొప్పున ఈ నెల 2 నుండి మార్చి నెల 7 వ తేదీ వరకు 5 విడతలలో రెసిడెన్షియల్ విధానంలో ఈ రిఫ్రెషర్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని జిల్లా ట్రైనింగ్ మేనేజర్ ప్రసంగి రాజు వివరించారు. ఫ్యాకల్టీలు టి. నిఖిల్ మధుశరణ్,జి. డి.శ్రీనివాస రావు, యస్. వెంకటేష్ , జి. సతీష్, డి. విజయ భాస్కర్, టి. పవన్ కుమార్ రాజా వై. యు. ఎం. సూర్య కుమార్ పాఠ్యంశాలను భోదించారు. ఈ శిక్షణ తరగతులలో మొదటి విడతగా ఏలూరు, భీమడోలు, దెందులూరు ద్వారకా తిరుమల, చాగల్లు, పెరవల్లి, నల్లజర్ల, కాళ్ళ, ఎలమంచిలి, పోడూరు తదితర మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు మొత్తం 101 మంది, రెండు బ్యాచ్ లలో శిక్షణ పొందుచునారు.

## స్వచ్ఛత కార్యక్రమానికి
# శ్రీ రామ్ నగర్ కాలనీ యువత శ్రీ కారం.
-శ్మశానవాటిక శుభ్రం.



ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

మండలకేంద్రంమైన కాజులూరు శ్రీరామ్ నగర్ కాలనీలో సేవ సంకల్పంతో యువత శ్రీరామ నగర్ కాలనీలో ప్రజల సహకారంతో స్వచ్ఛత కార్యక్రమానికి ఆదివారం శ్రీకారం చుట్టారు. గత నెలలో ఒకరి అంత్యక్రియలు కార్యక్రమానికి స్మశాన వాటికకి వెళ్లిన యువకులు అక్కడ పరిశుభ్రతపై దృష్టి సారించారు, ఏదేమైనా అందరూ కలిసి శుభ్రం చేయాలని సంకల్పించారు, 1వ తారీకు కావడం అదే రోజు భవన నిర్మాణ కార్మికులకు సెలవు కావడంతో యువత, ప్రజలు, కార్మికులు సంయుక్తంగా స్మశాన వాటిక శుభ్రం చేసేందుకు ఉపక్రమించారు దీంతో ఆదివారం సేవకు ఉపయోగించారు. కాజులూరు గ్రామంలో స్మశానవాటికలో పేరుకుపోయిన చెత్తను, ప్లాస్టిక్ గ్లాసులను, పిచ్చి మొక్కలను, తొలగించి శుభ్రపరిచారు, దీంతో శ్రీరామ నగర్ కాలనీ ప్రజలు గ్రామ సేవ, అని ఒక సేవా కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేయాలని అభిప్రాయపడి ఒక నిర్ణయానికి వచ్చినట్టు బిజెపి కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు పేర్కొన్నారు.దీంతో తలాటం రామనాగు తన సొంత వాహనమైన ట్రాక్టర్ తో ముఖ్య సహాయకారిగా ముందుకు రాగా ఈ కార్యక్రమంలో నామ శ్రీనివాస్, పసలపూడి లోవరాజు, ఆకుల సత్తిబాబు, యాళ్ళ నాగేశ్వరరావు, ఆయినం వీరబాబు, స్వామి, కల్లూరి శ్రీనివాస్, యాళ్ల నరసింహమూర్తి,సలాది వీరబాబు, శ్రీరామ నగర్ కాలనీ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆడపిల్లలకు వారి చట్టాలు
## మంచి చెడు స్పర్శ గురించి అవగాహన కల్పించిన ఎస్ఐ..
-తల్లిదండ్రులు పిల్లలకు చిన్నతనం నుండే మంచి చెడు అనే దాని గురించి తెలియజేయాలి

ప్రజాభూమి ప్రతినిధి-కూనవరం

మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక ఎస్ఐ బొడ్డు రామకృష్ణ మాట్లాడుతూ జిల్లా ఎస్ పి అమిత్ బర్ధర్ చింతూరు సబ్ డివిజన్ ఏ ఎస్ పి బొడ్డు హేమంత్ ఆదేశాలనుసారం ఎటపాక సిఐ కన్నప్ప రాజు సూచనలతో ఆడపిల్లలకు మంచి చెడు స్పర్శ ఎలా ఉంటుంది మీతో పెద్దవారు ఎలా నడుచుకుంటున్నారు చిన్నపిల్లలు ఎలా ఉండాలి మిమ్మల్ని ఎవరు ఎలా చూస్తున్నారు మీకు చట్టాలపై ఎలాంటి అవగాహన ఉంది ఆ చట్టాలని మీరు ఎలా ఉపయోగించుకోవాలి మీకు ఆపద ఉన్నప్పుడు ఎవరిని స్పందించాలి మీ దగ్గరలో ఉన్న ఫోన్ కానీ ఇతర మనుషులు గాని ఉన్నప్పుడు వారికి మీ వివరాలు ఎలా చెప్పాలి అనేదానిపై అలాగే ఆడపిల్లల రక్షణ కోసం పోలీస్ అలాగే మహిళల కోసం శక్తి యాప్ తీసుకురావడం జరిగింది ఈ యాప్ మీ దగ్గర ఉన్న ఫోన్ లో లేదా మీ తల్లిదండ్రుల ఫోన్లో డౌన్లోడ్ చేసుకుని దానిలో మీకు ఎవరైతే ఇబ్బందికి గురిచేస్తున్నారో వారి సమాచారాన్ని అందించండి వెంటనే మా సిబ్బంది మీ వద్దకు చేరి ఆ సమస్యను పరిష్కరిస్తారు మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అలాగే పిల్లలు ఎప్పుడూ కూడా చదువులో ముందు ఉండాలి ఆటపాటల్లో ముందు ఉండాలి అంతేగాని దుర్వ్యసరాలకు చెడు సావాసాలకు దూరంగా ఉండి మీ మంచి భవిష్యత్తును విద్య ద్వారా ముందుకు సాగాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం పాపారావు ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు పిల్లలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శుద్ధీకరణ మాత దేవాలయ ప్రారంభోత్సవంలో చింతమనేని ప్రభాకర్



ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు

మండలంలోని దెందులూరు గ్రామంలో జరిగిన శుద్ధికరణ మాత దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తూ దెందులూరు నియోజకవర్గం లోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ని ప్రత్యేకంగా దీవిస్తూ రోమన్ కతోలిక పీఠం ఏలూరు బిషప్ జయరావ్ పొలిమేర ప్రత్యేక ప్రార్థన నిర్వహించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గం లో ఇంత సుందరమైన ప్రార్థన మందిరం నిర్మించడం, దాన్ని కూడా బిషప్ జయరావు పొలిమేర అమృత హస్తాలతో ప్రారంభించడం ఎంతో అభినందనీయం అని, ఆర్ సి ఎం సంస్థలు ధార్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తూ ఉండడం ఎంతో అభినందనీయమని , వారి సేవలు మరింతగా కొనసాగాలని ఆశిస్తున్నట్లు తన సహాయ సహకారాలు అన్ని విధాల అందిస్తామని దెందులూరు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో శుద్ధీకరణ మాత విచారణ గురువు ఫాదర్ అమ్మన్ రాజ్ తో పాటు పలువురు గురువులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, విశ్వాసులు పాల్గొన్నారు.

## శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి అన్నదాన కార్యక్రమంలో బడేటి చంటి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

దెందులూరు మండలంలోని గాలయగూడెం గ్రామం నందు జరుగుచున్న శ్రీ అచ్చమ్మ పేరంటాలు తల్లి సంబరాలలో భాగంగా ఈరోజు అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో ఈ డా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, మాజి ఏఎంసీ చైర్మన్ పూజారి నిరంజన్, ఆలయ కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పడమర వీధి గంగానమ్మ జాతర ముగింపు



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు నగరంలోని పడమర వీధిలో జరుగుతున్న గంగానమ్మ జాతర ఆఖరి రోజు సందర్భంగా నిర్వహించిన కోరల బండి ఊరేగింపును పురస్కరించుకుని, భక్తుల భద్రత, శాంతి భద్రతలు మరియు ట్రాఫిక్ క్రమ బద్ధీకరణపై జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, క్షేత్రస్థాయిలో స్వయంగా పర్య వేక్షించారు. పడమర వీధి జాతర కోరల బండి ఊరేగింపు పడమర వీధి నుండి ప్రారంభమై వంగాయి గూడెం సెంటర్, పెదపాడు బ్రిడ్జి సెంటర్, ఓవర్ బ్రిడ్జి వద్ద జ్యూట్ మిల్లు సెంటర్, వసంత మహల్ సెంటర్, కర్రల వంతెన సెంటర్, ఓల్డ్ బస్టాండ్, అల్లూరు సీతారామ రాజు స్టేడియం, మార్కెట్ యార్డ్ మీదుగా పొలిమేర వరకు ప్రశాంతమైన వాతావరణంలో కోరల బండి ఊరేగింపు సాగింది. ఏలూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ప్రత్యేకం గా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ ను సందర్శించి, సీసీ కెమెరాల ద్వారా జన సంచారాన్ని పోలీసు అధికారులు నిశితంగా పరిశీలించి ట్రాఫిక్కు గ్రామబద్ధీకరణకు ఎప్పటికప్పుడు అధికారులకు సమాచారం అందించారు. క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఎప్పటి కప్పుడు సూచనలు ఇస్తూ శాంతి భద్రత లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు ట్రైనీ ఐపీఎస్ జయ శర్మ, అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు, ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్, డి టి సి డీఎస్పీ ప్రసాద్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ శ్రీ మల్లేశ్వర రావు,, వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సత్యనారాయణ, ఎస్సై సుధాకర్, ఇన్స్పెక్టర్ లు ఎస్ఐ లు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పురావస్తూ శాఖకి చెందిన ధన కొండపై మట్టి మాఫియా అక్రమ త్రవ్వకాలు

## సోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామంలో సి.పి. ఎఫ్ ఎదురుగా ఉన్న సర్వే నెంబర్ 366 లోని చరిత్రాత్మక ధన కొండ పై అక్రమ తవ్వకాలు జరుగుతున్నవైనం, ప్రభుత్వ యంత్రాంగం సోద్యం చూస్తుందనే సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి . సుమారు 42 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ ధన కొండ పురావస్తు శాఖ 30 సంవత్సరాల క్రితం స్వాధీనం చేసుకొంది. ఈ ధన కొండ ని త్రావ్వాలంటే ప్రభుత్వం స్పెషల్ జి. ఓ ఇచ్చి ఏ అవసరనికి ఆ ధన కొండలోని మట్టి ని వినియోగించుకోవడానికి పర్మిషన్ ఇచ్చిందో తెలపాలి. ఆ అనుమతి తోనే ఈ కొండని త్రవ్వాలి. అలాంటిది ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమ మట్టి త్రవ్వకాల మాఫియా ముఠా పురావస్తూ శాఖ కి చెందిన ధన కొండను యాదేచ్ఛగా డోలిచేస్తున్నారు. దీని వెనుక పెద్ద హస్తం ఉన్నట్టు ప్రజలు చెవులు కొరుక్కొంటున్నారు. అదే సమయంలో కొండకు అనుకుని ఉన్న 392వ సర్వే నంబర్‌లోని మరో కొండ ప్రాంతం లో సుమారు 10 ఎకరాల భూమిని చదును చేసి, భవిష్యత్తులో కొండకు సంబంధించిన భూమిని ఆక్రమించాలనే ఉద్దేశ్యంతో ఆ దుండగులు ముందుకు వెళ్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు . ఈ అక్రమ మట్టి మాఫియా ముఠా ఆ కార్యకలాపాలు బహిరంగంగానే నిరహిస్తున్నారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా భయం భక్తి కూడా వారికీ లేకుండా త్రావ్వకాలు జరుగుతున్నప్పటికీ, రెవెన్యూ,




పురావస్తు తదితర శాఖల అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ధన కొండ కు చరిత్రత్మకమైన విశిష్టతతో పాటు ఎంతో విలువలున్న ఈ కొండను తక్షణమే రక్షించి, అక్రమ తవ్వకాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ధన కొండ ఒకటే కాదు ప్రత్తిపాడు తుని నియోజకవర్గ పరిధిలో ఉన్న పోలవరం ప్రాజెక్ట్‌కి సంబంధించి ఎడమ కాలువ కోసం తవ్విన మట్టిని కూడా మట్టి మాఫియా ముఠా తవ్వియదేచ్ఛగా తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రత్తిపాడు నియోజకవర్గంలో హద్దు అదుపు ఏమీ లేకుండా మట్టిని త్రవ్వకాలు చేస్తూ వ్యాపారం చేసుకుంటున్నా మట్టి మాఫియాకు కొమ్ముకాసేది ఎవరు అని వైసిపి వామపక్ష నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఏలేశ్వరం మండలంలోనే కాకుండా ప్రత్తిపాడు తదితర ప్రాంతాలలోని ప్రైవేట్ లేఔట్లకు ఈ మట్టిని తరలిస్తున్నట్లు వినికిడి. ఈ మాఫియాకు కూటమి ప్రభుత్వంతో పాటు వైసిపి పార్టీకి చెందిన బడానేత ల హస్తము ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

లే ఓట్లతో పాటు రోడ్ల నిర్మా ణం పెట్రోల్ బంకుల నిర్మాణం తోపాటు చెరువులలోని నల్ల మట్టిని త్రవ్వి ఇటుక బట్టీలకు కూడా ఈ మాఫియా దందా నిర్వహిస్తుంది. కూటమిలోని నాయకులు అధికారులు అండ దండలతో ఈ మాఫియా విచ్చలవిడి గా కార్యకలాపాలు నిర్వహిస్తుంది. ఈ గ్యాంగ్ కి నాయకత్వం వహిస్తున్న వ్యక్తులు కొంతమంది ప్రభుత్వం ఉన్న నేతల సహాయ సహకారాలతో అధికారులకు జేబులు నింపి తమ వ్యవహారాన్ని చక్కదిద్దుకుంటున్నట్లు వినికిడి. ఏది ఏమైనా ప్రతిపండి నియోజకవర్గం లో ఉన్న కొండలు ప్రభుత్వ ప్రైవేటు చెరువులు భూములు వీరి చర్యలతో నాశనం అయిపోతున్నాయి. ఆనాడు వైసిపి ప్రభుత్వం హయాములో విశాఖ జిల్లాలోని రిషికొండను ఏ విధంగా నాశనం చేశారో అంతకంటే రెట్టింపుగా ప్రత్తిపాడు నియోజకవర్గంలో అనేక ఖనిజ సంపద కూటమి ప్రభుత్వ హయాంలో నాశనం అవుతుందని ప్రతిపక్షాలు కోడై కుస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం తో పాటు పురావస్తు శాఖ ఈ దుశ్చర్యలు అరికట్టకపోతే ప్రజలు ఉన్నత న్యాయస్థానంలో సవాలు చేసే పరిస్థితి ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

## కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి



ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం..

కార్మికులకు గొడ్డలి పెట్టుగా ఉన్న 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేసి ,కార్మికులకు కనీస వేతనం 26000 రూపాయలు ఇవ్వాలని సీఐటీయూ నాయకులు కొమరం రామక్రిష్ణ డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 12 న దేశ వ్యాప్తంగా జరిగే సమ్మె లో మిడ్డీ మిల్స్ శానిటైజర్స్ వర్కర్లు పాల్గొంటున్నారబి అన్నారు ఈ మేరకు సోమవారం కూనవరం విద్యాశాఖ సిబ్బందికి సమ్మె నోటీస్ ఇవ్వటం జరిగిందని తెలియజేసారు ఈ కార్యక్రమంలో బొడ్డు సీత, మడకం భద్రమ్మ, మిడ్ డే మీల్స్ వర్కర్లు మరియు శానిటైజర్ వర్కర్లు పాల్గొన్నారు

## విద్యార్థిని ఆపరేషన్ కోసం ఆర్థిక సహాయం



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

ఒక విద్యార్థినికి గుండె ఆపరేషన్ నిమిత్తం పాఠశాల ఉపాధ్యాయులు సేకరించిన ఆర్థిక సహాయాన్ని విద్యార్థుని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈమేరకు రామచంద్రపురం మండలం వెల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువు చున్న ఆవుల ఇశ్రాయేలుకు గుండే ఆపరేషన్ నిమిత్తం సుమారుగా 3, లక్షల రూపాయలు అవుతుందని తల్లి దండ్రులు తెలియజేసి సహాయం అర్థించారు.దీంతో విద్యార్థిని తల్లిదండ్రులు నిరుపేదలు కావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. వీరభద్రరాజు స్పందించి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు సాయం చేద్దామని పిలుపునిచ్చారు దీంతో స్పందించడంతో సుమారు 28 వేల రూపాయలు సేకరించిన సోమ్ములు విద్యారిని తల్లి ఆవుల మార్తమ్మకు ప్రధానోపాధ్యాయుల చేతులమీదుగా ఆ సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు, ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా ప్రక్కిలంక శ్రీ మావుళ్ళమ్మ ఉత్సవం



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

ప్రక్కిలంక శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి గ్రామోత్సవాలు ఘనం గా నిర్వహించుకోవడం జరిగింది. గ్రామ ఆడపడుచుల ఆధ్వర్యం లో గ్రామ శ్రేయస్సు నిమిత్తం రెండురోజుల చండీ హోమాలు గ్రామోత్సవాలు లో భాగంగా ఊరంతా కలిసి జాతరను తలపించే విధంగా అమ్మవారి కి చండీ హోమాలు కుంకుమపూజలు గరగ నృత్యాలు శక్తి వేషాలు రథయాత్ర ఘనం గా నిర్వహించి సోమవారం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అన్నదానం లో 4000 మందికి అమ్మవారి అన్న ప్రసాదాన్ని అందించినట్లు కమిటీ వారు తెలియజేశారు. మమ్మల్ని ప్రోత్సహించి నడిపిస్తున్న గ్రామ ఆడపడుచులకు దాతలకు కమిటీ వారు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలంతా మంచి ఏర్పాట్లు చేసి ఉత్సవాలను ముందుండి నడిపించిన కమిటీ వారిని అభినందిస్తూ ఆలయం ఎంతో సుందరం గా తీర్చి దిద్దరని కొనియాడారు.

## సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ కార్యవర్గం ఏకగ్రీవం.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణంలో 134 సంవత్సరాల చరిత్ర కలిగిన యేసు ప్రేమాలయం సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ 2026-28 సంవత్సరానికి కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినది. ఈసందర్భంగా సంఘ అధ్యక్షులుగా గొల్ల కమల్ శేషు , కార్యదర్శిగా వాకపల్లి శామ్యూల్ ,కోశాధికారి గా ఎ .డేవిడ్ రాజ్ , ఉపాధ్యక్షులుగా సి హెచ్ మోజస్ విక్సన్ , ఉప కార్యదర్శిగా గుమ్మడి బెనర్జీ,ఎగ్జిక్యూటివ్, కౌన్సిల్ సభ్యులు ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. స్త్రీల సమాజ అధ్యక్షులుగా డి ప్రశాంతి చరణ్ , సండే స్కూల్ సూపర్నెంట్ గా జి ఎస్ అమృతవల్లి , సంఘ ఆడిటర్స్ గా డి .వీర కిషోర్ , పి .ప్రసాద్ కుమార్ ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం ఆరాధనలో ప్రమాణ స్వీకారం చేశారు. సంఘ పాస్టర్ రెవరెండ్ ఎం .రాజ్ కుమార్ ప్రార్థన ఆశీర్వాదం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది జి చిట్టిబాబు ,పలువురు సంఘ సభ్యులు, పెద్దలు వీరిని అభినందించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు నూతనంగా ఏర్పడిన కార్యవర్గాన్ని అభినందించారు.

# ఎన్జీవో అసోసియేషన్ జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

అమలాపురం కాటన్ అతిథి గృహంలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎన్జీవోస్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సమావేశానికి దేవరపల్లి శాంతికుమార్ అధ్యక్షత వహించారు.జిల్లాకు చెందిన 65 స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరై కోనసీమ జిల్లా తొలి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షురాలిగా స్నేహిత స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత కుంచే స్వర్ణలత అమలాపురం ఉపాధ్యక్షునిగా యల్లమిల్లి నాగ సుధా కొండలరావు(ఆజాద్ ఫౌండేషన్), అమలాపురం, ప్రధాన కార్యదర్శిగా దేవరపల్లి శాంతి కుమార్ (మరియమ్మఎడ్యుకేషనల్ సొసైటీ అమలాపురం), జనరల్ సెక్రటరీగా పాలగుమ్మి వెంకటకృష్ణ (రావి ఫౌండేషన్ అయినవిల్లి), కోశాధికారిగా పొలమూరు మౌనలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా పుణ్యమంతుల రజిని (మాతా రమాబాయి అంబేద్కర్ ఫౌండేషన్



భట్నవిల్లి),విప్పర్తి హరీష్ (ఆపద్బాంధవన్ ఫౌండేషన్పి.గన్నవరం), మారే సుబ్బయ్య (ప్రతిభావంతుల కలయిక రావులపాలెం), గోడపాటి శ్రీను (జనకల్యాణ్ వెల్ఫేర్ సొసైటీ) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమానికి నల్లా చారిటబుల్ ట్రస్ట్ అధినేత నల్లా పవన్ కుమార్ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.జిల్లాలోని స్వచ్ఛంద సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.నూతన కార్యవర్గం జిల్లాలోని అన్ని సేవా కార్య క్రమాలకు,అధికార కార్యక్రమాలకు స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేయడం,అదేవిధంగా సేవా భావంతో ముందుకు వెళుతు న్నటువంటి స్వచ్ఛంద సంస్థలకు ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వాలని ఈ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు,

# కొత్తపేట సబ్ డివిజన్‌లో సెక్షన్ 30 అమలు

- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు
- డీఎస్పీ సుంకర మురళి మోహన్

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కొత్తపేట సబ్ డివిజన్ పరిధిలో ఈనెల 1వ తేదీ నుంచి 28వ తేదీ వరకు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని డీఎస్పీ సుంకర మురళీ మోహన్ తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలో ఉన్న ఆత్రేయపురం, ఆలమూరు,



రావులపాలెం, కొత్తపేట, అయినవిల్లి, అంబాజీపేట, పి.గన్నవరం, నగరం, రాజోలు, మల్కిపురం, సఖినేటిపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న గ్రామాల్లో ఇది వర్తిస్తుందని స్పష్టం చేసారు. దీని ప్రకారం ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు వంటివి జరపడానికి వీల్లేదని, ముందుగా అనుమతి పొందాల్సి ఉంటుందని చెప్పారు. ఈ విషయాన్ని గమనించి శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా తీసుకుంటున్న చర్యలకు అందరూ సహకరించాలని డీఎస్పీ కోరారు. నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బిసివై స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో కొత్తపేట కు చెందిన మట్టా వీరబాబు గౌడ్‌కు చోటు



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) ప్రకటించిన స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం, కొత్తపేటకు చెందిన ప్రముఖ నాయకుడు మట్టా వీరబాబు గౌడ్‌కు చోటు లభించింది. పార్టీ ఆశయాల పట్ల ఆయన చూపుతున్న అంకిత భావం, బడుగు - బలహీన వర్గాలు, గౌడ సామాజిక వర్గ సమస్యలపై అవగాహనను గుర్తించిన పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ ఆయనను ఈ కీలక పదవికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మట్టా వీరబాబు గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచిన పార్టీ అధినేతకు కృతజ్ఞతలు తెలిపారు. కోనసీమ రైతులు, ముఖ్యంగా కొబ్బరి రైతుల సమస్యలు, కల్లుగీత కార్మికుల హక్కుల కోసం గళం వినిపిస్తానని, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తానని తెలిపారు.

# ముమ్మిడివరప్పాడు-గోపాలపురం గ్రామాల్లో టీడీపీ సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం మండలంలోని ముమ్మిడివరప్పాడు, గోపాలపురం గ్రామాల్లో సోమవారం తెలుగుదేశం పార్టీ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశానుసారం ముమ్మిడివరప్పాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు అడపా పార్థసారథి, గోపాలపురం అధ్యక్షుడు అధికార నాగేశ్వరరావు (నాగు) అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎన్డీఏ కూటమి పాలనలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను



సభ్యులు ప్రశంసించారు. స్థానిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కనుగొనాలని నిర్ణయించారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ తీర్మానం ఆమోదించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బూత్ కన్వీనర్లు మైగాపుల బాబ్జీ, పులిదిండి భీమరాజు ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి ప్రసాద్, గుత్తుల రాంబాబు, జక్కంపూడి బాలాజీ, కాసా సాగర్, మాసాబత్తుల ఆనందరావు, మైగాపుల గురవయ్య నాయుడు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశ్నించిన వారిపై దాడులు చేయడం ప్రజాస్వామ్యమా?

**వైసిపి నేత కుంచే రమణారావు.**

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

అమలాపురం ప్రభుత్వం చేస్తున్న కప్పులను ప్రశ్నించే వారిపై దాడులు చేయడం ప్రజాస్వామ్యం అవుతుందా అని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ వైఎస్సార్ సిపి నేత కుంచే రమణారావు ప్రశ్నించారు. సోమవారం అమలాపురంలోని విలేకరులకు రమణా రావు పత్రికా ప్రకటన విడుదల చేశారు.ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మాజీ మంత్రులు అంబటి రాంబాబు,జోగి రమేష్ లపై టిడిపి గూండాలు కార్యకర్తలు దాడి చేయడం ఇళ్లకు నిప్పు పెట్టడం అత్యంత హేయమైన చర్య అని దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు రమణారావు తెలిపారు. ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీస్తే సమాధానం చెప్పలేక గుండాలతో దాడులు చేయిస్తున్నారని అంబటి,జోగి రమేష్ లపై దాడులు చేయడం ప్రజాస్వామి కమన్నారు.రాష్ట్రంలో రాజ్యాంగానికి విరుద్ధంగా రెడ్ బుక్ పాలన సాగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేని పాలన మన రాష్ట్రంలోనే జరుగుతుందన్నారు.నాలుగు సార్లు సీఎం అని



చెప్పుకునే చంద్రబాబు పాలన ఇదేనా అని ప్రశ్నించారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన రోజు నుంచి రాష్ట్రంలో అధికార పార్టీ ఆగడాలు పెరిగిపోతున్నాయని అన్నారు.గట్టిగా ప్రశ్నించే వారిని భయభ్రాంతులకు గురిచేయాలని ప్రభుత్వం ప్రయత్నించడం దారుణమన్నారు. అధికారం శాశ్వతం కాదన్న విషయాన్ని గమనించి పాలన సాగించాలని రమణారావు హితవు పలికారు. తిరుమలలో లడ్డూ పై అసత్య ప్రచారాలు చేసి లడ్డు లో పంది కొవ్వు చేప నూనె కలిసింది అంటూ తిరుమల ఖ్యాతిని దెబ్బతీసిన చంద్రబాబుకు అటువంటిదేమీ లేదని సిట్ తేల్చడంతో ఆయన డైవర్షన్ పాలిటిక్స్ ప్రారంభించారని రమణారావు అన్నారు.

# నేత్రపర్వంగా భీమేశ్వర స్వామి వారి తెప్పోత్సవం

**భారీగా తరలివచ్చిన భక్తులు.**

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

పంచారామ క్షేత్రాలలో ఒకటిగా ప్రసిద్ధిగాంచిన అష్టదశ శక్తిపీఠాలలో 12వ శక్తి పీఠంగా వెలుగొందుతున్న దక్షిణ కాశీ ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవ కార్యక్రమలలో భాగంగా 6వ రోజు భారీగా తరలివచ్చిన భక్తులతో నేత్రపర్వంగా కొనసాగింది.పట్టు వస్త్రాలతో, పూల మాలలతో అలంకరించబడిన ఉత్సవ మూర్తులను సప్త గోదావరి నదిలో పుష్పాలతో అలంకరించిన హంస వాహనంపై తెప్పోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు . విద్యుత్ కాంతులలో, అర్చకులు, వైదిక సిబ్బంది, వేద పండితుల మంత్రోచ్ఛారణల



మధ్య, భక్తుల హరణామ స్మరణలతో కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో సప్త గోదావరి ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. తెప్పోత్సవ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ సహాయ కమిషనర్ అల్లు వెంకట దుర్గాభవాని, ఆలయ



సిబ్బంది సప్త గోదావరి నది వద్ద గజ ఈత గాళ్ళను ఏర్పాటు చేసి తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కార్యక్రమానంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. రామచంద్రపురం డి.ఎస్.పి రఘువీర్ పర్యవేక్షణలో సిఐ వెంకటనారాయణ ఆధ్వర్యంలో ద్రాక్షారామ ఎస్ఐ ఎం లక్ష్మణ్ పోలీసు బందోబస్తు నిర్వహించారు.

## పోలీసుల చిత్రహింసలపై కలెక్టర్, ఎస్పీకి బాధితుల ఫిర్యాదు

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



కొత్తపేట పోలీస్ సిబ్బంది తమపై చిత్రహింసలు చేశారని ఆరోపిస్తూ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, గంటిగ్రామం పెద్దపేట గ్రామానికి చెందిన నక్కా రామకళ్యాణ్, కరుపోతు విశాల్, మానేపల్లి నానిబాబు శుక్రవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేశారు. జనవరి 2, 2026 సాయంత్రం తమను అక్రమంగా అరెస్టు చేసి, గాయాలతో ఉన్నప్పటికీ వైద్య సహాయం అందించకుండా కొట్టారని, ప్రాణహాని బెదిరింపులు చేశారని వారు ఆరోపించారు. అనంతరం ఆలమూరు పోలీస్ స్టేషన్‌కు తరలించి రాత్రంతా వేధించారని, అనుమానాస్పద ద్రవాన్ని బలవంతంగా తాగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గాయాలతో ఉన్నప్పటికీ చికిత్స అందకుండా చేసి తప్పుడు కేసుల్లో రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, సంబంధిత ఎస్ఐ, సీఐ, డీఎస్పీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వీసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొంతు రమణ బాధితుల తరపున కోరారు.

## రెచ్చగొట్టే ప్రసారాల జోలికి పోవద్దు చట్టం దృష్టిలో నేరస్తులు కావొద్దు

ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఈ పోస్టు పెట్టిన వ్యక్తి (లు) పైన కేసు నమోదు చేయడం జరిగింది, ఈ విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి సోషల్ మీడియాలో సర్కులేట్ చేసి కులాలు మతాల మధ్య చిచ్చుపెట్టే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని అమలాపురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. ప్రశాంత్ కుమార్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు,

## సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో వివిధ బ్రాంచీల అసోసియేషన్ వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి-నారాయణవనం



పుత్తూరుసిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో సిల్వర్ జూబ్లీ వేడుకలలో భాగంగా ఏడవ రోజు సోమవారం వివిధ ఇంజనీరింగ్ బ్రాంచీలలో నిర్వహించిన కాంపిటీషన్స్ వాటిలో పాల్గొన్న విద్యా ర్థులు, అధ్యాపకులు నిర్వహించిన అసోసియేషన్ వేడుకలకు ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ అశోక రాజు పాల్గొన్నారు. మొత్తం 13 ఇంజనీరింగ్ బిటెక్ బ్రాంచీలు వాటితోపాటు ఎంబీఏ, ఎంసీఏ బ్రాంచ్ లలో పవర్ పాయింట్ పేపర్ ప్రజెంటేషన్, పోస్టల్ ప్రజెంటేషన్, జస్ట్ పమినిట్, మినీ ప్రాజెక్ట్ ఎక్స్ పో, టెక్నికల్ క్విజ్, సర్క్యూట్ డీ బగ్గింగ్, లోగో కాంపిటీషన్, గ్రూప్ డిస్కషన్, ఫోటో కాంపిటీషన్, వర్డ్ పజిల్ ప్రోమో తదితర పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళా శాల చైర్మన్ అశోక్ రాజు మాట్లాడుతూ కళాశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులు వ్యక్తిగతంగా మరియు టీం వర్క్ తో భవిష్యత్తులో ఎదగడానికి దోహమపడుతుందని అన్నారు. విద్యార్థులు చదువుతున్న ఇంజనీరింగ్ వృత్తి విద్య కోర్సులలో తమ ఉనికిని చాటుకోవ డానికి ప్రాథమిక బీజం వేస్తుంది అని తెలిపారు. ఈ అసోసియేషన్ లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను అభినందిస్తూ ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు గెలు పొందిన వారికి ప్రశంసా పత్రాలతో పాటు షీల్డ్ లు బహుకరించారు. వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ అశోక్ రాజు, ప్రిన్సిపాల్స్ మధు, జనార్దన్ రాజు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.